Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 | సంచిక : 126 | బుధవారం | ఏప్రిల్ 8, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 126 | Wednesday | 8 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

### గాజాలో 8 వేల మందికిపైగా

## చిన్నారులు గల్లంతు

గాజా : 2023 అక్టోబర్ 7న ప్రారంభమైన పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడుల వల్ల లక్షలాది మంది మరణించారు. 29 నెలలపాటు జరిగిన ఇజ్రాయిల్ దాడుల వల్ల గాజాలో 21,510 మంది మృతి చెందారు.



2 లో..

### ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్‌పై

## నిషేధం విధించిన ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.




2 లో..



### నిర్దిష్ట కమ్యూనిటీ ఓటర్లను తొలగించిన

## కేంద్రం

**పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ**

కోల్‌కతా : ఎస్ఐఆర్ పేరుతో కేంద్రం నిర్దిష్ట వర్గానికి చెందిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించారని పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నదియా జిల్లాలోని చక్దాహా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో కేంద్రం ఉద్దేశ్యపూర్వకంగా నిర్దిష్ట వర్గానికి చెందిన ఓటర్ల పేర్లను తొలగించిందని అన్నారు.

- మిగతా 2లో..



### తీవ్ర అనారోగ్యంపాలైన ఇరాన్ కొత్త సుప్రీం నేత మొజ్తాబా

## ఖమేనీ

లండన్ : ఇరాన్ కొత్త సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ తీవ్ర ఆనారోగ్యం పాలయ్యారు. ఆయన అపస్మారక స్థితిలోకి పోవడంతో ఇరాన్‌లోని ఖోమ్ నగరంలో ఓ ఆసుపత్రిలో చికిత్సనందిస్తున్నారు. ఇంటెలిజెన్స్ అంచనా ప్రకారం ఈ విషయాన్ని మంగళవారం లండన్ మీడియా ది టైమ్స్ యుకే నివేదించింది.కాగా, సుప్రీం నేత ఖమేనీ అపస్మారక స్థితిలో ఉన్నారని, తీవ్రమైన అనారోగ్యానికి చికిత్స పొందుతున్నారని అమెరికా- ఇజ్రాయిల్ ఇంటెలిజెన్స్ తన మిత్ర దేశాలకు సమాచారం అందించిందని యుకె మీడియా వెల్లడించింది. సర్వోన్నత నేత ఆచూకీని తొలిసారి వెల్లడించిన ఆ మెమోను తాము చూశామని టైమ్స్ పత్రిక వెల్లడించింది.

### సౌర విద్యుత్ ఉప్పత్తి కేంద్రంగా..

# రాయలసీమ



### భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రాన్స్‌మిషన్ లైన్స్

- ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి
- వ్యవసాయ వ్యర్థాల సద్వినియోగం జరిగేలా యూనిట్ల ఏర్పాటు
- ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం
- రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన 16వ ఎస్ఐపీబీ
- ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు
- అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారాలోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ , సీఎస్ జి.సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

వివరాలు 2లో..

### ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం

## కావాలి

- విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకూడదు
- ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- అవేర్ 2.0 మొబైల్ యాప్ లాంఛ్ చేసిన ముఖ్యమంత్రి



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు.. కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యమూ జరగకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు.

- మిగతా 2లో..



### జల సంరక్షణకు కట్టుబడి

## పని చేద్దాం

- జల్ జీవన్ మిషన్ 2.0లో జల సంరక్షణకు ప్రాధాన్యం
- ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి
- 100 రోజుల స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం
- భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి
- 'గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం' వర్క్ షాపు ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :**

'జలమే జీవం... జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి. సాధారణ ప్రజలు ఇళ్లలో వాడే నీటిని తిరిగి భూమిలోకి పంపే చర్యలు నుంచి వాగులు, వంకలు, నదుల ద్వారా వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని కాపాడుకునే వరకు ఈ చైతన్యం అందరిలో వెల్లివిరియాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. భూమి మీద మనిషికి అవసరం అయ్యే నీటి శాతం చాలా తక్కువగా ఉంది..

- మిగతా 2లో..

### మీ డాష్ కామెంట్‌కు నేను రాష్

## కామెంట్ చేయబోను

### పినరయి విజయన్‌కు రేవంత్ రెడ్డి కౌంటర్

- కేరళ అసెంబ్లీ ఎన్నికలు
- కేరళ సీఎం విజయన్, తెలంగాణ రేవంత్ రెడ్డి మధ్య మాటల యుద్ధం
- తాజాగా విజయన్ లేఖకు బదులిచ్చిన రేవంత్ రెడ్డి
- పాత నీతి ఆయోగ్ లెక్కలతో తెలంగాణను అంచనా వేయొద్దని హితవు
- దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణదేనని స్పష్టం



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :**
తెలంగాణ, కేరళ రాష్ట్రాల మధ్య అభివృద్ధిపై మొదలైన మాటల యుద్ధం మరింత ముదిరింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘాటైన పదజాలంతో, స్పష్టమైన గణాంకాలతో బదులిస్తూ ఒక బహిరంగ లేఖ రాశారు. తాను గౌరవప్రదంగా విమర్శలు చేసినప్పటికీ, విజయన్ మాత్రం అమర్యాదకరమైన భాషను ఉపయోగించారని రేవంత్ ఆక్షేపించారు. "మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను" అంటూ చురక అంటించిన ఆయన, మీరు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు అతిథికి ఇవ్వాల్సిన పూర్తి గౌరవం ఇస్తానని హామీ ఇచ్చారు.

ఈ మేరకు, ఇదే నా చివరి స్పందన అంటూ రేవంత్ రెడ్డి తన లేఖను ఎక్స్ లో పంచుకున్నారు.

**పాత లెక్కలు కాదు... కొత్తవి చూడండి**

తెలంగాణ ప్రస్తుత పనితీరుపై తీర్పు ఇవ్వడానికి పినరయి విజయన్ 2023-24 నాటి నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచీని ఉటంకించడంపై రేవంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సూచీ పదేళ్ల బీఆర్ఎస్-బీజేపీ పాలన చివరి రోజులను ప్రతిబింబిస్తుందని, 28 నెలల క్రితం 2023 డిసెంబరులో ఆ పాలన ముగిసిందని

2 పేజీలో..



### పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా ఏపీ అగ్నిమాపక

## విపత్తు నిర్వహణ శాఖ

**అధునాతన ఫైర్ టెండర్ వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సహాయం చేసిన చరిత్ర ఏపీకి ఉందని గుర్తు చేశారు. అమరావతి పరేడ్ గ్రౌండ్‌లో అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకరణలో భాగంగా రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, వివిధ పరికరాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. రూ.18 కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, రూ.10 కోట్లతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, రూ.2.49 కోట్లతో 50 ఇన్ ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను కొనుగోలు చేసింది. వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం.. వాటి గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం కేంద్ర నిధులను సమర్థంగా వినియోగించుకున్నందుకు అధికారులను అభినందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ...

వివరాలు లోపల పేజీలో



# ఉచిత ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతం కావాలి

మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలి. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం.. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. ఇది కొనసాగాలి. ఇళ్ల నిర్మాణంతోపాటు... ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలి. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్టు సర్వేలో తేలింది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నాం. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నాం. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణ పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదు. దీనిపై పటిష్ట నిఘా పెట్టాలి' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**కాలేజ్ కరిక్యులంను రీ-స్ట్రక్చర్ చేయాలి**

"కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉంది. ఈ మేరకు అధ్యయనం చేయండి. యూనివర్శిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలి. ట్రెడిషన్ కోర్సులతో పాటు... డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులంను ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలి. ఈ మేరకు కరికుల్యంను రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలి. అలాగే యూనివర్శిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉంది. విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీతోపాటు... మిగిలిన యూనివర్శిటీలు కూడా ర్యాంకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉంది. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలి. ఈ మేరకు విద్యా శాఖ అధికారులు కృషి చేయాలి. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలి. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు చేపట్టేలా శాప్ చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు.. మరణాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని నివారించాలి. కఠినంగా నిబంధనలు అమలు చేయడానికంటే ముందు... ప్రజలను ఎడ్యుకేట్ చేయాలి. హెల్మెట్ వల్ల ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ట్రాఫిక్ నిబంధనలు తమ కోసమేననేది ప్రజలు అర్థం చేసుకునేలా అవగాహన కల్పించాలి. విద్యుత్, కేబుల్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటివి ఇకపై జరగడానికి వీల్లేదు' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పిడుగుపాటుపై మరింత అప్రమత్తత అవసరం**

'పిడుగు పాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్నాం...అయినా అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నాయి. టెక్నాలజీని వినియోగిస్తున్నాం... కానీ ప్రజల్లో దానిపై అవగాహన కలిగించేలా చేయకుంటే ఏం ఉపయోగం...? ఫోన్లల్లో మెసేజీలు పెట్టడమే కాదు... క్షేత్ర స్థాయిలో ఉన్న సిబ్బందినీ అలెర్ట్ చేయాలి. అలాగే ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్ వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలి' అని సీఎం ఆదేశించారు. సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### రాజకీయం కోసం అభివృద్ధికి

# మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గం పగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసు కున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయిం చారు. అందుకే అధికారంలో ఉన్నప్పడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామన ఎకునే వారు పాలకులు కాబోరు.

## మీ డాష్ కామెంట్‌కు నేను

# రాష్ కామెంట్ చేయబోను



గుర్తుచేశారు. తమ ప్రభుత్వ పనితీరును కొత్త గణాంకాలతో అంచనా వేయాలని ఆయన సవాలు విసిరారు.

"2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 16.12 లక్షల కోట్లకు చేరింది. జాతీయ సగటు 9.9 శాతం ఉండగా, తెలంగాణ వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదైంది. ఆర్బీఐ స్టాటిస్టిక్స్ 2024-25 నివేదిక ప్రకారం, రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3.87 లక్షలకు పెరిగింది. ఈ విషయంలో కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, చివరకు కేరళను కూడా అధిగమించి దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది" అని రేవంత్ రెడ్డి తన లేఖలో స్పష్టంగా వివరించారు. కేరళ సాధించిన విజయాలు కొన్ని దశాబ్దాల కృషి ఫలితమని అంగీకరిస్తూనే, ప్రత్యేకంగా విజయన్ హయాంలో ఏం జరిగిందో అక్కడి ప్రజలకు వివరించాలని హితవు పలికారు.

**పేదరిక నిర్మూలన, అవినీతిపై సూటి ప్రశ్నలు :** 2025 చివరి నాటికి కేరళ తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన తొలి రాష్ట్రంగా అవతరిస్తుందని విజయన్ చేసిన ప్రకటనను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "ఇప్పుడు ఏప్రిల్ 2026 నడుస్తోంది. ఇంకా 64,006 కుటుంబాలకు మైక్రో-ప్లాన్‌లు అందుతున్నాయని మీరే లేఖలో చెబుతున్నారు. మరి తీవ్ర పేదరికం నిజంగా నిర్మూలించబడిందా? నవంబర్ 1, 2025 నాటి మీ ప్రకటనను ఏదైనా స్వతంత్ర సంస్థ ధృవీకరించిందా?" అని నిలదీశారు. నీతి ఆయోగ్ అవినీతి ర్యాంకింగ్స్‌ను తాను గౌరవిస్తానని, కానీ కేరళ నిజంగానే అవినీతి రహిత రాష్ట్రమైతే ముఖ్యమంత్రి కార్యాలయంతో సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న గోల్డ్ స్మగ్లింగ్ కేసు ఎందుకు పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. అలాగే, శబరిమల అయ్యప్ప ఆలయం నుంచి మాయమైనట్లు ఆరోపణలున్న 4.5 కిలోల బంగారం లెక్క తేలలేదని గుర్తుచేశారు.

**మాది 'తెలంగాణ రైజింగ్' విజన్ :** తమ ప్రభుత్వ దార్శనికతను వివరిస్తూ.. 'తెలంగాణ రైజింగ్' తమ లక్ష్యమని రేవంత్ పేర్కొన్నారు. దశాబ్దంలో రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ధ్యేయమన్నారు. హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ', జహీరాబాద్‌లో 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్' ఈ లక్ష్య సాధనకు మూలస్తంభాలుగా నిలుస్తాయని తెలిపారు. కేరళలో రాబోయే కొత్త ప్రభుత్వం 'నవ కేరళం' విజన్‌ను అమలు చేస్తుందని తాను విశ్వసిస్తున్నానని, త్వరలోనే అక్కడి ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారంటూ విజయన్‌కు చురకలు అంటించారు.

## పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా ఏపీ అగ్నిమాపక విపత్తు

# నిర్వహణ శాఖ

ప్రజల ప్రాణాలు కాపాడడానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అమరావతి రాజధానితో పాటు ఇప్పుడు ప్రధాన నగరాల్లో హై రైజ్డ్ బిల్డింగ్‌లు నిర్మాణం అవుతున్నాయని..వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ అన్ని విధాలా ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలని సీఎం సూచించారు. అన్ని సవాళ్ళను అధిగమించి... కేంద్ర పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని శాఖను బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## జల సంరక్షణకు

# కట్టుబడి పని చేద్దాం

దాన్ని జాగ్రత్తగా కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు తీరని అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై ఒక రోజు వర్క్ షాపు కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్ లో మంగళవారం ఉదయం మొదలైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు.

అనంతరం పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ "నీరు ఎక్కడుంటే అక్కడ అభివృద్ధి బాగుంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా దేశంలో ముందు వరుసలో ఉండటానికి మనకు సమృద్ధిగా ఉన్న నీటి వనరులే కారణం. అలాంటి నీటిని సంరక్షించుకునే పెద్ద సవాల్ ఇప్పుడు మన ముందుంది. ఉపరితల జలాలను జాగ్రత్తగా కాపాడుకోవడం, రానురాను తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి. భవిష్యత్తును సుందరంగా నిర్మించుకోవాలంటే ప్రతి నీటి చుక్క ఎంత విలువైందో తెలుసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమయ్యే నీటి సంరక్షణ చర్యలు, వృథా అయ్యే నీటిని కాపాడుకునే చర్యలను వేగవంతం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మనం భరోసానిచ్చినట్లు అవుతుంది.

**గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థకు ఎన్నో అవరోధాలు**

ప్రతి కుటుంబానికీ తగినంత తాగు నీరు అందించాలనే ఆశయానికి క్షేత్రస్థాయిలో ఎన్నో అవరోధాలు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తగినంతగా - ఉపరితలంలో లభించే నీరు లభ్యత లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం కీలకమైన సమస్యలుగా ఉన్నాయి. లభ్యతగా ఉన్న నీరు కూడా ఎక్కువగా కాలుష్యం బారిన పడుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి శిఖర గ్రామాల్లో వేసవిలో నీటి సమస్యను తీర్చేందుకు వాటర్ షెడ్ల పునరుద్ధరణకు ప్రణాళికలు వేస్తున్నాం. మారుతున్న సాంకేతికను ఎప్పటికప్పుడు వినియోగించుకొని నీటి కొరత తీర్చేందుకు, నీటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం. ముఖ్యంగా నీటి సంరక్షణ చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం :** ప్రతి కుటుంబానికి తగినంత తాగునీరు అందించాలనే బృహత్ సంకల్పంతో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని మొదలుపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా ముందుకు వెళ్తాం. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకంలో నీటి పొదుపు చర్యలు తీసుకుంటాం. జల్ జీవన్ మిషన్ 2.0 కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. నీటిని జాగ్రత్తగా వినియోగించుకునేలా, వృథా నీటిని పునర్వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన తీసుకురావడం ప్రధానం.

**100 రోజుల ప్రణాళికకు శ్రీకారం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "100 రోజుల నీటి వినియోగ డ్రైవ్" అనే కార్యక్రమాన్ని ఈ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు చేపట్టింది. దీనిలో ప్రజల్లో చైతన్యం కలిగించి భూగర్భ జలాల పెంపుదల, నీటి వృథాను అడ్డుకోవడం, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలను తీసుకుంది. ప్రకృతిలో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందనేది భారతీయ సంస్కృతికి మూలం. ప్రకృతిని కాపాడుకుంటే, ప్రకృతి మనకు మంచి చేస్తుంది. జీవితాన్ని, ప్రకృతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు అనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రకృతి ఇచ్చిన నీటి వనరులను ఉపయోగించుకోవడంలో జాగ్రత్త వహించాలి" అన్నారు.

ఈ వర్క్ షాపులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ కాలుష్య నియంత్రణమండలి ఛైర్మన్ డా.పి కృష్ణయ్య , ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాల రాజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాజాలో 8 వేల మందికిపైగా

# చిన్నారులు గల్లంతు

ఇప్పటికీ 8 వేల మంది చిన్నారులు ఆచూకీ లేరు.

బాంబుల దాడికి కూలిపోయిన భవనాల శిథిలాల కింద 2,100 మంది చిక్కుకుపోయారని తాజాగా పాలస్తీనా కేంద్రం వెల్లడించింది. వేలాది మంది చిన్నారులు అదృశ్యమవ్వడంపై పాలస్తీనా ఆందోళన వ్యక్తం చేసింది. గాజాలో వివిధ ప్రాంతాల్లో సుమారు 200 మంది మైనర్లు ఆచూకీ లేకుండా అదృశ్యమయ్యారు. ఇజ్రాయిల్ దాడుల వల్లే వారు గల్లంతయ్యారని అనుమానాలున్నాయని పాలస్తీనా కేంద్రం నివేదించింది. ఇజ్రాయిల్ దాడులకు గురైన అత్యంత ప్రభావితమైన ప్రాంతంలోనూ, మానవతా సహాయం కోసం ఎదురుచూసే ప్రదేశాల్లోనూ, ఆహారం కోసం వెతుకున్నప్పుడు గానీ పిల్లలు అదృశమయ్యారని పాలస్తీనా కేంద్రం నివేదిక వివరించింది.

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం విధించిన ఎన్నికల కమిషన్

ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి సహా కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30 వెలువడనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల్లో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు ప్రచారాన్ని నిలిపివేయాల్సి వుండగా, అస్సాంలో సాయంత్రం 5.00గంటల నుండి నిషేధం అమలు కానుంది. పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థి ఇంటింటికి వెళ్లి చేసే ప్రచారం మినహా, మరే ఇతర ప్రచారానికి అనుమతి లేదు.

## నిర్దిష్ట కమ్యూనిటీ ఓటర్లను తొలగించిన కేంద్రం



ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించబడిన ఓటర్లకు టిఎంసి అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం ఓటర్ల జాబితా నుండి సుమారు 91లక్షల పేర్లను తొలగించినట్లు ఎన్నికల కమిషన్ తాజా నివేదిక తెలిపింది. అయితే సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. తీర్పు అనంతరం సుమారు 60 లక్షల పేర్లలో 32 లక్షల పేర్లను తిరిగి చేర్చినట్లు మమతా బెనర్జీ తెలిపారు.

# సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ

పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్ కు కనెక్టు చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచనలు చేశారు. దీనిపై స్పందించిన సీఎం సమీప భవిష్యత్తులో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాజస్థాన్ లో సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి ఉందని.. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో కంజ్యూమర్ ప్రాడెక్ట్స్ తయారీలో ఏపీ కీలకంగా మారాలని ముఖ్యమంత్రి సూచించారు. శ్రీసిటీ, కొప్పర్తి, అనంతపూర్ లలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా పెట్టుబడుల్ని ఆకర్షించాలన్నారు. రాష్ట్రంలో జీసీసీల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏపీ జీసీసీలకు కేంద్రంగా మారాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాల్లో వస్తున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టులను ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. ఈ రంగాల్లో కాలుష్య కారకాలు లేకుండా ఇథనాల్ తరహా బై ప్రాడెక్టులు వచ్చేలా చూడాలని దీనికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేయాలన్నారు. దీనిపై కేంద్రం నుంచి సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.

**పారిశ్రామిక ప్రాజెక్టుల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలు** : రాష్ట్రంలో వివిధ పెట్టుబడి ప్రతిపాదనతో వస్తున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవటం పై కూడా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోనేలా ఈ సేఫ్టీ స్టాండర్డ్స్ ను నిర్దేశించాలన్నారు. ఫార్మా, స్టీల్, గ్రీన్ ఎనర్జీ, బీఈఎస్ లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేకంగా ఓ ఎస్ఓపీని సిద్ధం చేయాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిబంధనలకు అనుగుణంగా ఈ భద్రతా ప్రమాణాలను పారిశ్రామిక యూనిట్లు కలిగి ఉండాలని తేల్చి చెప్పారు. ఇటీవల రాష్ట్రంలోని బాణా సంచా తయారీ యూనిట్లలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బాణా సంచా తయారీ యూనిట్లు, మిల్క్ డెయిరీలు లాంటి అంశాల్లో ఉల్లంఘనలు లేకుండా ప్రామాణిక విధానాలు జారీ చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రమాణాలను పాటించే విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అమరావతి క్వాంటం టవర్స్ ను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. భూములు కేటాయించిన పర్యాటక ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని.. ఈ విషయంలో ఎలాంటి మినహాయింపు లేదన్నారు.

**వేగంగా ప్రాజెక్టులు గ్రౌండింగ్** : రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం పొందిన ప్రాజెక్టులు త్వరితగతిన ప్రారంభం అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. వీటితో పాటు భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా సాకారమయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రత్యేకించి ఆయా ప్రభుత్వ శాఖలు వీటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఆయా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. భారీ ప్రాజెక్టులపై ప్రతీ ఎస్ఐపీబీ సమావేశంలోనూ సమీక్షిద్దామని సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగాలన్నారు. పామాయిల్, కోకో లాంటి ఉద్యాన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా చూడాలని సీఎం సూచించారు. ఉద్యాన ఉత్పత్తులు 200 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగాలని అన్నారు. దీనికి తగినట్టుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు కూడా పెరిగితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు. ప్రాడెక్టు పర్ఫెక్షన్ పై కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టులు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచాలని సీఎం సూచించారు. తాజాగా 16వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకు 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 9.60 లక్షల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 538 ఎంఓయూలకు గానూ రూ.11.38 లక్షల పెట్టుబడులు, 13.95 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాల కల్పన జరుగనుంది.

# రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనతో పాటు

# ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మారుస్తాం

మంత్రి కందుల దుర్గేష్

**విశాఖపట్నంలోని రుషికొండ భవనాల (ప్యాలెస్) సద్వినియోగంపై సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ 5వ భేటీ**

**భేటీలో మంత్రి కందుల దుర్గేష్ తో పాటు వర్చువల్ గా హాజరైన మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాల వీరాంజనేయస్వామి**





అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

విశాఖపట్నంలోని రుషికొండ భవనాలను (ప్యాలెస్)ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. విశాఖపట్నంలోని రుషికొండ భవనాల (ప్యాలెస్) సద్వినియోగంపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ మంగళవారం వెలగపూడి సచివాలయంలో 5వ సారి సమావేశమైంది. పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రుషికొండ భవనాలను కేవలం ప్రభుత్వ ఆస్తిగా ఉంచకుండా ప్రజల సందర్శనకు అనుమతించి తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరే మార్గాలను అన్వేషిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం హిల్ టాప్ పైన 2400 చదరపు మీటర్లు, కొండ కింద మరో 2400 చదరపు మీటర్లు.. వెరసి 4800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉందని కమిటీ ప్రాథమికంగా గుర్తించిందన్నారు. దీని ఆధారంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా, ప్రాపర్ యుటిలైజేషన్ చేసే దిశగా కమిటీ ఆలోచిస్తుందన్నారు. ఈ భవనాల నిర్వహణకు తాజ్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి ప్రఖ్యాత అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తిని కనబరిచాయన్నారు.. ఇతర ఆసక్తిగల సంస్థలను కూడా ఆహ్వానించే అంశంపై కమిటీ చర్చించిందన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల నిర్మించిన ఈ ప్యాలెస్ నిర్వహణ, విద్యుత్ ఛార్జీల కోసమే నెలకు సుమారు రూ. 25 లక్షల ప్రజా ధనం ఖర్చవుతోందని, ఇది ఖజానాపై మోయలేని భారమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన 5 భేటీల సారాంశంతో కూడిన తుది నివేదికను త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ అంశాన్ని రాష్ట్ర కేబినెట్ ముందు ఉంచి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కమిటీ తరపున మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఈడీలు పద్మావతి, శేషగిరి రావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ కార్యాలయంపై దాడి

### రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ఖండన



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీ మూకలు చేసిన దాడి దుర్మార్గమని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే స్వయంగా రౌడీ మూకలను వెంటేసుకుని మీడియా కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అమరావతి అంశంపై ఆధారాలతో ప్రశ్నిస్తున్న మీడియాపై దాడులకు దిగడం వైసీపీ పిరికిపంద చర్యకు నిదర్శనమని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో గూండాగిరీకి తావులేదని, పత్రికా స్వేచ్ఛను హరించే ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.

## డ్వాక్రా అధికారుల వేధింపులు తాళలేక సభ్యురాలు ఆత్మహత్యాయత్నం

**మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన**

**తన సంతకం లేకుండానే ఫోర్జరీ చేసి తొలగించారంటూ ఆరోపణలు**

**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సదరు డ్వాక్రా మహిళ**



అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన పథకాలలో ప్రపంచవ్యాప్తంగా ఓ ప్రత్యేక గుర్తింపు పొందిన ద్వాకా సంఘాలు నేడు అధికారుల అలసత్వము, అవినీతి కారణంగా డ్వాక్రా సంఘాల లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. మోపిదేవి మండలంలోని కె కొత్తపాలెం పంచాయతీ శివారు ఉత్తర పాలెం గ్రామానికి చెందిన కాకర్లమూడి వాణి.. మేరీ గ్రూపులో సభ్యురాలుగా ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం 9 మంది సభ్యులుగా ఉన్న గ్రూపు నుండి. గ్రూపు అధ్యక్షురాలు ముఖ్యపరు లు కలిసి తనను అన్యాయముగా తొలగురించి పొదుపు డబ్బులు కట్టించుకోవడం లేదు. నా సంతకం లేకుండా ఎలా తొలగిస్తారు అంటూ మోపిదేవి మండల ఏపిఎం సీసీ ల దృష్టికి తీసుకువెల్లిన పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ గారు డ్వాక్రా పిడి గారు దృష్టికి మూడు సంవత్సరాలుగా తీసుకువెల్లిన ఏ ఒక్కరు పట్టించుకోవడంలేదని బాధ్యతరాలు తెలిపారు. సంతకం లేకుండా ఆమెకు తెలియజేయకుండా తొలగించసామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారంటూ ఆమె అధికారులకు తెలియజేసిన కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ వచ్చారు. తనకు తెలిసిన సమాచారం ద్వారా వివరాలు సేకరించగా తనను గ్రూపు నుంచి తొలగించకుండా ఫోర్జరీ సంతకాలతో సంఘాలు నడిపిస్తూ తన పేరు మీద బ్యాంకు లింకేజీ లోనూ తీసుకొని వారి పంచుకున్నట్లు ఆమె ఆరోపించారు ఈ విషయాలను జిల్లా కలెక్టర్ డ్వాక్రా పిడి మోపిదేవి మండల ఏపీఎంల దృష్టికి తీసుకువెళ్లి గ్రూపుకు సంబంధించి బ్యాంక్ స్టేట్మెంట్లు పరిశీలించితే వాస్తవాలు తేటతెలమవుతాయని ఆమె అనేక పర్యాయాలు చెప్పిన ఏ ఒక్కరు పట్టించుకోలేదని బంధువులు తెలిపారు గ్రూపు నుంచి తొలగించామంటూ అసత్య ప్రచారాలు చేయటమే కాకుండా 70 వేల రూపాయలు చెల్లిస్తే నీకు న్యాయం చేస్తామని మోపిదేవి మండల డ్వాక్రా అధికారులు పదేపదే అనటంతో జిల్లా స్థాయి అధికారులు కూడా సమస్య పరిష్కారం చేయడంలో సర్వచోపకపోవడంతో ఆవేదనకు చెంది మనస్థాపానికి లోనై ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు ఆమె తెలిపారు మూడు సంవత్సరాలుగా మండల జిల్లా అధికారుల చుట్టూ న్యాయం చేయమని తిరుగుతున్న ఏ ఒక్కరు పట్టించుకోవటం లేదంటూ బాధ్యత మహిళ ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం చల్లపల్లి ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు.

# గన్నవరం గడ్డపై రాజకీయ కక్షసాధింపు

**ఎమ్మెల్యే యార్లగడ్డ భావోద్వేగం**

**పద్దెనిమిది నెలలుగా అమెరికా వెళ్లలేకపోతున్నా..**

**తప్పుడు కేసులతో పాస్‌పోర్ట్ రద్దు!**

**మచిలీపట్నం కోర్టులో హాజరైన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

గత పాలకుల కక్షసాధింపు రాజకీయాలకు తాను బలిపశువును అయ్యానని, అక్రమ కేసులతో తన స్వేచ్ఛను హరించారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మచిలీపట్నం కోర్టుకు హాజరైన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

కేసుల వెనుక అసలు కథ ఇదే.."వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోసం గతంలో పోటీ చేసినందుకే నాపై అక్రమ కేసులు బనాయించారు" అని యార్లగడ్డ పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీలో చేరిన రోజే తనపై ఉద్దేశపూర్వకంగా రెండు కేసులు నమోదు చేశారని, నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న సమయంలో ఏకంగా 'అటెంప్ట్ టు మర్డర్' (హత్యాయత్నం) కేసు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆయన గుర్తు చేశారు.తప్పుడు కేసుల కారణంగా పాస్‌పోర్ట్ రద్దయిందని,



గత 1.5 ఏళ్లుగా అత్యవసర పనుల నిమిత్తం అమెరికా వెళ్లలేకపోతున్నానని ఎమ్మెల్యే వాపోయారు.కోర్టును ఆశ్రయించి..: అమెరికా ప్రయాణానికి అనుమతి కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించానని, ఆ ప్రక్రియలో భాగంగానే కోర్టుకు హాజరైనట్లు వెల్లడించారు.ప్రజలే సాక్ష్యం "నేను ఏ తప్పూ చేయలేదు, రాజకీయ కక్షతోనే నన్ను ఇబ్బంది పెడుతున్నారు. నా పరిస్థితి ని ప్రజలందరూ గమనించాలి" అంటూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారుఎమ్మెల్యే యార్లగడ్డ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు కృష్ణా జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. నాడు అధికార బలంతో సామాన్యులే కాదు, ప్రజా ప్రతినిధులను కూడా ఎలా ఇబ్బంది పెట్టారో చెప్పడానికి తనపై పెట్టిన కేసులే నిదర్శనమని ఆయన పరోక్షంగా గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నం దుర్మార్గం

## మీడియా గొంతు నొక్కాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారు:గోపు సత్యనారాయణ

**జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలకు ఆర్కే భయపడరు**

**కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం**



మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా):

హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతికి నిదర్శనమని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. మచిలీపట్నం నార్త్ మండలం కానూరు పంచాయతీ వన్నారు గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ తీరుపై మండిపడ్డారు.నిజాన్ని నిర్భయంగా చెప్పే దమ్మున్న ఛానల్జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసమే వైసీపీ రౌడీ మూకలు మీడియా సంస్థలపై దాడులకు తెగబడుతున్నాయని గోపి సత్యం ధ్వజమెత్తారు నిజాన్ని నిర్భయంగా, నిష్పక్షపాతంగా ప్రజలకు చేరవేసే ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై ఇలాంటి దాడులు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని అన్నారు. "సాక్షి కార్యాలయానికి ఆంధ్రజ్యోతి ఎంత దూరమో.. ఆంధ్రజ్యోతికి సాక్షి కూడా అంతే దూరమని జగన్ గుర్తుంచుకోవాలి" అని ఆయన హెచ్చరించారు. బుల్డోజర్లకే భయపడని వ్యక్తి ఆర్కేగతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆంధ్రజ్యోతి కార్యాలయంపైకి బుల్డోజర్లు పంపినా, ఆ సంస్థ చైర్మన్ ఆర్కే వెనక్కి తగ్గలేదని గోపు సత్యం గుర్తు చేశారు. అప్పట్లో బుల్డోజర్లే వెనక్కి వెళ్లాయన్న విషయాన్ని జగన్ మరవకూడదని ఎద్దేవా చేశారు. ఏబీఎన్ ఆర్కే గా ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలకు భయపడే రకం కాదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య నాలుగో స్తంభంపై దాడి తగదుమీడియా కథనాలపై నిరసన తెలియజేయడానికి పద్ధతులు ఉంటాయని, కథనంలో తప్పు ఉంటే ఆధారాలతో ఖండించాలని హితవు పలికారు. అంతేకానీ, గూండాలతో దాడులు చేయించడం దుర్మార్గమని విమర్శించారు. "మీ వెనుక గూండాలు ఉండొచ్చు.. కానీ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వెనుక కోట్లాది మంది ప్రజలు ఉన్నారు" అని గోపు సత్యం పేర్కొన్నారు. జనం ఛీకొడుతున్నా వైసీపీ నాయకులు తమ వైఖరి మార్చుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రత్యేకతను చాటిచెప్పేలా అభివృద్ధి కార్యాచరణ ఉండాలి

**ప్రభుత్వ ప్రాధాన్యతే... మనందరి ప్రాధాన్యతగా ప్రతి అధికారీ పని చేయాలి**

**60%సమయం సాధారణ పనులకు, 40% వినూత్న లక్ష్యాల కోసం వెచ్చించాలి**

**జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సూచనలు**

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం



విశాఖపట్టణం జిల్లాకు ప్రపంచ వ్యాప్తంగా కీర్తి, ప్రతిష్టలు ఉన్నాయని.. ఆ ఖ్యాతి, పేరుకు తగ్గట్టుగానే వినూత్న రీతిలో అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టాలని, ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ జిల్లా అధికారులను ఉద్దేశించి పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, విభాగాల సమన్వయంపై కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆయన కీలక సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో రవీందర్ ధామతో కలిసి ఆయన వివిధ అంశాలపై కూలంకషంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు, ప్రతి విభాగం తన పరిధిలోని సమాచారం, సమస్యలు, పురోగతిని అధికారులు నేరుగా తనకు తెలియజేయాలని, మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా కమ్యూనికేషన్ కొనసాగించాలని, అవసరమైతే ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల పరిధిలో 100కు పైగా పథకాలు అమలవుతున్న నేపథ్యంలో, ప్రతి అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అధికారుల పని సమయాన్ని 40% సాధారణ ప్రాజెక్టులకు, పనులకు 60% జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, వినూత్న ప్రాజెక్టులు చేపట్టేందుకు కేటాయించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతే మనందరి ప్రాధాన్యత కావాలని, దానికనుగుణంగా పని చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం ఆశించే ఫలితాలను ముందుగానే అంచనా వేసి సిద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను నిరంతరం గమనిస్తూ వేగంగా స్పందించాలన్నారు. విశాఖపట్నం జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్య రంగంలో డి.ఎం.హెచ్.ఓ, ఎన్‌టీఆర్ వైద్య సేవా కోఆర్డినేటర్, డ్రగ్ ఇనస్పెక్టర్, డ్రగ్ కంట్రోలర్, ఫుడ్ సేఫ్టీ విభాగాల మధ్య సమన్వయం పెంపొందించాలని ఆదేశించారు. ప్రజల్లో విశాఖపట్నంపై సానుకూల అభిప్రాయాన్ని (Positive Perception) పెంచే విధంగా అధికారులు పనిచేయాలని హితవు పలికారు.కీపీఐ పనితీరు సూచికలను మెరుగుపరచడానికి సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలను అమలు చేయాలని, ప్రతి అధికారి తమ విభాగ పనితీరుపై వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజల నుంచి ప్రతికూల స్పందన రాకుండా ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే తానే స్వయంగా సమస్యల పరిష్కారానికి రంగంలోకి దిగుతానని ఈ క్రమంలో హెచ్చరించారు. లబ్ధిదారుల ఆధారిత పథకాల అమలులో బ్యాంక్ లింకేజీని పెంచేందుకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. పరిశ్రమలు, వ్యవస్థాపకతకు ప్రోత్సాహం కల్పించే పథకాల గురించి, ప్రభుత్వం కల్పించే రాయితీల గురించి అవగాహన కల్పించాలన్నారు. పర్యాటక, రెవెన్యూ, సివిల్ సప్లైస్, డిజిటల్ సేవలు, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం వంటి అన్ని రంగాల్లో సమన్వయంతో పనిచేస్తూ, పారదర్శకత, సమర్థతతో ప్రజలకు సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సచివాలయాల ప్రాధాన్యతను గుర్తించి సేవలను విస్తృతం చేయాలన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు చేరుకునే విధంగా హైదరాబాద్, బెంగళూరులలో మాదిరిగా విశాఖ నుంచి కనెక్టవిటీ ఏసీ బస్సు సర్వీసులను నడపాలని, దానికి అవసరమైన అధ్యయనం చేసి నివేదించాలని ఆర్టీసీ ఆర్. ఎం.ను ఆదేశించారు. దక్షిణ నియోజకవర్గంలో ప్రతిపాదించిన రైతు బజారు ఏర్పాటు విషయంలో సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు. అధికారులందరూ ఒక బృందంగా కలిసి ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పనిచేసి విశాఖపట్నం జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు..!

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంపై డి.ఎం.&హెచ్.ఓ.ను కలిసిన గ్రామీణ వైద్యులు

**ఏలూరు సర్క్యులర్‌పై వివరణ కోరిన రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం**

**జిల్లా అధికారులతో భేటీ అయిన సంఘం ప్రతినిధులు**

మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా):

ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ హెల్త్ డే) సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాలపై స్పష్టత కోరుతూ రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు కృష్ణా జిల్లా డి.ఎం.&హెచ్.ఓ. (జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి) యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.గత కొద్ది రోజులుగా పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో జరిగే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో గ్రామీణ వైద్యులు తప్పనిసరిగా పాల్గొనాలని ఏలూరు డి.ఎం.&హెచ్.ఓ. డాక్టర్ యు. శోభా ఒక సర్క్యులర్ విడుదల చేశారు. పోస్ నెం. 314/26, ఆర్.సి. నెం. ఎస్.పి.ఎల్./ డబ్ల్యూ. హెచ్.డి./ డి. ఈ. ఎం. ఓ./2026, తేదీ 03-04-2026 తో వెలువడిన ఈ లేఖ సోషల్ మీడియాలో మరియు గ్రామీణ వైద్యుల వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లాలో కూడా ఇదే తరహా కార్యక్రమాలు ఉంటాయా అనే అంశంపై వివరణ కోరడానికి సంఘం నాయకులు స్థానిక డి.ఎం.&హెచ్.ఓ. కార్యాలయంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రిజిస్టర్ ప్యానెల్ అధ్యక్షులు బి.ఆర్. ఆంజనేయులు, కార్యదర్శి జి. నందగోపాల్, జాయింట్ సెక్రటరీ బి.ఆర్. ఆర్. సందీప్ కుమార్, కోశాధికారి ఎ. డేవిడ్ రాజు, కృష్ణా జిల్లా కోశాధికారి తటవర్తి వాసుదేవ మూర్తి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నాయకులు దుర్గారావు, బి. అర్జున్ రావు, జవహర్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు అధికారులకు తెలియజేశారు.



## విద్యార్థి దశ నుంచే విలువలు పెంపొందించుకోవాలి

**రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్**

**మచిలీపట్నం నారాయణ పాఠశాలలో ఘనంగా 'ఈ-చాంప్స్ గ్రాడ్యుయేషన్ డే'**



**తల్లిదండ్రుల కలల సాకారమే నారాయణ లక్ష్యం**

**క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్**

మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, బాల్య దశ నుంచే నైతిక విలువలను అలవరుచుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ పిలుపునిచ్చారు. మచిలీపట్నం చిడింబి అగ్రహారంలోని నారాయణ పాఠశాలలో నిర్వహించిన 'ఈ-చాంప్స్ గ్రాడ్యుయేషన్ డే' వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నారాయణ విద్యా సంస్థల క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్‌తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచుతూ, నూతన అలవాట్లను ప్రోత్సహించే విధంగా నారాయణ స్కూల్ యాజమాన్యం నిర్వహిస్తున్న ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అభినందనీయమన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. అతిథిగా విచ్చేసిన క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిత్య నూతనమైన, శాస్త్రీయ పద్ధతులతో కూడిన విద్యాబోధన ద్వారా తల్లిదండ్రుల స్వప్నాలను నారాయణ విద్యా సంస్థలు సాకారం చేస్తున్నాయని తెలిపారు.ఉత్సాహంగా సాగిన అప్పగింతల కార్యక్రమంఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరవ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులను ఈ-చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్యవాణి, హైస్కూల్ అకడమిక్ డీన్ బి. శ్వేతకు అధికారికంగా అప్పగించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. జోనల్ కో-ఆర్డినేటర్ లియోని విద్యార్థుల ప్రతిభను, ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు.పోటీ పరీక్షలపై అవగాహన:పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్ తల్లిదండ్రులకు హైస్కూల్ విద్యపై అవగాహన కల్పించారు. ఇంటర్మీడియట్ తర్వాత ఎదుర్కోవాల్సిన జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు (IIT-JEE, NEET మొదలైనవి) ఆరో తరగతి నుంచే పునాది వేయాల్సిన అవశ్యకతను ఆయన వివరించారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈ-చాంప్స్ టీమ్, హైస్కూల్ అకడమిక్ డీన్ బి. శ్వేత, పి.ఇ.టి విజయ్, ఏ.ఓ వి. రవికుమార్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ వేడుకలో స్టేట్ ఈ-చాంప్స్ ఆర్&డి వాణి చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

బుధవారం 8, ఏప్రిల్ 2026


## తడికలపూడి ఎస్ఐ శ్రీవల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన కేఆర్ఆర్ బైక్ మైండ్ స్కూల్ యాజమాన్యం



ప్రజా భూమి ప్రతినిధి–తడికలపూడి

నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తడికలపూడి ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వల్లి పద్మ ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన కె ఆర్ ఆర్ మైండ్ బ్రైట్ స్కూల్ ఎండి కొర్ర పాటి సుధాకర్, కళాశాల ప్రిన్సిపల్ అద్దంకి మూర్తి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పైన శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. తరచూ బస్సులు ఫిట్నెస్ చూసుకోవాలని, డ్రైవర్లు పైన కూడా నిఘా ఉంచాలని అనుకోరారు. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు తరచూ మోబిలైజేషన్ చేయాలని ఆమె అన్నారు.

## సంతోష్, పండు కుటుంబాలను పరామర్శించిన శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం తాటి రామన్నగూడెం గ్రామానికి చెందిన మడకం సంతోష్, పండు సందీప్‌లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బాధితుల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి దుఃఖంలో తాను భాగస్వామినని తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొంటూ, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మీనారాయణ, బండారు అనిల్ కుమార్, కుంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు ఇల్లు నేలమట్టం.. కన్నీటి పర్యంతమైన కుటుంబం

### చేతికొచ్చే సమయంలో పంటలు నేలమయం







ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం సాయంత్రం వీచిన ఈదురుగాలులు, భారీ వర్షం ఓ పేద కుటుంబాన్ని రోడ్డున పడేశాయి. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పొలిపల్లి పవన్ కుమార్ ఇంటిపై ఉన్న రేకులు గాలికి ఎగిరిపోవడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. వర్షపు నీరు ఇంటిలోకి చేరి గోడలు, సామాను దెబ్బతిన్నాయి. ఇద్దరు చిన్న పిల్లలతో ఉన్న ఈ కుటుంబం రాత్రంతా భయాందోళనల మధ్య చీకట్లో గడపాల్సి వచ్చింది. గాలి, వాన మధ్య తలదాచుకునే స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నారులు భయంతో వణికిపోతూ గడిపిన రాత్రి కుటుంబ సభ్యులను కలచివేసింది. ఆర్థికంగా బలహీనంగా ఉన్న ఈ కుటుంబం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉంది. తినడానికి, ఉండడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యవసర సహాయం అందించాలని, నివాసానికి ప్రత్యామ్నాయం కల్పించాలని కోరుతున్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఘటనపై స్పందించి, అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి బాధిత కుటుంబానికి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. చేతికొచ్చే సమయంలో పంటలు నేలమట్టం అవడంతో రైతుల అల్లాడిపోతున్నారు. మొక్కజొన్న, వేరుశనగ, ఎండుమిర్చి, లేతగా నాటిన బేరను తోటలు కూడా నేలమట్టమయ్యాయి. తక్షణం ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఇతరుల పట్ల సేవా భావం కలిగి ఉండాలి:ఎస్సై వల్లి పద్మ



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

ఇతరుల పట్ల సేవాభావం కలిగి ఉండాలని తడికలపూడి ఎస్సై వల్లి పద్మ అన్నారు. తడికలపూడి పోలీస్ స్టేషన్లో సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు ఎస్సైను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవత్వంతో, సేవా దృక్పథంతో చేసిన సేవలను అభినందించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు, గౌరవ సలహాదారులు టీవీఎస్ రాజు, ఉపాధ్యక్షులు మున్నంగి శ్రీనివాస్, కార్యదర్శి నిజాపరపు దుర్గాప్రసాద్, సౌజన్ సాయి పాల్గొన్నారు.

## తడికలపూడి నూతన ఎస్ఐ వల్లి పద్మను కలిసిన "కోట" ప్రెస్ క్లబ్

### సైబర్ నేరాలకు కట్టుదిట్టమైన చర్యలు చర్యలు తీసుకుంటా

ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

ప్రజలకు అందుబాటులో ఉంటూ, మహిళల రక్షణకు మరియు అసాంఘిక కార్యకలాపాల అదుపునకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని తడికలపూడి నూతన సబ్ ఇన్స్పెక్టర్ వల్లి పద్మ స్పష్టం చేశారు. కామవరపుకోట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తనను కలిసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా విధులను నిర్వహిస్తానని ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తనకున్న అనుభవంతో సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేస్తానని ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాసి. భూషణం, ఉపాధ్యక్షుడు రొక్క



సత్యనారాయణలు మాట్లాడుతూ.. సమర్థవంతమైన అధికారిగా వల్లి పద్మ విధి నిర్వహణలో రాణించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్ఐను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఉస్సే లక్ష్మీనారాయణ, కోశాధికారి ఇమ్మడి వీరభద్ర స్వామి, ఒడ్డేపల్లి అభిషేక్, వైవిఎస్ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలలను అక్కున చేర్చుకుని నూతన జీవితాన్ని అందించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

కన్నతల్లి చనిపోయి అనాథలైన ముగ్గురు పిల్లలను గాలికి వదిలేసి ఎటో వెళ్లిపోయిన తండ్రి, ఈ కారణంగా అనాథలైన ముగ్గురు చిన్నారులను అక్కున చేర్చుకుని వారికి నూతన జీవితాన్ని జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వీ అందించారు. ఏలూరు జిల్లా కుక్కునూరు చెందిన ముగ్గురు చిన్నారులు ఏడు సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాల వయసు కలిగిన బాలికల తల్లి ఇటీవల మరణించింది. తండ్రి పిల్లలను వదిలేసి ఏటో వెళ్లి పోయారు. తల్లిదండ్రులు లేక బాల్యాన్ని



భారంగా దీనస్థితిలో ఉన్న వారి పరిస్థితిని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సదరు పిల్లల పరిస్థితిని పరిశీలించి తీసుకురావలసిందిగా ఐసిడిఎస్ పీడీ, జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్య చక్రవేణి ని ఆదేశించారు. కలెక్టరేట్‌లో సదరు బాలికలతో కలెక్టర్ కొంత సేపు మాట్లాడి వారి వివరాలు, పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి కొత్త బట్టలు, చెప్పులు, బిస్కెట్లు, డ్రాయింగ్ పుస్తకాలు, కలర్ పెన్సిల్ లు నోట్ బుక్స్ ఇచ్చి, తదుపరి చర్యల తీసుకోవలసిందిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సూర్య చక్రవేణికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆదరణ కరువై, సంరక్షణ అవసరమైన పిల్లలకు సంరక్షించేందుకు బాలల సంక్షేమ సమితి ఏలూరు సిబ్బంది దెందులూరు బాలసదనం నందు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సదరు బాలికలను జాయిన్ చేసి, వారికి భోజన, వసతి సదుపాయాలతో పాటు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా బాలికలు కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఐసిడిఎస్ పీడీ పి శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్యచక్రవేణి, డిసిపియు సిబ్బంది రాజకుమార్, రాజు, రాజేష్, కుక్కునూరు సిడిపిఓ అనంత లక్ష్మీ, సూపర్వైజర్ రుక్మిణి, పిల్లలు కి మేనత్త వరుస అయిన కుమారి వారి కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాలను యధావిధిగా కొనసాగించాలి

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు బి కే యం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు తెలిపారు. వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత సంఘాల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్షాల సహకారంతో 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. 20 సంవత్సరాల తర్వాత మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీని హత్య చేసిన నాదూరం గాడ్సే పేరు వచ్చేలాగా వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టంలో 90% నిధులు కేంద్ర ప్రభుత్వం 10% నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించవలసి ఉండగా జి రాంజి పథకంలో కేంద్ర ప్రభుత్వం కేవలం 60 శాతం నిధులు ఇస్తూ 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపడం ఉపాధి హామీ చట్టాన్ని పేద ప్రజలకు దూరం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు లేని సమయంలో వలసలు నివారణ కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ఆ చట్టం గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ముఖ్యంగా దళితులకు వెనుకబడి వర్గాల కష్టజీవులకు ఎంతో మేలు చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పేద ప్రజలకు ఉపాధి హామీ చట్టం దక్కకుండా చేయాలని ప్రయత్నిస్తుందని వెంకటేశ్వరరావు ఆరోపించారు. జి రాం జి పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టా



న్ని కొనసాగించాలని కోరుతూ జరుగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ కార్మికులకు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 10వ తేదీ శుక్రవారం నాడు అనంతపురంలో పాదయాత్ర ప్రారంభమైందని 12వ తేదీ బండ్లపల్లి లో ముగుస్తుందని ఆయన చెప్పారు. సిపిఐ మరియు బి కే ఎం యు నిర్వహిస్తున్న పాదయాత్రకు సిపిఐ మరియు బికేఎంయు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు నాయకత్వం వహిస్తున్నారని ఆయన తెలిపారు. 12వ తేదీ పాదయాత్ర ముగింపు సందర్భంగా బహిరంగ సభ బండ్లపల్లి లో జరుగుతుందన్నారు. పాదయాత్ర మరియు బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సిపిఐ జాతీయ కార్యదర్శులు కే రామకృష్ణ, అనీ రాజా, పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, బి కే యం యు జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా, జాతీయ కార్యదర్శి పీఎస్ నిర్మల్, సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కే నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు ఆవుల శేఖర్ ల తో పాటు సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్ర బహిరంగ సభలో పాల్గొంటున్నారని అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు బహిరంగ సభలో పాల్గొంటారని బండి వెంకటేశ్వరరావు తెలిపారు.

## విద్య ప్రమాణాలు మెరుగుపరచడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలి

–శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం తాటి రామన్నగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన విధానం మరియు ఉపాధ్యాయుల పర్యవేక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, సౌకర్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. విద్య ప్రమాణాలు పెంచాలని ఆయన సూచించారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల మెరుగుదల కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మీనారాయణ, బండారు అనిల్ కుమార్, కుంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

–రైతులకు మద్దతు ధర హామీ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలను రెండు క్లస్టర్లుగా విభజించి చొప్పరమెట్ల, సూరవరం రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. సూరవరం కేంద్రాన్ని డీసీఎంఎస్, చొప్పరమెట్ల కేంద్రాన్ని ఎఫ్‌పీఓ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం ఈ కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 75 కేజీల బస్తాకు రూ.1791.75, కామన్ గ్రేడ్‌కు రూ.1776.75 చెల్లించబడుతుందని తెలిపారు. దళారులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జె. భవాని, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గార్డెన్స్‌లో ఇంటి దొంగతనం

- బాధితుడి ఇంటిని పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.
- కేసును త్వరితగతిన ఛేదించి, బాధితులకు న్యాయం చేయాలని పోలీసులకు ఆదేశాలు.



ప్రజాభూమి ప్రతినిధి–పెదవేగి

పెదవేగి మండలం లక్ష్మీపురం గార్డెన్స్‌లో శనివారం జరిగిన భారీ చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానిక రైతు మన్నె సుబ్రమణ్యం ఇంట్లో యజమానులు లేని సమయం చూసి దొంగలు పడి భారీగా బంగారం మరియు నగదును అపహరించారు. ఈ విషయం తెలుసుకున్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పోలీసు అధికారులతో కలిసి బాధితుడి ఇంటిని స్వయంగా పరిశీలించారు.

### ఘటన వివరాలు

రైతు మన్నె సుబ్రమణ్యం గత నాలుగు రోజులుగా ఊర్లో లేకపోవడంతో, ఇంటికి తాళం వేసి ఉంది. ఈరోజు ఉదయం వారి సమీప బంధువులు వచ్చి చూడగా, ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి విస్తుపోయారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని భారీ మొత్తం బంగారం, నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే సమాచారాన్ని ఎమ్మెల్యేకి మరియు పోలీసులకు అందించారు.

### పోలీసులకు ఎమ్మెల్యే ఆదేశాలు

సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, దొంగతనం జరిగిన తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అక్కడి పోలీసు అధికారులతో మాట్లాడుతూ.. ఈ కేసును సవాల్‌గా తీసుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను తక్షణమే పట్టుకోవాలని ఆదేశించారు. రైతు కష్టార్జితమైన బంగారం, నగదు త్వరగా రికవరీ అయ్యేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

### ప్రజలకు సూచన

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో, కాలనీల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా దొంగతనాలకు అడ్డుకట్ట వేయవచ్చుని, ఏదైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మేక కనకరాజు, పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్నం రాజశేఖర్ సహా స్థానిక కూటమి నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## దళిత స్మశాన భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలి

సచివాలయం అధికారులకు వినతిపత్రం అందజేత

సిపిఎం మండల కన్వీనర్ సీతారామయ్య

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



దళిత స్మశానం దళితులకే చెందాలి సిపిఎం జీలుగుమిల్లి మండలం రాసన్నగూడెం గ్రామంలో నెంబర్ 35 బై 30 సర్వే నెంబర్లు మూడు ఎకరాల 20 సెంట్లు భూమి దళితులకు చెందిన స్మశాన భూమి ఆక్రమణకు గురి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని దళితులకు అప్పగించాలని సిపిఎం జీలుగుమిల్లి మండల కన్వీనర్ సిరిబత్తుల సీతారామయ్య పత్రికలకు తెలిపారు. పత్రికల ద్వారా తెలిపారు ఈ సందర్భంగా సీతారామయ్య గ్రామంలో దళితులకు చెందిన మూడు ఎక రాల 20 సెంట్లు భూమి దళిత స్మశానంగా ఉందని సదురు స్మశాన భూమిలో కొందరు ఆక్ర మించాలని చూస్తున్నారని దళితల స్మశాన భూమి మనకు గురి కాకుండా పటిష్ట చర్యలు తీసు కొని ప్రభుత్వం స్మశాన అభివృద్ధి చేసి అప్పు చెప్పాలని సీతారామయ్య కోరారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయంలో వినతి పత్రం అందించారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సమావేశం.

ప్రజాభూమి ప్రతినిధి– రాజోలు



రాజోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆస్పత్రి సూపరింటెండెంట్ తదితర అధికారులు పాల్గొని ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు మరియు ఉన్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలపై సూచనలు చేశారు.

# కుంట, కోడు, డ్రైనేజీ, ఇరిగేషన్ భూముల ఆక్రమణలను నిషేధం నుంచి మినహాయించాలి

## ఏపీలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

కుంట, కోడు, డ్రైనేజీ, ఇరిగేషన్ వంటి భూముల లో పేదల ఆక్రమణలలో గల ఇళ్ల ను నిషేధం నుంచి మినహాయింపు ఇవ్వాలని, అవసరం అయిన వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.ఇందుకోసం సీఎం చంద్రబాబు, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ సంబంధిత కలెక్టర్లతో మాట్లాడి ఆదేశాలు ఇవ్వాలని పేద ప్రజలు కోరుతున్నారు. వీరి నివాశాల వల్ల ఎవరికి ఏ సమస్యఉండడంటున్నారు. ఎందుకంటే ఈ ప్రాంతాల్లో నివసించేదంతా పేద ప్రజలేనని అంటున్నారు. ఇలాంటి పేద ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కొంతమంది వ్యక్తులు



కోర్టు నిబంధనలను సాకుగా తీసుకుని పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం తద్వారా ప్రభుత్వాన్ని చెడ్డ పేరు తెప్పించడం కోసం ఓ వర్గం కుట్ర పన్నుతోందని పలువురు అంటున్నారు.తద్వారా కూటమి ప్రభుత్వాన్ని అస్థిర పర్చాలని దురాలోచన చేస్తున్నట్లు ప్రచారం. లక్షలాది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఉచితంగా ఇస్తున్న నేపథ్యంలో వీరికి కూడా ప్రయోజనం కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

**2026 నుండి మంచి నీటి చెరువుల స్థలాల ఆక్రమణ నిషేధం పెట్టాలి**

కేవలం మంచి నీటి అనగా కేవలం తాగు నీటి చెరువుల ఆక్రమణ సుప్రీం కోర్ట్ నిషేధ చట్టం 2026 నుంచి ఏపీ లో అమలు చేయాలి అని ప్రజలు కోరుతున్నారు.2026 కు ముందు వరకు చెరువు గట్ల పై నివసిస్తున్న పేదల ఇండ్లుకు రక్షణ కల్పించాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరుతున్నారు.

**థేమ్స్ నది ఒడ్డున భవనాలను స్ఫూర్తి గా తీసుకోవాలి**

ప్రపంచంలో అతి సుందరమైన, ఆధునిక నగరం లండన్ సిటీ. ఈ సిటీ ప్రపంచంలోనే ఎంతో ప్రాచుర్యం పొందింది. ఈ సిటీ అంతా కూడా థేమ్స్ అనే పేరు గల నది ఒడ్డునే ఉంది. ఇంత అందమైన సిటీ పక్కనే ఉండడం వల్లే అంతా గొప్ప పేరుగాంచిందని, ఇలాగే ఎన్నో దేశాల్లో నధుల, సముద్రాల పక్క న అందమైన భవనాలు నిర్మిచుకుని పరోక్షంగా నధులను, సముద్రాల కోతలను అడ్డుకట్ట వేస్తున్నారు అని, అక్కడ అభివృద్ధి బాగా చెందినదని, ఇదే విధంగా నధుల, పక్క, సముద్రాల పక్క భవనాలు నిర్మించడం గట్లు బలపడి కోతలు నివారించ వచ్చాని,దీనివల్ల వేల కోట్ల రూపాయలు వ్యయం ప్రభుత్వానికి తగ్గుతుందని విశ్లేషకులు కూడా సూచించడం విశేషం..

# ఆత్రేయపురం మండలంలో విద్యుత్ ఆధునీకరణ పనులకు శ్రీకారం

## రూ.2.85 కోట్లతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆత్రేయపురం మండల ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఆదివారం మండలంలోని పేరవరం గ్రామంలో రూ.2.85 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులను ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు.మొదటగా బొమ్మూరు 220 కెవి సబ్ స్టేషన్ నుంచి గోదావరి నది మీదుగా ఆత్రేయపురం మండలానికి వచ్చే పాత టవర్ లైన్ల స్థానంలో రూ.50 లక్షలతో ఏర్పాటు చేసిన పాంథర్ కండక్టర్‌ను ప్రారంభించారు. అనంతరం పులిదిండి, వద్దిపర్రు, వెలిచేరు గ్రామాలకు 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా కోసం రూ.2.35 కోట్లతో ఏర్పాటు చేసిన 11 కెవి లైన్, ట్రాన్స్‌ఫార్మర్లు, బ్రేకర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బొమ్మూరు నుంచి వచ్చే పాత వైర్లు తరచుగా తెగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని పేర్కొన్నారు. ముఖ్యంగా వరదల సమయంలో మరమ్మతులకు నెలల తరబడి సమయం పట్టేదని, రైతులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయేవారని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆధునిక పాంథర్ కండక్టర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా శాశ్వత పరిష్కారం కల్పించిందన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద నియోజకవర్గంలో విస్తృతంగా విద్యుత్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, భవిష్యత్తులో నాలుగు నుండి ఐదు సంవత్సరాలపాటు ఎటువంటి విద్యుత్ సమస్యలు



లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో త్రీఫేస్, సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లైన్లు, స్తంభాల ఏర్పాటు జరుగుతోందన్నారు. కోనసీమ ప్రాంతంలో చెట్ల మధ్యగా వెళ్లే లైన్ల కారణంగా తరచూ అంతరాయం కలుగుతుండటంతో రూ.3.60 కోట్లతో 33 కెవి మెయిన్ లైన్‌ను కవర్డ్ కండక్టర్‌తో మార్చినట్లు తెలిపారు. దీని వలన గాలి, వర్షం, చెట్టు కొమ్మల ప్రభావం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ పనుల పూర్తి ద్వారా లో వోల్టేజ్ సమస్యలు తగ్గి, పరిశ్రమలు, వ్యవసాయం, విద్యారంగాలకు పెద్ద ఊరట లభిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ సోలార్ రూఫ్‌టాప్ పథకాన్ని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ అధికారులు, ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ రాధాకృష్ణ సమాజానికి క్షమాపణ చెప్పాలి



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

పత్రికా విలువలను దిగజార్చుకుని మహిళల పై అసభ్యంగా మాట్లాడే స్థాయికి దిగజారిన ఏబీఎన్ రాధాకృష్ణ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని హైదరాబాద్ లోని ఏబీఎన్ కార్యాలయాన్ని ముట్టడించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత కుంచే రమణారావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబంపై ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన దుర్మార్గపు వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయమని అన్నారు.జగన్ మాటే మాకు వేదమని, ఆయనను అనుసరిస్తున్న కోట్లాది మంది గురించి మాట్లాడే అర్హత రాధాకృష్ణకు లేదని రమణారావు విమర్శించారు.

చంద్రబాబు తానంటే తందాన అంటున్న నేపథ్యంలో ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన విమర్శలను తన కుటుంబ సభ్యులకు కూడా ఆపాదించుకుంటారా అని ప్రశ్నించారు. జగన్ ని బద్నాం చేయడానికి ఎల్లో మీడియా పేరుతో రాష్ట్రంలో విషప్రచారం జరుగుతోందని మండి పడ్డారు.రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రమణారావు హెచ్చరించారు,

# నియోజకవర్గాల పునర్విజన్లో సరి కొత్త మార్పులు

- పాలకొల్లు నుంచి 8 గ్రామాలు తొలగింపు
- వీరవాసరం మండలం నుంచి కొన్ని గ్రామాల కలయిక

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

రాబోయే కాలంలో 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన, కొత్త నియోజకవర్గాల పెంపు ఉంటుందని ప్రకటనలు వె లువడుతున్న విషయం తెలిసిందే. నియోజకవర్గం ల పునరివిభజనలో గణనీయ మార్పులువస్తాయంటున్నారు. ఈ సారి ఎస్ సి, బీసీ, ఎస్ టీ, మహిళలకు మరిన్ని నియోజకవర్గం లలో ఏమ్మెల్యే లు అయ్యే అవకాశం కన్పిస్తుంది. కొందరికి రిజర్వేషన్ ల కారణం గా ఏమ్మెల్యే యోగం కోల్పోయే అవకాశాలు లేక పోలేదంటున్నారు.2029 లోనే జమిలీ ఎన్నికలు




జరుగుతాయని కూడా అంటున్నారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలకు 263 నియోజకవర్గాల పెంపుదల ఉంటుందని, అలాగే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండగా ఇప్పుడు అవి మరో 7 నియోజకవర్గాలు పెరిగి 22 నియోజకవర్గాలు అవుతాయని అంటున్నారు.ఒక్క పాలకొల్లు నియోజకవర్గం చూసుకుంటే పాలకొల్లు నియోజకవర్గంలో కూడా కొన్ని మార్పులు ఉంటాయని తెలియ వచ్చింది. మూడు దశాబ్దాల క్రితం ఉన్న పాలకొల్లు నియోజకవర్గం మళ్లీ ఏర్పడుతుందని ప్రచారం జరుగుతోంది.ఇప్పటివరకు ప్రస్తుతం పాలకొల్లు నియోజకవర్గం చెంతనే ఉంటు పోడూరు మండలం కు చెందిన 8 గ్రామాలు పూర్వం మాదిరిగా ఆచంట నియోజకవర్గంలో కలిపేస్తారని తెలిసింది. అలాగే వీరవాసరం మండలంలోని కొన్ని గ్రామాలు పూర్వ కాలం మాదిరిగా పాలకొల్లు నియోజకవర్గంలో కలుస్తాయని తెలుస్తోంది. రాబోయే కాలంలో ఈ నూతన మార్పులుకు శ్రీకారం చుడతారని ప్రచారం. ఈ మార్పులు ఎలా ఉంటాయనేది ఏ మేరకు మార్పులు చేస్తారనేది కూడా వేచి చూడాల్సిందే మరి.

# లోపాలను ఎత్తి చూపితే దాడులు చేస్తారా?

## ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై దాడిని ఖండించిన టీడీపీ నేత ముత్యాల బాబ్జి.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, విమర్శలు చేసినందుకు దాడులకు పాల్పడటం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాక్షి పత్రికలో తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ నాయకులపై ప్రచురితమైన వ్యతిరేక కథనాలపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షిలో ప్రచురితమైన రాతలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని, అవి రాజకీయ విలువలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. వైసీపీ నేతలు అంబటి రాంబాబు, కొడాలి నాని, రోజా వంటి వారు ఉపయోగించే భాష కంటే దారుణంగా ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి అధినేత రాధాకృష్ణ వ్యాఖ్యానించలేదని ఆయన పేర్కొన్నారు. రాధాకృష్ణ తన "వీకెండ్ కామెంట్ బై ఆర్కే"లో చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగత అభిప్రాయాలేనని, అందులో తప్పేమీ లేదని తెలిపారు. రాజధాని అంశంపై వైసీపీ నేతల వైఖరిని ప్రస్తావిస్తూ, మొదట అమరావతిని సమర్థించిన వారు, తరువాత మూడు రాజధానుల ప్రతిపాదనకు మద్దతు తెలిపారని, ఇప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. అలాగే, వైసీపీ నేత రాచమల్లు ప్రసాద్ రెడ్డి తన పార్టీకి చెందిన కుటుంబ విషయాలపై ప్రెస్ మీట్ నిర్వహిస్తే, సాక్షి పత్రిక దానికి ప్రాధాన్యతనిస్తూ ప్రచురించిందని, అదే సమయంలో ఇతరుల అభిప్రాయాలను మాత్రం సహించలేకపోతున్నారని విమర్శించారు. మహిళల గౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని, వారి వ్యాఖ్యలు, ప్రవర్తన ప్రజలకు అసహనాన్ని కలిగిస్తున్నాయని బాబ్జి అన్నారు. చివరిగా, అభ్యంతరం ఉన్నప్పుడు ఖండన వ్యక్తం చేయవచ్చని, కానీ దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు తమ వైఖరిని మార్చుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.



# భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యం

## కలెక్టర్: ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 22 ఏ భూములు పట్టాదారు పాస్ పుస్తకాలు డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ రెవెన్యూ వన్ రీసర్వే అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రెవిన్యూ,సర్వే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో లేదా రెవెన్యూ వన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనే అవగాహనను క్షేత్రస్థాయిలో భూ యా జమాన్యాలకు కల్పించాలన్నారు.22ఏ భూముల పరిష్కారం, పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ మరియు రెవెన్యూ వన్ పోర్టల్ రీ-స ర్వే పురోగతిపై తహసిల్దార్లతో సమీక్షించారు. భూ పరిపాలనలో పారదర్శకతను పెంచేందుకు మరియు రైతులకు భూ హక్కులపై రెవెన్యూ క్లినిక్లు నిర్వహణ ద్వారా భరోసా కల్పించాలన్నారు. ముఖ్యంగా 22ఏ నిషేధిత జాబితా సవరణ, డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ రెవెన్యూ వన్ మరియు రీ–సర్వే అంశాలపై కీలక పురోగతిని సాధించాలన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 22 ఏ (నిషేధిత భూముల జాబితా) అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.తప్పుడు రిజిస్ట్రే షన్లు లేదా సాంకేతిక కారణాల వల్ల 22ఏ లో చేరిన పట్టా భూములను గుర్తించే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అర్హత కలిగిన భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి, రైతులకు పూర్తి క్రయవిక్రయ అధికారాలు కల్పించేందు కు కమిటీలు వేగంగా చర్యలు తీసుకోవాల న్నారు.డిజిటల్ రెవెన్యూ రిజిస్ట్రీ (రెవెన్యూ వన్)ప్రస్తుతమున్న రెవెన్యూ రికార్డులను ఆధునీకరిస్తూ, 'రెవెన్యూ వన్' పేరుతో కొత్త డిజిటల్ రిజిస్ట్రీని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తోందన్నారు. ఇకపై భూమికి సంబంధించిన అడంగల్, పహాణీ, ఎఫ్.ఎమ్.బి వంటి అన్ని రికార్డులు ఒకే క్లిక్‌తో పొందేలా సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ చేయబడిందన్నారు. మ్యుటేషన్ మార్పిడి జరిగిన వెంటనే రికార్డుల్లో ఆటోమేటిక్‌గా మార్పులు జరిగేలా వ్యవస్థను రూపొందించడమైందన్నారు. వందేళ్ళ తర్వాత జరుగుతున్న భూ సమగ్ర రీ–సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ మరియు రోవర్ల సహాయంతో సరిహద్దులను కచ్చితంగా నిర్ధారిస్తూ భావితరాలకు



ఎటువంటి వివాదాలు లేని వివాద రహిత భూములను అప్పగించాలన్నారు. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో సరికొత్త భద్రత ప్రమాణాలతో కూడిన ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ ప్రక్రియ ప్రతినెల మొదటివారం సజావుగా నిర్వహించాలన్నారు ఇప్పటివరకు చాలా మంది రైతులకు కొత్త రికార్డులు అందజేయడం జరిగిందన్నారు.సర్వే పూర్తయిన భూములకు ప్రభుత్వ ఖర్చుతోనే సరిహద్దు రాళ్లను నాటే ప్రక్రియ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జి.మమ్మీ పి. భాగ్యవతి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కే ప్రభాకర్ సెక్షన్ సూపరింటెండెంట్లు సుబ్బరాజు నాగలక్ష్మమ్మ, తాసిల్దార్ చినబాబు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లిడియా ఫార్మసీ విద్యార్థికి జిపాట్ లో ఉత్తమ ర్యాంక్

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



లిడియా ఫార్మసీ కాలేజీకి చెందిన విద్యార్థి సత్తె ప్రశాంత్ 2026 సంవత్సరానికి నిర్వహించిన జిపాట్ (గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ ట్యూడ్ టెస్టు)లో ఆల్ ఇండియా స్థాయిలో 2219వ ర్యాంక్ సాధించి కళాశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గొల్లపల్లి సూర్యారావు, సెక్రెటరీ గొల్లపల్లి శ్రీధర్, డైరెక్టర్ డా. పి. రాజేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. ఎస్. మనోహర్ బాబు ప్రశాంత్‌ను అభినందించారు. అతని కృషి, పట్టుదల, లక్ష్య సాధన పట్ల ఉన్న నిబద్ధత ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. అధ్యాపకులు కూడా ప్రశాంత్ సాధనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇతర విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి సరైన మార్గదర్శకత్వం కల్పిస్తే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. విద్యార్థులందరూ ప్రశాంత్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల యాజమాన్యం కూడా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి, ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించింది.

## రావులపాలెంలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

ఐఎన్‌టీఎస్ఓ ఒలింపియాడ్‌లో ఘన ఫలితాలు

260 మంది విద్యార్థులకు పతకాలు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఐఎన్‌టీఎస్ఓ ఒలింపియాడ్ పరీక్షల్లో రావులపాలెం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో పాఠశాలకు చెందిన మొత్తం 260 మంది విద్యార్థులు వివిధ స్థాయిలలో గోల్డ్ మెడల్స్, బహుమతులు, ప్రశంసా పత్రాలు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. 8వ తరగతి విద్యార్థిని పులిదిండి లోచనామృత గ్రాండ్ ప్రైజ్ విన్నర్‌గా నిలిచి ల్యాప్‌టాప్‌ను కైవసం చేసుకోగా, 9వ తరగతి విద్యార్థి దాసరి ఎస్.ఎస్. గంగాధర్ గ్రాండ్ ప్రైజ్ సెకండ్ విన్నర్‌గా నిలిచి ట్యాబ్‌ను అందుకున్నాడు. విజేత విద్యార్థులను ఏజీఎం సురేష్, కోనసీమ రీజనల్ ఇంచార్జ్ ఎం.వి.ఎల్ నరేష్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ మాట్లాడుతూ యాజమాన్యం అందించిన సమగ్ర పాఠ్య ప్రణాళికతో విద్యార్థులు పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో సీఈ ఇన్‌చార్జ్ మూర్తి, డీన్ నాగేంద్ర, ప్రైమరీ ఇన్‌చార్జ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి

రేఖపల్లిలో, జీడిగుప్పలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ర్యాలీ, మనోహరం.

ప్రజాభూమి, ప్రతినిధి–విఆర్.పురం.



ఆరోగ్యం అంటే కేవలం వ్యాధి లేకపోవడమే కాదు, ఇది సంపూర్ణ శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సును సూచిస్తుంది, ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యం అందుకే ప్రపంచ దేశాలు ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తాయి. ప్రజారోగ్య సమస్యలపై అవగాహన కల్పించ దంతోపాటు ప్రజలందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఏటా ఏప్రిల్ 7న 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం'గా నిర్వహిస్తారనీ రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ డాక్టర్ నీలుఫర్, జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ డాక్టర్ నిరంజన్ అన్నా రు. మంగళవారం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నీలు ఫర్ ఆధ్వర్యంలో రేఖపల్లి ఆరోగ్య కేంద్రం నుండి రేఖపల్లి జంక్షన్ వరకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ చేయటం, అలాగే మనవహారం చేసి నినాదాలు చేశారు. అదేవిధంగా జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనీ డాక్టర్ నిరంజన్ ఆధ్వర్యంలో జీడిపప్పు ఆరోగ్య కేంద్రం నుండి రాయగూడెం గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ చేయటం, అలాగే మనవహారం చేసి నినాదాలు చేశారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్లు నీలూ ఫర్, నిరంజన్ లు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యగా వుండాలి తల్లి బిడ్డలు క్షేమముగా జన్మించాలి, మాతృ మరణాలు శిశుమరణాలు అరికట్టాలి, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించాలి కుటుంబ నియంత్రణ పాటించాలి, ఆరోగ్యమే మహాభాగ్యం ధనం కన్నా ఆరోగ్యం ముఖ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ స్వర్ణ లత, పీహెచ్ఎన్ భద్రకాళి, ఏఎన్ఎం లు, చంద్రమ్మ, లక్ష్మి, పార్వతి, మల్లేశ్వరి, మహేశ్వరీ, శశి కల, పున్నమ్మ హెచ్ ఏ లు శ్రీనివాస్, రాత్తయ్య, సతీష్, సిహెచ్ఓ మంగ, పవన్, ఆశలు, సబ్ యూనిట్ ఆఫీసర్ సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ పి రామారావు, ఎం ఎల్ హెచ్ పి ఉషారాణి, ఏఎన్ఎంలు ఎస్ వెంకటలక్ష్మి, కె వెంకటలక్ష్మి, ఆర్ బూబమ్మ, జి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహణ

ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాలలో శారద సంస్థ, విజయవాడ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గంగాధర్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ హెచ్ ఓ) స్థాపించిందని తెలిపారు. ఆరోగ్యమే మనిషి జీవితానికి అత్యంత విలువైన సంపద అని, శారీరక, మానసిక, సామాజిక పరంగా సంపూర్ణ ఆరోగ్యం ఉన్నప్పుడే నిజమైన ఆరోగ్యవంతుడిగా భావించబడతాడని పేర్కొన్నారు. మారుతున్న జీవనశైలి, అస్తవ్యస్తమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా అనేక వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వ్యక్తి తమ ఆరోగ్యంపై బాధ్యత వహిస్తూ సరైన ఆహారం, నిత్య వ్యాయామం, తగిన నిద్ర వంటి మంచి అలవాట్లు పాటించాలని సూచించారు. శరీరానికి అవసరమైన పోషకాలు తీసుకోవడం, ఒత్తిడిని తగ్గించడం ద్వారా డయాబెటిస్, బీపీ వంటి వ్యాధులను నియంత్రించవచ్చని చెప్పారు. పరిశుభ్రత పాటించడం, గర్భిణీలు మరియు పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, టీకాలు వేయించుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు, ఆనంద మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. ఇదే విధంగా సగ్గూరు మరియు ఈదర ప్రాథమిక వైద్యశాలల్లో కూడా డాక్టర్ మంజుల దేవి, డాక్టర్ సునంద ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించి అవగాహన ర్యాలీలు చేపట్టగా, ఆ కార్యక్రమాల్లో హాస్పిటల్ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పంట రుణాలపై గందరగోళం - ముదిగుబ్బలో రైతుల సమస్యలపై సిపిఐ జోక్యం

### వన్ బి ఆధారంగా పంట రుణాల పునరుద్ధరణకు డిమాండ్

ప్రజాభూమి, ముదిగుబ్బ :

ఫ్రీహోల్డ్ భూముల రైతుల పంట రుణాల రెన్యువల్ సమస్యపై సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు స్పందించారు. బ్యాంకు రికార్డులతో సంబంధం లేకుండా, గతంలో మాదిరిగా వన్ బి పేపర్ ఆధారంగా తక్షణమే రుణాలను పునరుద్ధరించాలని ఆయన కోరారు.

ఖరీఫ్ సీజన్ పంట రుణాల ప్రక్రియలో భాగంగా, ఫ్రీహోల్డ్ జాబితాలో ఉన్న భూముల వివరాలు బ్యాంకు వెబ్ ల్యాండ్ రికార్డుల్లో తొలగించబడ్డాయనే కారణంతో ముదిగుబ్బ కెనరా బ్యాంక్ అధికారులు రుణాల రెన్యువల్‌కు నిరాకరిస్తున్నారు. అంతేకాకుండా, ఇప్పటికే తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాలని రైతులను కోరుతున్నారు. దీంతో బాధిత రైతులు తమ సమస్యను సీపీఐ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో శ్రీనివాసులు కెనరా బ్యాంక్ మేనేజర్ నరసింహులతో మాట్లాడారు. తహసిల్దార్, విఆర్ఓ సంతకాలతో కూడిన వన్ బి పేపర్ తీసుకొచ్చినా కూడా ఎందుకు రుణాలను రెన్యువల్ చేయడం లేదని ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ తాజాగా జారీ చేసే వన్ బి పేపర్ ఆధారంగా రుణాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ నరసింహులు, మండల తహశీల్దార్ మహేశ్వర్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఫ్రీహోల్డ్ భూముల రైతుల పంట రుణాల రెన్యువల్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ముదిగుబ్బ అభివృద్ధికి కీలక అడుగు: ఫ్లైఓవర్ బ్రిడ్జిల కోసం కూటమి నాయకుల ప్రయత్నాలు వేగం

### ట్రాఫిక్ సమస్యలకు చెక్ - రెండు ఫ్లై ఓవర్ల కోసం డిమాండ్

ప్రజా భూమి, ముదిగుబ్బ : జాతీయ రహదారి--42పై పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడి, రైల్వే వంతెన వద్ద తరచూ ఏర్పడుతున్న ఇబ్బందులు స్థానిక ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ముఖ్యంగా ముదిగుబ్బ--కదిరి రోడ్డు వైపు ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద వాహనాల రాకపోకలు కష్టసాధ్యంగా మారి, ప్రమాదాలకు కూడా దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కూటమి నాయకులు ముందుకు వచ్చారు. ఈ సమస్యపై ఎన్హెచ్ఎస్సి సంజీవరాయుడు, ఎన్హెచ్ డిఈ గిడ్డయ్యలతో కూటమి నాయకులు ప్రత్యేకంగా సమావేశమై,



ముదిగుబ్బ--పుట్టపర్తి మార్గంలో రెండవ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని వివరించారు. రహదారి విస్తరణ ఉన్నప్పటికీ, రైల్వే వంతెన వద్ద సౌకర్యాల లోపం కారణంగా ట్రాఫిక్ నిలిచిపోవడం సాధారణమైందని వారు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ... త్వరలో ముదిగుబ్బ అసెంబ్లీగా అవతరించే అవకాశాలు ఉన్నందున, ఈ ప్రాంత అభివృద్ధికి మౌలిక సదుపాయాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం ద్వారా ట్రాఫిక్ సమస్యలు మాత్రమే కాకుండా, వ్యాపార కార్యకలాపాలు, రవాణా వ్యవస్థ కూడా మెరుగుపడతాయని తెలిపారు. ఈ అంశాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక ప్రజలు కూడా ఈ ప్రతిపాదనకు మద్దతు తెలుపుతూ, ఫ్లైఓవర్ నిర్మాణం జరిగితే రోజువారీ ప్రయాణం సులభమవుతుందని, ప్రమాదాలు తగ్గే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర రైతు కార్యదర్శి రమేష్ బాబు, మండల కన్వీనర్ ప్రభాకర్, మాలిపాటి రామకృష్ణ, వెంగనాయుడు, కోట్ల బాబి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుద్ధ జలాన్ని సరఫరా చేస్తాం

### -తాగునీటి సరఫరా లో నాణ్యత లోపిస్తే ఫిర్యాదు చేయండి -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ శుద్ధ జలాన్ని సరఫరా చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. వేసవిలో నీటి వ్యాధులు



సంక్రమించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు వెంటనే స్పందించి నీటిని శుద్ధి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నీటిని శుద్ధి చేయడానికి కొనుగోలు చేసిన రసాయనాలను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం పట్టణ వ్యాప్తంగా గొల్లపల్లి నుంచి వచ్చే నీటిని కొట్నూరు వద్ద ఉన్న వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నుంచి నీటిని శుద్ధ చేసి పట్టణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకర్ల ద్వారా ఇంటింటికి సరఫరా చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు బోర్ వెల్ నీటిని కూడా శుద్ధి చేయడం కోసం పట్టణంలో 13 ప్రాంతాలలో వాటర్ సంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నీటి సరఫరాలో రంగు మారడం వంటివి ప్రజలు గమనిస్తే వెంటనే 9959062121 వాట్సప్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ జనార్ధన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్లూరు మండలంలో పట్టపగలే విద్యుత్ మోటర్ల కేబుల్ వైర్ చోరీ

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలో పట్ట పగలే రైతుల పొలాల్లో విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లు చోరీలు జరుగుతూనే వున్నాయి. నిన్న సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలో చింతకుంట గ్రామంలో నాయనపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు కేబుల్ వైరు చోరీకి గురయ్యింది. గత 15 రోజుల క్రితంకూడా ఇదే గ్రామం చుట్టుపక్కల ఉన్న 5మంది రైతుల కు సంబంధించి కేబుల్ వైరు చోరీకి గురవడం జరిగినది. ఇప్పటికైనా పోలీసులు



నిగా ఉంచి ఇలాంటి దొంగతనాలు జరగకుండా అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడు 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం

ప్రజాభూమి, పుట్లూరు.

నేడు 132 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు కారణంగా కోమటికుంట్ల సబ్ స్టేషన్ నందు మెయిన్టెనెన్స్ వర్క్ ఉన్నందున ఏపీ ట్రాన్స్కో వారు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు పుట్లూరు మండలం మరియు ఎల్లనూరు మండలం రైతులకు సప్లై ఉండదు గనుక రైతులందరూ సహకరించవలసిందిగా విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## వందేళ్ల భూసమస్యలకు పరిష్కారం చూపించిన మంత్రి పయ్యావుల కేశవ్

### - : అమిద్యాల పంచాయతీలోని మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించేందుకు మంత్రి ప్రత్యేక కృషి - రాష్ట్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన మూలగిరిపల్లి గ్రామ రైతులు





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహణ" అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రి కు తెలియజేశారు. మంత్రి స్వయంగా వారి సమస్యలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వందేళ్ల భూసమస్యలకు మంత్రి కేశవ్ పరిష్కారం చూపించారు. ఉరవకొండ మండల పరిధిలోని అమిద్యాల పంచాయతీలో ఉన్న మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించేందుకు మంత్రి ప్రత్యేక కృషి చేశారు. ఇందులో భాగంగా మంగళవారం అనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో మూలగిరిపల్లి గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను మంత్రి పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు. ఉరవకొండ మండలం, అమిద్యాల పంచాయతీలో ఉన్న మూలగిరిపల్లి గ్రామ రైతులు వంశపారంపర్యంగా, పూర్వీకుల భూములను వందేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నా పట్టాదారులు పాసుపుస్తకాలు మాత్రం లేవని, ఆన్ లైన్ లో కూడా లేమని, భూసమస్యలకు పరిష్కారం చూపించాలని ఇంతకుముందు మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. ఈ విషయమై వెంటనే దృష్టి సారించి సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి మూలగిరిపల్లి గ్రామ రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపించేలా, వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీనిపై ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుని రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చేలా మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నేడు మంత్రి క్యాంపు కార్యాలయంలో పట్టాదారు పాస్ పుస్తకాలను సంబంధిత గ్రామ రైతులకు మంత్రిఅందజేశారు. వందేళ్ళకిపైగా ఉన్న సమస్యను పరిష్కరించిన, తమకు పట్టాదారు పాస్ పుస్తకాలుఅందజేసేందుకు కృషిచేసిన మంత్రి పయ్యావుల కేశవ్‌కు మూలగిరిపల్లి గ్రామరైతులు ఉమక్క, జయప్ప, ఈశ్వరయ్య, మల్లయ్య, వెంకటేశులు, బసన్న, మహేష్, తదితరులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానించారు.

## నిధుల వాడకంలో పారదర్శకత, సద్వినియోగం కనిపించాలి: ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### - : నగరపాలక సంస్థ కార్యాలయంలో బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ కార్యక్రమం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. మనకు బడ్జెట్ లో తగిన కేటాయింపులు జరుగుతున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని.. అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జశ్వంత్ రావు, వైద్యం, విద్య, మెప్మా, ఐసీడీఎస్, రెవెన్యూ, డిఆర్డీఏతో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది నియోజకవర్గానికి నిధుల కేటాయింపుల గురించి ఎమ్మెల్యే వివరించారు. అనంతపురం అర్బన్ నియోజరవర్గంలోని ప్రధాన శాఖలకు మొత్తం రూ.475 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. ఇందులో



సింహభాగం ఆరోగ్య శాఖకు 210 కోట్లు ఉందన్నారు. జిల్లా మొత్తం స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం 11.3% వాటాను అందిస్తోందన్నారు. ఇందులో రియల్ ఎస్టేట్, వ్యాపార రంగాలు ప్రధాన శక్తులుగా ఉన్నాయని చెప్పారు. విద్య 25 కోట్లు, మహిళలు, సీనియర్ సిటిజన్లు 21 కోట్లు, వ్యవసాయానికి 16 కోట్లు, పురపాలక పరిపాలనకు 5 కోట్లు కేటాయించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 117 కోట్లు, తల్లికి వందనంకి 39 కోట్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లకు 21 కోట్లు, స్త్రీ శక్తికి 2 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవకు 2కోట్లు, అన్నదాత సుఖీభవకు కోటి రూపాయలు చొప్పున కేటాయించినట్టు తెలిపారు. ఓ వైపు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే సంక్షేమానికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో మనం ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాఖల వారికి సరైన ప్రణాళిక ఉండాలన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరింత శ్రమించి మనం పని చేయాల్సి ఉందన్నారు. కష్టకాలంలో కూడా నియోజకవర్గానికి ప్రధాన్యత ఇస్తూ..నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.




## అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

### -ఆర్డీటీ సేవలు పేద ప్రజలకు ఎంతో అవసరం -ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆర్డీటీ ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలో పట్టణంలో ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనుల వేగం పెంచాలని, పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డుతో పాటు 38 వార్డుల్లో కూడా రహదారాలు, కల్వర్ట నిర్మాణాలు వేగవంతం చేయాలని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో పాటు టిడిపి నాయకులు తో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూ.92.50 కోట్లు, అలాగే 15 వ సంఘం ఆర్థిక సంఘం నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వేగమంతమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణంలో పారిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ప్రజల సహకారంతో కొన్ని రోజుల్లో రహదారాలు, మురికి కాలువలు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కాగా అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఆర్డీటీ సంస్థ పేద ప్రజలకు అందిస్తున్న సేవలు హర్షణీయమని, ఆ సంస్థకు కేంద్ర ప్రభుత్వం నుండి సహకారం అందించేందుకు తాను కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో చర్చించడం జరిగిందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉమ్మడి అనంతపురం జిల్లా తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హిందూపురంలో ఆర్డీటీ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, అందుకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆర్డీటీ ప్రతినిధులకు తెలిపారు. ఇందులో భాగంగా ఆర్డీటీ ప్రతినిధులు శాసనసభ్యులు



నందమూరి బాలకృష్ణను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారమే శ్రేయస్కరం

### -వైద్యాధికారి జయం పద్మజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యమే బిడ్డ ఆరోగ్యానికి పునాదని, పోషకాహార లోపం వల్ల శిశువు ఎదుగుదలకు అవరోధమైతుందని సీనియర్ వైద్యురాలు జయం పద్మజ పేర్కొన్నారు.మంగళవారం లక్ష్మీపురం ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశడే సందర్భంగా ఆమె తల్లీబిడ్డలకు, గర్భవతులకు ఆహార పోషణ గురించి ఈ అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ, రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, తృణ, పప్పు ధాన్యాలు ప్రోటీన్లు తప్పనిసరిగా వాడాలన్నారు. వీటితో పాటు ఐరన్ కాల్షియం బిళ్ళలు వాడాల్సి ఉంటుందని, గర్భం దాల్చినప్పటినుంచి బిడ్డకు అదనపు ఆహారం ఇచ్చే వరకు పాటించాల్సిన ఆహారపద్ధతులను తెలియజేశారు. అనంతరం యుక్తవయసు ఆడపిల్లలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ అవసరం గురించి తెలియజేస్తూ గర్భశయ క్యాన్సర్ కు కారణమయ్యే వైరస్ ఇన్ఫెక్షన్ లను నిరోధిస్తుందని, జననేంద్రియ వ్యాధులకు ఉపయోగపడే అత్యవసర వ్యాక్సిన్ ను తల్లిదండ్రులు తమ 14-15 సంవత్సరాల బాలికలకు ఇప్పించడం తమ భాధ్యతగా భావించాలన్నారు. ఇందులో భాగంగా అంబేద్కర్ గురుకుల విద్యార్థినిలు 15 మందికి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ముస్తఫా, గురుకుల పాఠశాల సిబ్బంది, నర్స్ లు పద్మజ, తిమ్మక్క, గౌసియా తోబాటు ఆశాల ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్రాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ ఆధ్వర్యంలో సాధనా సప్తా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. నేషనల్ లెర్నింగ్ వీక్ కొనసాగింపుగా సామూహిక చర్చలు అనే ఒక అభ్యాసాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యాచరణాత్మక పాలనా ఫలితాలుగా మార్పు చేయడానికి, ఈ విద్య ఒక కీలకమైన కార్యకలాపంగా తెలిపారు. అదేవిధంగా స్వర్ణ ఆంధ్రా పది నియమాలపైస్వర్ణ ఆంధ్ర యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్ సామూహిక చర్చ జరిపారు. అందులో భాగంగా నీటి భద్రత, హిందూపురం నియోజకవర్గంలో జరిగిన అబివృద్ధిపై చర్చ నిర్వహించారు. దీనికి అనుకూలంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గురించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్, వివిధ శాఖల అధికారులు నారాయణ, లలితమ్మ, సుధీంద్ర కుమార్ తో పాటు పంచాయతీ అభివృద్ధి కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ పథకం అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7
బుధవారం 08 ఏప్రిల్ 2026

## డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో ఘనముగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




ప్రజా భూమి, కడప సిటీ :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవశీ ను పురస్కరించుకొని డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సివిల్ జడ్జ్ బాబా ఫక్రుద్దీన్ మాట్లా డుతూ సైన్స్ ఆధారంగా నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవాలి, పరిశోధనలు, టెక్నాలజీ ద్వారా వ్యాధులను ఏ విధంగా నివారించాలి అనే అంశాలపై విపులంగా తెలియజేశారు. అనంతరం ఇన్చార్జి డిఎంహెచ్వో డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న జరుపుకుంటారు. ఈ దినాన్ని డబ్ల్యూహెచ్ఓ 1948లో స్థాపించిన సందర్భంగా గుర్తుగా నిర్వహిస్తుంది. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం పై అవగాహనపెంచడం,ప్రజలను ఆరోగ్యకర జీవన విధానానికి ప్రోత్సహించడం అన్నారు. ఈ సంవత్సరం 2026 థీమ్ టుగెదర్ ఫర్ హెల్త్- స్టాండ్ విత్ సైన్స్ ఆరోగ్యానికి అందరం కలిసికట్టుగా- సైన్స్ కు మద్దతుగా నిలుద్దాం సైన్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి, పరిశోధనలు, టెక్నాలజీ ద్వారా వ్యాధులను నియంత్రించాలి, ప్రపంచ దేశాలు కలిసి పని చేయాలి, ప్రస్తుతం ప్రపంచం ఏదురుకుంటున్న ప్రధాన ఆరోగ్య సమస్యలు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, మధుమేహము, గుండె జబ్బులు, క్యాన్సర్, కమ్యూనికబుల్ డిసీజెస్ ట్యూబర్క్యులోసిస్, మలేరియా మరియు ఇతర సమస్యలు ఒబిసిటీ, మానసిక ఆరోగ్య సమస్యలు, పోషకాహార లోపం, ఆరోగ్యకర జీవన విధానం లోభాగంగా సమతుల్య ఆహారం తీసుకుంటూ ప్రతిరోజు 30 నిమిషాలు వ్యాయామం చేస్తూ తగినంత నీరు తీసుకుంటూ సరైన నిద్ర తీసుకోవాలి. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి, వ్యక్తిగత శుభ్రత పాటించాలి, రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవడం వల్ల మరియు ఆరోగ్యం పై అవగాహన ఉంటే ముందుగానే వ్యాధులను గుర్తించవచ్చు మరియు నివారణ చర్యలు తీసుకోవచ్చు. నివారణే మంచి చికిత్స ఆరోగ్యకర అలవాట్లు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత, ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యంగా ఉంటేనే సంతోషంగా జీవించగలం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ ఇంచార్జ్ డి ఐ ఓ డాక్టర్ జె. ప్రవీణ్ కుమార్, ఆర్.బి.ఎస్.కే. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరీపుల్ల, డి.పి.ఎం.ఓ. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ తహ, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాంజనేయులు, డెమో భారతి, ఏఎన్ఎంలు, ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత చారిత్రాత్మకం

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్...



మదనపల్లె, ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ నందు చట్టబద్ధత లభించడం, రాష్ట్రపతి ఆమోదించడం ఓ చారిత్రాత్మక అధ్యాయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ, ఏపీ హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్, రాటకొండ మధుబాబు, ఎస్.ఏ మస్తాన్, దాదు తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత 2014 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని, అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ, ఉత్తర కోస్తాలకు కేంద్ర బిందువైన అమరావతిని రాజధానిగా ప్రకటించి రైతుల నుండి దాదాపు 33 వేల ఎకరాలు భూసేకరణ చేశారన్నారు. దీనికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఆమోదించి అభివృద్ధికి సహకరిస్తామని ప్రకటించారన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం అమరావతికి మద్దతు తెలిపి, 2019లో అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాట ఆడారని, అమరావతిపై విషం చిమ్మారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలో చైర్మన్ మహమ్మద్ షరీఫ్ మీద తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతి అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, ప్రధాన మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏపీ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత తీసుకొచ్చారని,ఈ నిర్ణయాన్ని దేశ ప్రజలంతా స్వాగతించడం గర్వకారణమన్నారు. అయితే దీనిని జీర్ణించుకోలేని జగన్ మావిగన్ పేరుతో కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారని, ఇది ఆయన అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఏపీ రాజధానిగా అమరావతిని దేశమంతా ఆమోదిస్తుంటే మాజీ సీఎం జగన్, వైసీపీ నాయకులు దీనిని సమర్థించకపోవడం ఊరంతా ఒకదారైతే - ఉలిపి కట్టెది ఇంకోదారి అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి విధానాలు విడనాడి రాజధాని అమరావతి, రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని హితవు పలికారు.

## ఊరెళ్తున్నారా..దొంగలతో జాగ్రత్త

### -- ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లె, ప్రజాభూమి

వేసవి సెలవుల్లో పిల్లలతో కలిసి విహారయాత్రలకో, సొంత ఊళ్లకు వెళుతున్నారా.. అయితే జాగ్రత్త. అప్రమత్తంగా ఉండి తమ ఆస్తులను రక్షించుకోవాలన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కోరారు. మంగళవారం ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి పలు కీలక భద్రతా సూచనలు జారీ చేశారు. ఇల్లు భద్రంగా ఉండాలంటే.. ఇంటికి తాళం వేసి వెళ్లే ముందు ప్రధాన ద్వారంతో పాటు వెనుక తలుపులు, కిటికీలు సరిగ్గా మూసివేయాలి. ఫలానా ఊరు వెళ్తున్నాం.. ఇప్పుడు అక్కడ ఉన్నాం అంటూ ఫేస్‌బుక్, వాట్సాప్ స్టేటస్ లు పెట్టడం వల్ల దొంగలకు సమాచారం ఇచ్చినట్లు అవుతుందని హెచ్చరించారు. రాత్రి వేళల్లో ఇంట్లో, బయట లైట్లు వెలిగేలా చేయాలని, పక్కింటి వారు లేదా నమ్మకస్థులకు సమాచారం ఇవ్వడం ద్వారా ఇంటిపై నిఘా ఉంటుందని తెలిపారు. నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమమని సూచించారు.

పిల్లల భద్రత తల్లిదండ్రులదే.. పరీక్షలు ముగిసి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు, చిన్న పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ కోరారు. సరదా కోసం పిల్లలు ప్రమాదకరమైన చెరువులు, బావులు, కాలువల వద్దకు వెళ్లకుండా చూడాలని, నీటి లోతు తెలియక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున పిల్లలు ఎవరితో తిరుగుతున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు అనేది గమనిస్తూ ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నారులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించాలి. సెలవుల్లో పిల్లలను ఆటపాటలు, కథల పుస్తకాలు లేదా సమ్మర్ క్యాంపుల వైపు మళ్లించి వారి సమయాన్ని సద్వినియోగం చేయాలి.

పోలీసులకు సహకరించండి.. జిల్లావ్యాప్తంగా పోలీసు నిఘాను పెంచామని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ వివరాలు అడిగే కాల్స్ నమ్మవద్దని హెచ్చరించారు. ప్రయాణాల్లో ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కమ్మపాలెం ఎస్సీ కాలనీలో తాగునీటి కష్టాలు

### పట్టించుకోని అధికారులు!



ప్రజాభూమి, సిద్ధవటం: కడప జిల్లా సిద్ధవటం మండలం కమ్మపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో గత ఆరు నెలలుగా తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. ఇక్కడి సోలార్ వాటర్ సిస్టం పాడవడంతో కాలనీ వాసులు చుక్క నీటి కోసం పంట పొలాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, ఇప్పటికైనా స్పందించకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై ఎంపీడీవో ఫణి రాజకుమారి స్పందిస్తూ.. పంచాయతీ సెక్రటరీ ద్వారా సమస్యను వెంటనే పరిష్కరించి, కాలనీ వాసులకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అన్నదానంలో అగ్రగామి టిటిడి

### ఒంటిమిట్టలో లక్షలాది మందికి అన్నప్రసాద వితరణ



ప్రజాభూమి, ఒంటిమిట్ట: ఆధ్యాత్మిక సేవతో పాటు అన్నదానంలోనూ తిరుమల తిరుపతి దేవస్థానం తన ప్రత్యేకతను చాటుకుంటోంది. తాజాగా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని టిటిడి భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టింది.ముఖ్యంగా స్వామివారి కల్యాణోత్సవం జరిగిన ఒక్క రోజే సుమారు 1.25 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అలాగే 10 రోజుల పాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాల కాలంలో మొత్తం 3.20 లక్షల మంది భక్తులకు టిటిడి అన్నప్రసాద సౌకర్యాన్ని కల్పించి, ఆధ్యాత్మిక సేవలో తాము అగ్రగామి అని మరోసారి నిరూపించుకుంది. దీనిపైన భక్తుల నుండి ప్రశంసలు అందుకుంటుంది.

## ప్రభాకర్ రెడ్డికి ఉగాది పురస్కారం




ప్రజాభూమి ప్రతినిధి,మైదుకూరు: అనిరా చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో 2026 ఆదర్శ గురువులకు ఉగాది పురస్కారం భాగంగా విద్యారత్న పురస్కారాలను ఆదివారం నాడు మదర్ థెరిస్సా భవన్ గుంటూరు అందచేశారు ఇందులో భాగంగా కడప మోంటిఫోర్ట్ తెలుగు అధ్యాపకులు ఆముదాల ప్రభాకర్ రెడ్డి కి విద్యారత్న పురస్కారం అందచేశారు.ఆముదాల ప్రభాకర్ రెడ్డి పురస్కారం అందుకోవడంపట్ల వశిష్ఠ స్కూల్ మైదుకూరు పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసారు .

## దేవళంపల్లిలో నివాసాల మధ్య ప్రమాదకరంగా 11కేవీ విద్యుత్ తీగలు సమస్యను పరిష్కరించాలి



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

లక్కిరెడ్డి పల్లె మండల పరిధిలోని దేవళంపల్లి గ్రామంలో నివాస గృహాల పైనుంచి ప్రమాదకరంగా 11కేవీ విద్యుత్ లైన్లు వెళ్తుండటంపై స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరిం చాలని కోరుతూ మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మంగళవారం లక్కిరెడ్డిపల్లి విద్యుత్ శాఖ ఏఈ హరినాథ్ దృష్టికి తీసు కెళ్లారు.ఈ సందర్భంగా పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. జనావాసాల మధ్య ఇలాంటి హైటెన్షన్ వైర్లు ఉండటం నిబంధనలకు విరుద్ధమని, తక్షణమే వాటిని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశం కావడంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, ప్రమాదం జరగకముందే విద్యుత్ లైన్లను మారుస్తాం తెలిపారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రాజు, బడుగు వాసు, పఠాన్ సాదుల్ల, రవి ఆచారి, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, గురుమూర్తి, మాజీ డీలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'జలధార' విజయంపై కలెక్టర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశంసలు




మదనపల్లె, ప్రజాభూమి:-

అన్నమయ్య జిల్లాలో 'జలధార' ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసిన కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో కలెక్టర్ తన ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు వివరాలను వివరించారు. కేవలం ఐదు నెలల్లోనే భూగర్భ జలాలు 8.59 మీటర్లు పెరగడం, 962 చెరువుల పునరుద్ధరణ వంటి ఫలితాలను పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికే మార్గదర్శకమని, ఇతర జిల్లాల్లోనూ దీనిని అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. తక్కువ వ్యయంతోనే 4 టీఎంసీల నీటిని వినియోగంలోకి తెచ్చామని కలెక్టర్ వివరించారు.

## మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత అందరిది

### హైదరాబాద్ ఏబీఎన్ కార్యాలయంపై దాడి తీవ్రంగా ఖండించిన బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంటుందని,హైదరాబాద్‌లోని ఏబీఎన్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని పులివెందు ల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తీవ్రంగా ఖండించా రు. ఈ మేరకు ఆయన ఏబీఎన్ ఆఫీసును స్వయంగా సందర్శించి జరిగిన విధ్వంసాన్ని పరిశీలించారు. దాడికి సంబంధించిన పూర్తి వివరాలను సంస్థ యాజమాన్యాన్ని, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు, ప్రసార మాధ్యమాలపై దాడులు చేయడం అత్యంత హేయ మైన చర్య అని మండిపడ్డారు. నిజాన్ని నిర్భయం గా ప్రజల ముందుకు తీసుకువస్తున్న ఆంధ్రజ్యోతి మీడియా గొంతు నొక్కాలని చూడటం, భౌతిక దాడులకు పాల్పడటం దుర్మార్గం అని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా పరిగణించాలని, దాడికి పాల్పడిన దుండగులను వెంటనే గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమయంలో ఏబీఎన్ సంస్థకు, యాజమాన్యానికి, మనోధైర్యంతో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ఆయన తన ప్రగాఢ సంఘీభావం తెలియజేశారు. భవిష్యత్తులో మీడియా సంస్థలపై ఇలాంటి దాడు లు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

## వేసవికాలం నేపథ్యంలో కడప నగరంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్.

### మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్ కమాల్ బాషా



ప్రజాభూమి, కడప సిటీ:

మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్ కమాల్ బాషా, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో కడప నగరంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.వేసవి కాలంలో ప్రతి సంవత్సరం కడప నగరంలోని అనేక కాలనీలలో తాగునీటి కొరత తీవ్రంగా ఏర్పడుతున్నదని తెలిపారు. ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు గతంలో కనిపించాయని గుర్తు చేశారు. కాబట్టి ఈసారి ముందుగానే తగిన చర్యలు తీసుకుని, నగరంలోని అన్ని కాలనీలకు సరిపడా తాగునీరు అందేలా చూడాలని కడప జిల్లా కలెక్టర్ గారిని మరియు మున్సిపల్ కమిషనర్ గారిని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పాడైన పైపులైన్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్త బోర్లు త్రవ్వడం, నీటి ట్యాంకర్లను సిద్ధంగా ఉంచడం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని కోరారు.ప్రజలకువేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా జరిగేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తాగునీటి సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మానవ శరీరం దేవాలయం వంటిది

### - ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రోగులకు సలహాలు, సూచనలు- డా.యోగీశ్వర బాబు



ప్రజాభూమి, వేంపల్లె

మానవ శరీరం ఒక దేవాలయం వంటిదని, దానిని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఫిజియోథెరపీ వైద్యులు డా. యోగీశ్వర బాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణంలోని పులివెందుల రోడ్డులోని శ్రీ హరి ఫిజియోథెరపీ వైద్యశాలలో రోగులకు ఆయన పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలిలో శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని. రోజూ కనీసం అరగంట వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, సమయానికి నిద్రపోవడం ఆరోగ్యానికి అత్యంత అవసరమని సూచించారు. అలాగే ఎక్కువసేపు ఒకేచోట కూర్చోవడం, మొబైల్ ఫోన్ల అధిక వినియోగం కారణంగా నడుము మరియు మెడ నొప్పులు పెరుగుతున్నాయని చెప్పారు. ఇటువంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఫిజియోథెరపీ ద్వారా శరీర నొప్పులను తగ్గించుకోవడం, కదలికలను మెరుగుపరచడం, ఆరోగ్యంపై అవగాహన పెంచడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని ఆయన వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డా.యోగీశ్వర బాబు పిలుపునిచ్చారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

### యువత జాగ్రత్తలు పాటించాలి - మలేరియా సబ్ యూనిట్ అధికారి




ప్రజాభూమి, సిద్దవటం: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సిద్ధవటంలో వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ.. యువత ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉంటూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పరిసరాల శుభ్రతను పాటించాలని, ఎండల తీవ్రత దృష్ట్యా గర్భిణులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా మజ్జిగ, నీరు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీధి దీపాలు తయారు చేపించండి సారూ..



ప్రజాభూమి, సిద్దవటం: మండల పరిధిలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలో వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బంగారుపేటలోని సుధా ఇంటి వద్ద గత ఆరు నెలలుగా వీధి లైటు పని చేయడం లేదని, ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని స్థానిక నివాసి గూండ్ల నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, రోడ్డు నెంబరు 13లోని ప్రధాన రహదారిపై ఉన్న మొదటి లైటు కూడా గత రెండు నెలలుగా వెలగడం లేదని స్థానిక దుకాణదారులు పేర్కొంటున్నారు. చీకటి కారణంగా రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం..

### విద్యార్థుల అవస్థలు



ప్రజాభూమి, సిద్ధవటం : మండలంలోని పి. కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. పాఠశాల ప్రాంగణంలో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో అపరిశుభ్రత నెలకొని, దుర్వాసన వెదజల్లుతోంది.దీనివల్ల విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చోవడానికి, ఆటస్థలంలో ఆడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ అపరిశుభ్ర వాతావరణం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణను వెంటనే శుభ్రం చేయించి, పారిశుధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 08 ఏప్రిల్ 2026


## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారులు తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్. మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కోనం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

## ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు న్యాయం చేయాలి యానాదుల రిజర్వేషన్ పోరాట సమితి

ప్రజా భూమి ప్రతినిధి, కుప్పం



ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు న్యాయం చేయాలన్న యానాదుల రిజర్వేషన్ పోరాట సమితి ప్రెస్ మీట్ నిర్వహించారు. కుప్పం ప్రెస్ క్లబ్ లో యానాదుల రిజర్వేషన్ పోరాట సమితి మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్టీ వర్గీకరణ చేసి ఆనాధుల కు న్యాయం చేయాలని అనాధల రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు తలపల చెంచు మల్లికార్జున రావు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్ను కేటాయించాలన్నారు. యానాదులకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించాలన్నారు. నామినేటెడ్ పోస్టులలో యానాదులకు ప్రాధాన్యతను ప్రభుత్వం కల్పించాలన్నారు.

## అకాల వర్షంతో వరి పంట నీట మునిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఐ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



శ్రీకాళహస్తి నియోజకవర్గం లో నిన్నటిదినం మరియు ఈ రోజు తెల్లవారితో కురిసిన అకాల వర్షం వల్ల నీట మునిగిన వరి ధాన్యం నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏర్పేడు మండలం కోబాక గ్రామంలో నీట మునిగిన వరి ధాన్యాన్ని పరిశీలించారు వ్యవసాయ శాఖ అధికారులు వరి ధాన్యాన్ని అంచనావేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏర్పేడు మండల సహాయ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున్, ఏఐటీయూసీ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే నా లక్ష్యం... ఎమ్మెల్యే బొజ్జల....

ప్రజావాణి ప్రతినిధి శ్రీకాళహస్తి.




శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే ధ్యేయంగా ఈరోజు పట్టణంలోని పీఆర్ గెస్ట్ హౌస్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ



ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను వ్యక్తిగతంగా పరిశీలించాను. సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులతో మాట్లాడి, అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించాను. నా దృష్టిలో పదవి అనేది కేవలం హోదా కాదు, ప్రజలకు సేవకుడిగా అండగా నిలవడానికి దక్కిన ఒక గొప్ప అవకాశం. మీ సమస్య ఏదైనా, మీకు తోడుగా ఉండటానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

## వైభవంగా శ్రీరాములు పట్టాభిషేకం

### కన్నుల పండుగగా శ్రీ సీతారాముల గ్రామోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం



రామచంద్రపురం మండలం సికె పల్లి పంచాయతీ చిట్టత్తూరు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు 11 రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీరామ నవమి నుంచి ప్రతిరోజు ఒక పురవీధికి



సంబంధించిన గ్రామస్తులు అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు సోమవారం శ్రీరాములు వారికి పట్టాభిషేకం, శ్రీ సీతారాముల దేవరులకు గ్రామోత్సవం గ్రామంలోని యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవం కార్యక్రమం నిర్వహించి గ్రామ వీధుల్లో స్వామివారిలను ఊరేగించారు. రాత్రి స్వామివారికి పట్టాభిషేకం నిర్వహించి, దేవదేవేర్లను గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం చేశారు. శ్రీ సీతారాములు ఊరేగింపుగా పురవీధులలో చెక్కభజనలు, భజన కార్యక్రమాలతో భక్తులను కటాక్షించారు. ఇంటి ముందరికి వచ్చిన శ్రీ సీతారాములకు మహిళలు కర్పూర హారతులు ఇచ్చి నైవేద్యాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. శ్రీరామనామం స్మరణ తో పిల్లలు పెద్దలు మహిళలు ఆనంద పరవశమయ్యారు. ఉభయ దాతలుగా తూకువాకం భాను కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నదాన వితరణ చేశారు.

## శ్రీ స్తంభాలగిరిశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కుటుంబ సభ్యులు.

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.



దేవుడు వెల్లంపల్లి శ్రీ స్థంబాలగిరిశ్వర స్వామి వారి కళ్యానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ .సతీమణి కురుగొండ్ల సింధు .తే. 06.04.2026 దిన డక్కిలి మండలంలోని దేవుడు వెల్లంపల్లి గ్రామం నందు వెలిసియున్న శ్రీ శ్రీ శ్రీ స్థంబాలగిరీశ్వర స్వామి వార్ల



తిరునాళ్లల్లో భాగంగా స్వామి వారికీ కళ్యానోత్సవములో పాల్గొన్ని పుష్పయాగం నిర్వహించిన వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ .సతీమణి కురుగొండ్ల సింధు . ఈ కార్యక్రమంలో డక్కిలి అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్,మాధవయ్యపాలెం పిఎసిఎస్ చైర్మన్, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, మండల కమిటీ నాయకులు, పార్లమెంట్, నియోజకవర్గం నాయకులు, స్థానిక గ్రామ నాయకులు, యువత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సిబ్బంది - ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ప్రపంచ ఆరోగ్య సంస్థ స్థాపన దినోత్సవ సందర్భంగా ఈ రోజు ఏప్రిల్ 7 వ తేదీన ప్రతి సంవత్సరశీ ఈ దినోత్సవం ను జరుపుకుంటాము. ఈరోజు ఈ కార్యక్రమం ను డా ప్రమీల దేవి, మెడికల్ సూపరింటెండెంట్ మరియు డా రామనారాయణ రెడ్డి, సివిల్ సర్జన్ ఆ ఎం ఓ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుపతి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా ఏ ఆర్ రెడ్డి విచ్చేసినారు. ఈ సమావేశీ గర్భవతులు మరియు బాలింతల కుటుంబ సభ్యులు తో నిర్వహించడం జరిగింది .లిఈ కార్యక్రమమును ఉద్దేశించి డా ప్రమీలదేవి, మెడికల్ సూపరింటెండెంట్ వారు మాట్లాడుతూ ఆరోగ్యంమే -మహాభాగ్యం.. ప్రతి మహిళ/ గర్భవతి ఆరోగ్యంగా ఉండాలశీటే ప్రతి రోజు వ్యక్తి గత పరిశుభ్రత,మంచి పోషణ కల్గిన ఆహారం, చిన్న చిన్న వ్యాయామం, మధ్యలో కాసేపు రెస్ట్, ప్రతి నెల వైద్య పరీక్షలు చేసుకుంటూ, వైద్యులు సూచనలు ప్రకారం హాస్పిటల్ నందు కాన్పు చేసుకొను ట, కాన్పు తరువాత పుట్టిన బిడ్డకు అర గంట లోపు తల్లి పాలు/ముర్రు పాలు ఇచ్చుట, బిడ్డకు 6నెలలు వరకు తల్లి అలానే కొనసాగించుట, వ్యాధినిరోధక టీకాలు ఇచ్చుట వలన శిశువు, తల్లి ఆరోగ్యం గా ఉంటారని, వారి ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలని ఏమైనా చిన్న, చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులును సంప్రదించి తగిన సలహాలు, సూచనలు పాటించాలని తెలియచేస్తూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వశీ కిశోరబాలికల ఆరోగ్యం కొరకు, గర్భశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వాక్సిన్ సప్లై చేసారని, 2011 సం... మార్చి నుండి 2012 సం. ఫిబ్రవరి లోపు పుట్టిన ఆడబిడ్డలకు ఈ వాక్సిన్ సోమ, మంగళ, గురు మరియు శుక్రవారం వాక్సిన్ షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల గైనిక్ విభాగంలో వేస్తున్నామని , ప్రతి తల్లిదండ్రులు బాలిక పునరుత్పత్తి ఆరోగ్యం కొరకు ఈ వాక్సిన్ వేయుంచాలని విన్నవించారులి . డా ఏ ఆర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఐ ఎం ఏ, తిరుపతి వారు మాట్లాడుతూ ఈ క్యాంపైన్ సైన్స్ సహకారం ఆరోగ్యాన్ని మెరుగు పరుచుటకు, అభివృద్ధి కి దోహద పడుతుందని, మనుషులు, జంతువులు, మొక్కలు అన్నిశీటా ఆరోగ్యాన్ని రక్షించడానికి శాస్రియంగా ఉపయోగపడుతుందని, క్షలుష్యం లేని ఆహారం, గాలి, నీరు ఆరోగ్యానికి మంచిదని, ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత పాటిస్తూ,పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని మరియు ముఖ్యంగా గర్భవతి వైద్యులు సూచనలు ప్రకారం ప్రతి రోజూ ఒక ఐరన్ మాత్ర వేసుకొని, ఐరన్, ఫోలిక్ కలిగిన ఆహారం తీసుకొనుట వలన, రక్తశీ ఎక్కించుకునే అవసరం ఉండదని, ప్రతి గర్భవతి మరియు కుటుంబ సభ్యులు గుర్తించుకోవాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి గర్భవతి, ప్రతి శిశువు కూడా ఆరోగ్యంగా ఉంటే ఆకుటుంబం, ఆరోగ్యంగా, సంతోషంగా ఉంటుందని, ఈ సంతోషం కోసం కుటుంబ సభ్యులుఆరోగ్య అవగాహన తో పాటు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియ చేసారు డా రామనారాయణ రెడ్డి, సివిల్ సర్జన్ ఆర్ యం ఓ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ, ప్రతి రోజూ, సరియైన నిర్థిష్ట సమయానికి నిద్ర లేవడం, నిద్రించడం, అన్ని రకాల ఆకు, కూరగాయలు తో భోజనశీ వేళ కు తినుట, ప్రతి రోజూ వ్యాయామం, ధ్యానం, మరియు పాజిటివ్ ఆలోచన సరళి, ప్రశాంత వాతావరణం, ప్రశాంతమైన మనస్సు కలిగినపుడు ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా వుంటారు తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలియచేశారు.లి డా శ్రీనివాసులు ఈ హాస్పిటల్ నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యసేవలు ఆధార్ అనుసంధానం తో ఓ పి, ఐ పి సేవలు పోశీదవచ్చని, హాస్పిటల్ కు వచ్చే గర్భవతులు ఆధార్, బ్యాంకు పాస్ బుక్ గ్జిరోక్స్పర్ తీసుకొని రావాలని, కాన్పు తరువాత ప్రభుత్వం అందించే ప్రధాన మంత్రి వందన యోజన పథకం



మరియు జననీ శిశు యోజన పథకం ద్వారా ఆర్థిక లబ్ది చేకూరుతుందని తెలియ చేశారు డా. నిర్మలమ్మ .లెక్చరర్ ఇన్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ఆరోగ్యమే వ్యకి మరియు కుటుంబం ఆనందానికి మొదటి మెట్టు అని, వేసవిదృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తరచూగా పరిశుభ్రమైన నీరు త్రాగుతూ, అప్పటకప్పుడు వండిన ఆహారాన్ని పరిశుభ్రంగా తీసుకోవాలని, ఉదయం 11 గం తరువాత సాయంత్రం 4 గం లోపు అత్యవసర మైతే తప్ప బయట తిరవద్దని, తేలిక పాటి నూలు బట్టలు వాడాలని, ఎండకు గొడుగు ఉపయోగించాలని, బయట అమ్మే ఆహార పదార్థాలను తిన వద్దని, అతి చల్లని, అతి వేడి ఆహార పానీయాలు ఆరోగ్యానికి మంచిది కాదని, వ్యక్తి గత పరిశుభ్రత తో పాటు రీప్రొడక్టివ్ ఆరోగ్యం కూడా ముఖ్యమని తెలిపారు. ఈ సమావేశీ తదునంతరం గర్భవతులు బాలిశీతలుకు తిరుపతి ఐ యం ఏ తరపున పండ్లు పంచి పెట్టడం జరిగిశీది. ఈ కార్యక్రమం లో నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి కళావతి, హెడ్ నర్స రాణి, స్టాఫ్ నర్స్, నర్సింగ్ స్టూడెంట్స్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది గర్భవతులు, బాలింతలు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ -: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




తిరుపతి మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు స్థానిక డీఎంహెచ్వో కార్యాలయం నుండి స్విమ్స్ సర్కిల్ మీదుగా మెటర్నిటీ హాస్పిటల్ వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడమైనది .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్ . జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ,ఆరోగ్యానికి మించిన సంపద లేదని ,ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని జీవనశైలి మార్చుకొని ఆనందంగా జీవించాలని కోరారు .ప్రతిరోజు వ్యాయామం చేయడం ,జంక్ ఫుడ్స్ మానడం, పరిశుభ్రత పాటించడం ,నూనెలు మసాలాలు తగ్గించడం, మితాహారం తీసుకోవడం, కూర గాయలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం ,యోగా , ధ్యానం చేయడం వంటి ఆరోగ్య సూత్రాలు పాటించడం వల్ల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు .ఆరోగ్యమే మహా భాగ్యం,ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదు, ఇంటివంట ఆరోగ్యానికి మంచిది, ప్రతిరోజూ వ్యాయామం చేయండి,ఆరోగ్యంగా ఉండండి, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది, ఆరోగ్యంగా ఉండండి, ఆనందంగా జీవించండి అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ వో శ్రీనివాసులు రెడ్డి , ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చత్రప్రకాశ్ రెడ్డి, డాక్టర్ రెడ్డిప్రసాద్, డిప్యూటీ డెమో బలరామరాజు , సి హెచ్ ఓ రత్నాకర్ , డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయపు సిబ్బంది ,సుబ్బరాజు,రామాంజనేయులు రెడ్డి, అమరనాథరెడ్డి ,అర్బన్ పరిధిలోని ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు,హెల్త్ అసిస్టెంట్లు, సెట్విన్ సంస్థ మేనేజర్ మోహనకుమార్,వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## తుడా అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ సమీక్ష

### -ఘన స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి



తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ (తుడా) కార్యాలయంలో సోమవారం రాత్రి రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రికి తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.మంత్రి తుడా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులు మరియు భవిష్యత్ ప్రణాళికలపై అధికారులతో



సుదీర్ఘంగా సమీక్షించారు.మామండూరు లేఅవుట్ లో వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు,మౌలిక సదుపాయాల అభివృద్ధికి 7.5 కోట్లు అవసరమని గుర్తించారు.తుడా టవర్స్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ఇంకా 40 కోట్లు అవసరమని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు, ధరల తగ్గింపు అంశంపై ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు చర్చించారు.వడమాలపేట మండలంలోని ఎస్వి పురం గ్రామంలో 170.9 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టనున్న అభివృద్ధిపై చర్చించారు. సెట్టిపల్లి లేఅవుట్ కేటాయింపులకు సంబంధించి లబ్ధిదారులకు ఈడిప్ ఎలక్ట్రానిక్ డ్రా నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్, మరియు టిడిఆర్ అప్లికేషన్ల ప్రస్తుత స్థితిగతులను, వాటి ఆమోదం మరియు తిరస్కరణల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తుడా వైస్ చైర్మన్ గోవిందరావు, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, తిరుపతి టీడీపీ ఇన్చార్జ్ సుగుణమ్మ, దంపూర్ భాస్కర్, మన్యం శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మౌర్య, తుడా మరియు మున్సిపల్ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అనుపల్లి మోడల్ స్కూల్ కి బైరెడ్డి భాను ప్రకాష్ కంప్యూటర్ వితరణ

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురంమండలంలోని అనుపల్లి గ్రామంలో ఉన్న మోడల్ ప్రాథమిక పాఠశాలకు చంద్రగిరి మండలం డోర్నకంబాల గ్రామానికి చెందిన బైరెడ్డి భాను ప్రకాష్ కంప్యూటర్ ను వితరణగా అందజేశారు. మంగళవారం రూ.30 వేల రూపాయల విలువ చేసే కంప్యూటర్ పరికరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ కు అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం కంప్యూటర్ పరికరాన్ని అందించడం జరిగిందన్నారు.



గతంలో జన్మనిచ్చిన డోర్నకంబాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, పది కంప్యూటర్లను అందించారు, విద్యార్థులకు 10 కంప్యూటర్ల తో పాటు ఇన్స్ట్రక్టర్ను ఏర్పాటు చేసి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందింప చేశారు. బైరెడ్డి భాను ప్రకాష్ సేవలు జన్మనిచ్చిన ఊరికే కాకుండా ఇతర మండలాలకు కూడా విస్తరింప చేస్తున్నారు. అనుపల్లె మోడల్ ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, డోర్నకంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్, లీలావతి, రాజు, పీరయ్య, రాకేష్, బండి రమణారెడ్డి, జి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకే రక్షణ కరువు. సామాన్యులు భూ సమస్యల పరిస్థితి దేవుడు ఎరుగు.....

## - కొంతమంది తాసిల్దార్ల పని తీరుపై ప్రభుత్వం దృష్టి సారించాలి

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.

ఈరోజు చంద్రగిరి ఎమ్మార్వో కి పిర్యాదు చేసిన తుమ్మ ఓంకార,జనసేన పార్టీ నాయకులు తపసి మురళి రెడ్డి చంద్రగిరి, తొండవాడ గ్రామాలలో ప్రభుత్వ కాలువ/నీటి వనరుల భూముల రక్షణలో అధికారుల వైఫల్యం– హైకోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం – తప్పుడు కౌంటర్లు, సరైన వాదనలు సమర్పించకపోవడం వల్ల దిగువ కోర్టుల్లో ఓ .ఎస్. నెం.242/2022, 256/2022, 258/2022 కేసుల్లో ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్ ఉత్తర్వులు– సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్. చంద్రగిరి,తొండవాడ గ్రామాల్లో ప్రభుత్వ కాలువలు, వాగులు మరియు నీటి వనరుల భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలను అడ్డుకోవడంలో సంబంధిత రెవెన్యూ అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని సామాజిక కార్యకర్త తుమ్మ ఓంకార్ ఆరోపించారు. ఈ విషయమై హైకోర్టు. డబ్ల్యు . పి. నెం.15511/2021 లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఆక్రమణలను తొలగించాలని చెప్పినప్పటికీ, అధికారులు ఆ ఆదేశాలను అమలు చేయలేదు. అంతేకాకుండా, తదనంతరం దాఖలైన కేసుల్లో ప్రభుత్వ తరఫున సరైన కౌంటర్లు సమర్పించకపోవడం, కొన్ని సందర్భాల్లో తప్పుడు మరియు తప్పుదారి పట్టించే కౌంటర్లు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. దీని ఫలితంగా, ఆక్రమణ దారులు వరుసగా కొత్త రిట్ పిటిషన్లు దాఖలు చేసి, ప్రభుత్వ తరఫున సరైన వాదనలు



లేకపోవడంతో తాత్కాలిక రక్షణ ఉత్తర్వులు పొందినట్లు వెల్లడించారు. అదే విధంగా, దిగువ కోర్టుల్లో ఓ .ఎస్. నెం.242/2022, 256/2022, 258/2022 కేసుల్లో ప్రభుత్వం తరపున హాజరు కాకపోవడం లేదా రాతపూర్వక వాదనలు దాఖలు చేయకపోవడం వల్ల కోర్టులు ఎక్స్‌పార్టీ ఇంజంక్షన్ ఉత్తర్వులు జారీ చేశాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఈ భూములు "కాలువ/ప్రభుత్వ భూమి"గా స్పష్టంగా ఉన్నప్పటికీ, వాటిని రక్షించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో: హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం, వరుసగా దాఖలైన రిట్ పిటిషన్లలో కౌంటర్లు దాఖలు చేయకపోవడం, కాంటెంప్ట్ కేసులో తప్పుడు కౌంటర్లు దాఖలు చేయడం, దిగువ కోర్టుల్లో రాతపూర్వక వాదనలు సమర్పించకపోవడం, ప్రభుత్వ భూములను రక్షించడంలో విఫలం కావడం వంటి అంశాలు తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయని తెలిపారు. అందువల్ల, సంబంధిత ఎమ్మార్వో . ఆర్డీవో. కలెక్టర్ మరియు ప్రభుత్వ న్యాయవాదుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, అవసరమైతే ఈ కేసును సిఐడి లేదా ఏసీబీ కి అప్పగించాలని కోరారు. అలాగే, దిగువ కోర్టుల్లో వచ్చిన ఎక్స్‌పార్టీ ఉత్తర్వులను సవాలు చేసి రద్దు చేయాలని, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ కేసులపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు మరియు నీటి వనరులను రక్షించడంలో ఈ విధమైన నిర్లక్ష్యం కొనసాగితే, అక్రమ ఆక్రమణలకు ప్రోత్సాహం లభిస్తుందని, ఇది ప్రజా ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు.

# స్విమ్స్ కార్మికుల పోరాటానికి విద్యార్థి సంఘాల మద్దతు

## 40వ రోజుకు చేరుకున్న పోరాటం -- యాజమాన్య నిర్లక్ష్యంపై విద్యార్థుల ఆగ్రహం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

స్విమ్స్ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటం మంగళవారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. 40 రోజులుగా కార్మికులు నిరంతరంగా పోరాటం చేస్తున్నప్పటికీ, స్విమ్స్ యాజమాన్యం కళ్ళుండి చూడనట్టు, చెవులుండి విననట్టు పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం తీవ్రంగా ఖండనీయం. ఈ నేపథ్యంలో నేడు తిరుపతి నగరంలోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు స్విమ్స్ ప్రాంగణం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు చేరుకొని తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవిత్ర, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, యూనివర్సిటీ ఇంచార్జి చిన్న, ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్, జిల్లా అధ్యక్షులు శ్రీధర్, వైఎస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సుందర్ రాజు, గిరిజన జన





సమాజ్ అధ్యక్షులు మహేంద్ర నాయక్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జ్యోతి ప్రకాష్, ఏపీ విద్యార్థి హక్కుల అసోసియేషన్ అధ్యక్షులు ముని తదితరులు మాట్లాడుతూ -- "విద్యార్థి--కార్మిక ఐక్యతే సమాజానికి బలమైన పునాది. మా తల్లిదండ్రులు కష్టపడి మమ్మల్ని చదివిస్తుంటే, ఆ కష్టం విలువ మాకు తెలుసు. అదే విధంగా మీరు ఎండలో, గాలిలో, కష్టాల్లో 40 రోజులుగా పోరాటం చేస్తుంటే యాజమాన్యం స్పందించకపోవడం అన్యాయం మాత్రమే కాదు, అమానుషం" అని విమర్శించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ధరలు అమాంతం పెరిగి సాధారణ జీవనం భారంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం రూ.13,500 వేతనంతో ఒక కార్మికుడు కుటుంబాన్ని ఎలా పోషించగలడు పిల్లల విద్య, ఇల్లు అద్దె, నిత్యావసర ఖర్చులు ఎలా భరించగలడు అనే ప్రశ్నలను విద్యార్థి నాయకులు గట్టిగా లేవనెత్తారు. వెంటనే వేతనాలు పెంచాలని, శానిటేషన్ హోదాను రద్దు చేయాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.స్విమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు విద్యార్థి సంఘాలు పూర్తిస్థాయి మద్దతు ఇస్తాయని, అవసరమైతే నగరవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే బంద్‌కు పిలుపునిస్తూ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు.ఇప్పటికైనా స్విమ్స్ యాజమాన్యం మొండి వైఖరిని విడిచిపెట్టి కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు ఐక్యంగా మరింత ఉధృతమైన పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తాయని హెచ్చరించాయి.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, గోపి, బి. వెంకటేష్, మునేంద్ర, పి. వెంకటేష్, మునికృష్ణ, జైచంద్ర, రాజా, కోటయ్య, రామకృష్ణ, జయమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబాకు అండగా నిలబడదాం : సిపిఎం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

సామ్రాజ్యవాద అమెరికా దేశ ఆంక్షలతో ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కొంటున్న క్యూబాకు ప్రజాస్వామ్యవాదులంతా ఆర్థిక విరాళాలిచ్చి అండగా నిలవాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి సేకరణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జోలి పట్టి ఆర్థిక విరాళాలు సేకరించారు. గంటలో వచ్చిన రూ.6,050 మొత్తాన్ని క్యూబా సంఘీభావ సహాయ నిధికి పంపించారు. మణి మాట్లాడుతూ అమెరికా ఆంక్షల కారణంగా గత



మూడు నెలలుగా నిత్యావసర సరుకులు అందక క్యూబా ప్రజలు అల్లాడిపోతున్నారని వాపోయారు. ముఖ్యంగా చంటి బిడ్డలు పాలు దొరక్క గుక్క పట్టి ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా విపత్తులో ప్రపంచానికి వైద్య సహకారాన్ని అందించిన క్యూబా నేడు ఆపదలో ఉంటే మానవతావాదులు మౌనంగా ఉండటం సరికాదన్నారు. మొన్న వెనుజులా, నిన్న ఇరాక్, నేడు క్యూబా. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రపంచ దేశాల్లోని మానవాళికి అమెరికా ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎండగట్టకుంటే భవిష్యత్తు అంధకారమేనని స్పష్టం చేశారు. క్యూబాకు సాయం చేయదలచినవారు సీపీఐ(ఎం) పీపుల్స్ రిలీఫ్ ఫండ్ కు విరాళాలు పంపాలని కోరారు. పెనగడం గురవయ్య, మూర్తి, రాధమ్మ, వెలివేంద్రం, గురునాథం, ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులు



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ మరియు ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గడం, ఆహారంలో కల్తీలు పెరగడం, మానసిక ఒత్తిడి, వాతావరణ కాలుష్యం, రేడియేషన్ ప్రభావం, చెడు అలవాట్లు వంటి కారణాలతో అనేక రకాల వ్యాధులు పెరుగుతున్నాయని వైద్యులు పేర్కొన్నారు.జబ్బులు వచ్చిన తరువాత చికిత్స కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రతిరోజూ వ్యాయామం, యోగా చేయడం, పోషకాహారం తీసుకోవడం, సేంద్రియ పద్ధతుల్లో ఆహార పదార్థాలు ఉత్పత్తి చేసుకోవడం, చెట్లు నాటడం ద్వారా స్వచ్ఛమైన గాలి పొందడం అవసరమని వివరించారు.అలాగే మద్యపానం, ధూమపానం, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని సూచించారు. మంచి స్నేహితులతో సత్సంబంధాలు కలిగి సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలు ఆరోగ్యకర జీవన విధానాన్ని పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ప్రజల్లో ఆరోగ్యంపై మరింత చైతన్యం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.



# న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే నాధ్యేయం ...

## - ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సత్తు అంకయ్య

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సత్తు అంకయ్య అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆరంభాకం ముని ప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సత్తు అంకయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని తెలిపారు. న్యాయవాద హక్కుల పరిరక్షణ చట్టం కోసం, వెల్ఫేర్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్, డెత్ బెనిఫిట్స్, వాలంటరీ రిటైర్మెంట్ తదితర విషయాలపై విశ్లేషణాత్మకంగా పరిశీలించి తగు చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



న్యాయవాదులు సమైక్యంగా ఉండి సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తనని కలిసేందుకు ఎల్లప్పుడూ మీకు అందుబాటులోనే ఉంటానని తెలిపారు. సమస్యలు ఏమన్నా ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తనను అఖండ విజయంతో గెలిపించిన న్యాయవాదులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం అనంతరం శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆరంభాకం ముని ప్రసాద్, ఉపాధ్యక్షులు కాకి చిన్న అంకయ్య, మునిశేఖర్, దేవి, మీర్జావలి, రాజేష్ రాయల్, సీనియర్ న్యాయవాదులు బీవీ. చలమయ్య, పివి. వెంకటాచలపతి, కన్నలి ప్రభాకర్ రెడ్డి, భక్తవత్సల నాయుడు, లోకనాథ్ రెడ్డి, మాజీ ఏపీపీ వీర రాఘవరెడ్డి, పార్థసారథి, దుష్యంత్ బాబు, మహిళా న్యాయవాదులు భీమేశ్వరి, ప్రజ్ఞ శ్రీ తో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ కురిసింది. ఈ సందర్భంగా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యే కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు కే వి బి పురం లో తెలిపారు.ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సేవలందిస్తున్నారని బడుగు బలహీన వర్గాలు కొనియాడారు.ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుతూ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని సత్యవేడు నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షించారు.



# శ్రీ కనకదుర్గమ్మ ఆలయ దర్శనానికి విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ.

విజయవాడలోని పవిత్ర క్షేత్రం శ్రీ కనక దుర్గ అమ్మవారి దేవాలయం లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి . చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి, , చిత్తూరు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి బీ.డి. లక్ష్మీపతి .ఈ సందర్భంగా నాయకులు అమ్మవారి ఆశీస్సులు అందుకుని రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సమగ్ర అభివృద్ధి, శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ దర్శనం అనంతరం నాయకులు మాట్లాడుతూ,"కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.





నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలని, ప్రతి కుటుంబానికి శాంతి, సౌఖ్యం, సౌభాగ్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు భక్తి, నమ్మకం, సేవా భావంతో ప్రజల మధ్య నిలిచే నాయకత్వమే నిజమైన ప్రజాసేవ అని ఆ మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ . పయనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం దేవుని దయతో మరింత బలపడుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# ఆరోగ్య సూత్రాలు పాటించడం ద్వారా ఆరోగ్యం పెంచుకోండి

## -ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్. డాక్టర్. పద్మజ

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్బంగా " అంబర్ కంపెనీ" లో కార్మికుల కోసం వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

ప్రతిఒక్కరూ తమ దైనందిన కార్యక్రమాల్లో భాగంగా యోగ, మెడిటేషన్ వంటి ఆరోగ్య సూత్రాలు నిత్యం పాటించడం ద్వారా మన ఆరోగ్యం కాపాడుకోవచ్చునని పాటు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ (ఈ. ఎస్. ఐ )శాఖ కడప జాయింట్ డైరెక్టర్, డాక్టర్. పి. పద్మజ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని సత్యవేడు సమీపంలో 'శ్రీ సిటీ' సెజ్ పరిధిలోని "అంబర్ "ఏ. సి.ల తయారీ కంపెనీలో పనిచేసే ఈ. ఎస్. ఐ. లబ్ధిదారులైన కార్మికులకు మంగళవారం సూళ్లూరుపేట ఈ. ఎస్. ఐ. వైద్య శాల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా ఈ. ఎస్. ఐ. సంస్థ కార్మికులకు అందిస్తున్న ప్రయోజనాలను ప్రతిఒక్క కార్మికుడు ఉపయోగించుకోవాలని జె. డి. డాక్టర్. పి. పద్మజ తెలియచేసారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు కె. రామకృష్ణ, పి. లీలాకుమారి, ఎస్. కిషోర్, ఎం.శ్రావణ్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# సరోజమ్మ భౌతిక గాయానికి నివాళులర్పించిన :మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణం 34వ వార్డు బీపీ అగ్రహారంలో నివాసముంటున్న చిట్టుమూరి సరోజమ్మ అకస్మాత్తుగా మృతి చెందడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వారి మృతదేహానికి పూలమాల వేసే నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ఎప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటారని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సున్నపు లక్ష్మీపతి రెడ్డి, ఆర్కాడు శంకర్, వైకాపా పట్టణ యువజన అధ్యక్షుడు మల్లెంబాక ముని కృష్ణారెడ్డి, జయకృష్ణ రెడ్డి, రాజశేఖర్ ఆది, మురళి మరియు తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్ర రాష్ట్రం అవినీతిపాలైంది

## మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్

ప్రజాభూమి,పులివెందుల

చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అవినీతి పాలైందని మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాధాకృష్ణపై ఆయన మండిపడ్డారు. చంద్రబాబు నాయుడుకు బినామీగా ఉంటూ చంద్రబాబు నాయుడు ఆడిస్తున్నట్లు రాధాకృష్ణ ఆడుతున్నార న్నారు. పచ్చ పత్రికలు అన్నీ కలిసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాయి అన్నారు. అమరావతి పైన జరిగే అవినీతిపై నువ్వు ఎందుకు ప్రశ్నించలేక పోతున్నావని ఆయన అన్నారు. వైసీపీ కార్యకర్తల ను నీకు నోటికి వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. వైఎస్ఆర్సిపి మహిళలపై ఆడి పోసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. రాధాకృష్ణ నీవు కూడా నీ కుటుంబం గురించి ఒక్కసారి పత్రికల్లో రాస్తే నీకే తెలుస్తుంది అన్నారు. నువ్వు రాసిన తప్పుడు రాతలకు వైకాపా మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 08 ఏప్రిల్ 2026

# నీటి సంరక్షణకు 'జలధార' ఉద్యమం

- రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల కార్యాచరణ
- కాలువలు, చెరువుల్లో పూడికతీతలు, మరమ్మతులు
- ప్రతి ఎకరాకూ నీరందిస్తాం
- నీటి బొట్టుతో సంపద సృష్టి.. ఇదే చంద్రబాబు లక్ష్యం
- అమరావతిపై విషం కక్కుతున్న జగన్
- ఇది తప్పు అన్నందుకు పెట్రేగిపోతున్న జగన్ బ్యాచ్
- మీడియా సంస్థలు, ప్రజలపై వైసీపీ దాడులు గర్హనీయం
- చూస్తూ ఊరుకునేది లేదు : మంత్రి సవిత హెచ్చరిక
- శ్రీసత్యసాయి జిల్లా చాలకూరులో జలధార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత
- మహిళా రైతు కూలీలతో కలిసి వేరుశనగ పంటను వెలికితీసిన మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,సోమందేపల్లి/శ్రీసత్యసాయి

నీటితోనే సంపద సృష్టించొచ్చాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని, అందుకనే ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీత, మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను ఈ కార్యక్రమంలో చేపట్టనున్నారు. రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలకు రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో కలిసి వంద రోజుల ప్రణాళికలను రూపొందించారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామం సమీపంలోని చెరువులో సోమవారం ఏర్పాటు చేసిన జలధార కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నీటి సంరక్షణకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంరక్షణకు 100 రోజుల పాటు జలధార ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యాచరణ ద్వారా రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలతో ప్రతి ఎకరాకూ సాగునీరందించాలన్నది ప్రధాన ఉద్దేశమన్నారు. వంద రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీతలతో పాటు మరమ్మతులు, ఇంకుడు గుంతలు తవ్వుతామన్నారు. ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచడం, తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే విధానాన్ని (డ్రిప్ ఇరిగేషన్) ప్రోత్సహించడం, చెరువుల్లోని మట్టిని పొలాలకు తరలించడం, పంట కుంటల నిర్మించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నీటి సంరక్షణను ఉద్యమం చేపట్టామని, రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ ఉద్యమం చేపట్టామన్నారు. రాష్ట్రాన్ని కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు.

**పెట్రేగిపోతున్న వైసీపీ బ్యాచ్**

అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదించడం, ఆ వెంటనే రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో జగన్, ఆయన పార్టీ నేతలు సహించలేకపోతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. మావిగన్ అంటూ అమరావతిపై జగన్ మరోసారి విషం కక్కారన్నారు. రాజధానిపై పూటకో మాట, గంటకో మాట ఆడుతుండడంతో ప్రజలు జగన్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారన్నారు. అమరావతిపై కుట్రలు పన్నడం తప్పు అని చెప్పడంతో, వైసీపీ బ్యాచ్ సహించలేకపోతోందన్నారు. మీడియా సంస్థలపైనా, ప్రజలపైనా దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. ప్రజాభీష్టానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందేపోయి, జగన్, ఆయన అనుచరులు చేస్తున్న దౌర్జన్యాలను, దాడులను చూసస్తూ ఊరుకునేది లేదని మంత్రి సవిత హెచ్చరించారు.

**వేరుశెనగ రైతులతో ముచ్చట**

జలధార కార్యక్రమం అనంతరం చెరువు పక్కనే ఉన్న వేరు శనగ పంట భూములను మంత్రి సవిత పరిశీలించారు. ఎంతమేర సాగు చేశారు... పంట దిగుబడి గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకొంటున్నారన్నారు. అన్నదాత సుఖీభవ నిధులతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందజేస్తున్నారన్నారు. రూ.30 వేల కోట్లతో రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని, రాయసీమలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు వెచ్చిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలనపై రైతులు సంతృప్తి వక్తంచేయడంతో మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రగిరిలో స్వచ్ఛ ఆంధ్ర పై సామూహిక చర్చ..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి: కేంద్ర ప్రభుత్వం వారి సాధన సప్త కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి సి వ్యాప్ యూనిట్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఎంపీడీవో మీటింగ్ హాల్ లో సామూహిక చర్చ కార్యక్రమాన్ని స్వర్ణాంధ్ర ఏ 2047 లోని 10 సూత్రాలలో ఒకటైన స్వచ్ఛాంధ్ర పై సామూహిక చర్చను నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత గురించి కులకాశంగా చర్చ జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అమర్నాథ్ రెడ్డి, యంగ్ ప్రొఫెషనల్ నవీన్ కుమార్, ఎంపీడీఓ ఏఓ శేఖర్, డిప్యూటీ ఎంపీడీఓ, విజన్ సిబ్బంది, పంచాయితీ సెక్రటరీలు, మరియు స్వర్ణ గ్రామ సచ్చివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమర ఆసుపత్రిలో ప్రారంభమైన జర్నలిస్ట్ లకు ఉచిత వైద్య శిబిరం





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

జర్నలిస్ట్ లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి చేసుకోవాలి. రేణిగుంట సమీపంలోని అమర హాస్పిటల్ లో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అక్రెడిటేషన్ కలిగిన పాత్రికేయులకు ఈ నెల 07 నుండి 10 వ తేదీ వరకు అమర ఆసుపత్రి, కరకంబాడి వారి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడంలో భాగంగా తొలిరోజైన మంగళవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని డిఐపిఆర్ఓ పి. గురుస్వామి చెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉచిత హెల్త్ క్యాంప్ లో జిల్లాలోని అక్రెడిటెడ్ జర్నలిస్ట్ లు విరివిగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. తొలి రోజు హెల్త్ క్యాంప్ ను డి ఎం అండ్ హెచ్ ఓ డా. వి. బాలకృష్ణ నాయక్ పరిశీలించారు. ఉచిత హెల్త్ క్యాంప్ లో భాగంగా వివిధ రకాల రక్త పరీక్షలు, ఈ సి జి పరీక్షలు నిర్వహించడంతో పాటు గుండె, దంత, ఈ ఎన్ టి, గైనకాలజీ, ఫ్యామిలీ మెడిసిన్ వైద్యుల ద్వారా వైద్య సేవలు అందించారు. ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ను జర్నలిస్ట్ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య పరీక్షలకు హాజరయ్యే వారు ఉదయం 7 గంటలకు ఖాళీ కడుపుతో రావాలని, అలాగే గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్ట్ లను ఏవైనా ఉంటే వాటిని తీసుకురావాలని ఆ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, అమర హాస్పిటల్ సీఈఓ వేణుగోపాల్ సమాచార శాఖ అధికారులు, ఇబ్బంది అమర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం పరిధిలోని నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి రూరల్ మండలంకి సంబందించిన పలువురికి కూటమి ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 24 లక్షల 15 వేల 617 రూపాయలు మంజూరు చేసింది. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని గారు సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లితే....తక్షణమే సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు మంజూరు చేయాలని సీఎం గారు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.వచ్చిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని గారు బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , ఎమ్మెల్యే పులివర్తి నాని కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ( వీబీ- జీ రామ్ జీ) పథకాన్ని సద్వినియోగం చేసుకోండి:ఏపీడి రెడ్డప్ప

### కూలీల సంఖ్య పెంచేందుకు రాత్రి వేళల్లో ప్రజలకు అవగాహన సదస్సులు.



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం.

గ్రామాలలోని ప్రజలు, కార్మికులు ఉపాధి హామీ ( వికషిత్ భారత్ రోజ్ గార్, ఆజివికా హామీ మిషన్( గ్రామీణ్ ) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి ఏపిడి రెడ్డప్ప కోరారు. మంగళవారం రాత్రి అనుపల్లె గ్రామంలో ప్రజలకు ఉపాధి హామీ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు పనులు కల్పిస్తాం..... వలసలు వెళ్లకుండా నివారిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 1 నుండి ఉపాధి హామీ పథకంలో ఒక్కో కుటుంబానికి పని దినాలను 100 నుండి 125 రోజులకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు. కొత్త నీటి కుంటల నిర్మాణం, కాల్వలు పూడికతీయుట, పండ్ల తోటలో పెంపకాలు, గుట్ట ప్రాంతాలలో ట్రెంచ్లు ఏర్పాటు చేయు పనులు చేసుకోవచ్చన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం వీబీ- జీ రామ్ జీ కొత్త పేరు పెట్టిందన్నారు. కూలీలకు వేసవిలో కూలి రేట్లు కూడా అదనంగా ఉంటాయన్నారు. ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు చోటు లేకుండా ముఖ ఆధారిత హాజరును ఆన్లైన్ ద్వారా వేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పనులకు చేసిన కూలీలకు వారి ఖాతాల్లోకి వేతనం జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, సాంకేతిక సహాయకులు గోపి, క్షేత్ర సహాయకులు కే నరసింహారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హీట్ వేవ్స్ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

- వేసవి దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి.
- జిల్లాలో మరమ్మత్తులకు గురైన బోర్లు, చేతి పంపులు వినియోగంలోకి తీసుకుని రావాలి
- జనాభా లెక్కలు (సెన్సస్), పి 3 కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి,జిల్లాలో వేసవి దృష్ట్యా త్రాగు నీటి ఎద్దడికి, హీట్ వేవ్స్ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, మండల, మున్సిపల్ కమిషనర్లు, తదితర అధికారులతో వర్చువల్ గా జిల్లాలో పెరుగుతున్న ఉ ష్ణోగ్రతలు, హీట్ వేవ్స్ పరిస్థితుల దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్, జనాభా లెక్కలు (సెన్సస్), పీ--3 కార్యక్రమం, సోషల్ ఫారెస్ట్ (హరిత ఆంధ్రప్రదేశ్) అమలుపై జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...హీట్ వేవ్స్ కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా బోర్లు, పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా సరఫరాను నిరంతరం కొనసాగించాలని సూచించారు. జిల్లాలో రిపేర్ అయిన చేతి పంపులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకొని వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వడ దెబ్బ కేసులను ఎదుర్కొనేందుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సిద్ధంగా ఉండాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలు అత్యవసమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. జనాభా లెక్కల ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని, ప్రతి ఇంటి వివరాలను సక్రమంగా సేకరించి, డేటా నమోదు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ ప్రణాళికలకు ఇది ఆధారంగా ఉండే కీలక సమాచారం కాబట్టి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పీ--3 కార్యక్రమం కింద గ్రామీణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, జీవనోపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సోషల్ ఫారెస్ట్ వారు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు, రోడ్ల పక్కన, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి మొక్క బతికి పెరిగేలా నీటిపారుదల, కంచెలు, పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో అధికారులు పర్యవేక్షణ పెంచి, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం ప్రజల సంక్షేమం కోసం కాబట్టి, అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్)లిను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించడం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక వివరాలను పూర్తిగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి మాత్రమే చేరేలా చూడాలని సూచించారు. డేటా ఎంట్రీలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి శాఖకు నిర్దేశించిన కే పి ఎల్ ఎస్ ను కచ్చితంగా పాటిస్తూ, లక్ష్యాలను సమయానికి సాధించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా, సేవల నాణ్యతను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ తమకు సంబంధించిన సూచికలపై నెలవారీ ప్రగతిని సమీక్షించుకోవడంతో పాటు, లోపాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి వంటి కీలక రంగాల్లో పనితీరు మెరుగుపరచడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.అలాగే, సచివాలయ స్థాయిలో సేవల అందజేతలో ఆలస్యం లేకుండా చూడాలని, ప్రజలకు అందే సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్. భరత్ నాయక్, సోషల్ ఫారెస్ట్. అధికారి పవన్ కుమార్, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, ద్వామా పిడి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, సీపీవో రాజశేఖర్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, డిఎంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, డి ఎస్ ఓ రాజు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేవీబీ పురం లో ఘనంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం 75 వ జన్మదిన వేడుకలు

### పాత ఆదిమూలాని చూడొద్దు కొత్త అధిమూలానే చూడండి - రిజర్వుడు కాన్స్టిట్యూషన్ లో...మీ పెత్తనం ఏంటి సార్





ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతి జిల్లా కేవీబి పురం మండలంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం 75వ జన్మదినాని పురస్కరించుకుని ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ముందుగా క్రేన్ తో గజమాలను ఎమ్మెల్యేకి సమర్పించారు అనంతరం సాయిబాబా గుడి నందు అతనికి పూజలు నిర్వహించారు అక్కడి నుండి బాణసంచాలతో మేళతాళాలతో ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని పార్టీ కార్యకర్తలు నాయకులు అధికారులు ఎమ్మెల్యే ఆదిమూలానికి బారీ కేక్ కట్ చేసి సాలువలు కప్పి పుష్పగుచాలు అందించారు అనంతరం ఎమ్మెల్యే ఆది మూలం మాట్లాడుతూ నా పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఎంతో కష్టపడి ఎంతో ఒడిదుడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నాను ఎంతోమంది నన్ను ముంచేయాలనీ చూశారు ఆ దేవుడు ప్రజలు నాకు అండగా ఉన్నారని తెలిపారు ఒక ఎస్సీ కాన్స్టిట్యూషన్లో రెడ్డి పరిపాలన జరగకూడదని టిడిపిలో చేరాను చంద్రబాబు నాయుడు నన్ను ఆదరించి నాకు ఎమ్మెల్యే సీటు ఇచ్చారు నన్ను ఒడగొట్టాలని కొందరు ఇదే పార్టీ వ్యక్తులు శ్రయశక్తుల కృషిచేశారు కానీ న్యాయమే గెలిచింది, అది కుదరక ఎన్నో నా మీద చాడీలు చెప్పి ,పన్నగాలపన్నీ అణిచివేయాలని చూశారు కానీ జరగలేదు కాబట్టి నేను నిలదొకుకున్నాను అని నేను ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదనీ ఎందుకంటే నేను గ్రావెల్ ,ఇసుక, కంకర , కాంట్రాక్టు పనులు చేయలేదు నడపలేదు కాబట్టి అనంతరం ఆయన సవాలు విసురుతూ నన్ను పాత ఆదిమూలనీ మీరు చూడొద్దు,కొత్త ఆదిములానే చూడండని ఎందుకంటె నేను ఒక శాసనసభ్యుడిని కాబట్టి నేను అందరికీ మాదిరిగా ఉండాలని నేను అనుకుంటున్నాను అంతే తప్ప చేతకాని వాడినని అనుకోవద్దు అని హెచ్చరించారు అనంతరం పుట్టినరోజు సందర్భంగా వచ్చిన కార్యకర్తలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి తలారి అయ్యప్ప, వగతూరు రమేష్ ,రాయపెడు మణి , సర్పంచ్ బాలాజీ, చంగా రెడ్డి ,ప్రవీణ్ కుమార్ ,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
బుధవారం 08 ఏప్రిల్ 2026

# 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం

- సుప్రీం తీర్పుపై మంద కృష్ణ మాట్లాడింది సమంజసమే
- బ్రాహ్మణ సంఘాలవి కుల దురహంకార వ్యాఖ్యలు
- బ్రాహ్మణ సంఘాల వ్యాఖ్యలపై నిప్పులు చెరిగిన బాస్ అధినేత పీటీయం శివప్రసాద్




మదనపల్లె, ప్రజాభూమి :-

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, ఆర్టికల్ 14, 15లు ప్రసాదించిన మత స్వేచ్ఛను, సమానత్వపు హక్కును కాలరాసిన, 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధమైనదని భారతీయ అంబేద్కర్ సేన (బాస్) అధినేత పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులోని మూడో పేరాలో పేర్కొన్న విధంగా, క్రైస్తవ – ఇస్లాం మతాల్లోకి మారిన షెడ్యూల్డ్ కులాల వారికి, ఎస్సీ, ఎస్టీ (పి.ఒ.ఎ) యాక్ట్ వర్తించదంటూ ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై నిరసన వ్యక్తం చేస్తూ, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ చేసిన వ్యాఖ్యలు సమంజసమైనవేనని, మంద కృష్ణమాదిగ వ్యాఖ్యలపై బ్రాహ్మణ సంఘాల నేతలు కుల దురహంకారంతో మండిపడ్డారే తప్ప, వారు అవగాహనతో మాట్లాడలేదని చెప్పారు. మంద కృష్ణమాదిగపై అవాకులు పేలితే వారికి తగిన బుద్ధి చెబుతామని బ్రాహ్మణ సంఘాల నేతలను ఆయన హెచ్చరించారు. దేవుళ్ళకు మంచి భక్తులుగా ఉండడానికి పనికొచ్చే, ఎస్సీ, ఎస్టీ, బీసీలు పూజారులుగా ఉండటానికి పనికిరారా? ఐఎఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత స్థానాలకు పోటీపడి అర్హత సాధిస్తున్న బ్రహ్మనేతరులు, అర్చకత్వానికి అర్హత సాధించలేరా? అర్చకత్వం బ్రాహ్మణులకు పేటెంటా? దళితుల్లో కొందరు మతం మారడానికి కుల వ్యవస్థ కారణం కాదా? హిందూ మతం ప్రపంచ వ్యాప్తంగా విస్తరించక పోవడానికి లోపం ఎక్కడుంది? క్రైస్తవంలోకి మారిన బహ్మణ, రెడ్డి, కమ్మ, కాపు, బీసీ, ఎస్టీ కులాల వాళ్లకు అదే కులం వర్తిస్తున్నప్పుడు, ఎస్సీలకు మాత్రమే వారి కులం ఎందుకు వర్తించదు? కుల వ్యవస్థను రద్దు చేసి హిందూ మతాన్ని సంస్కరించకపోతే రాబోయే వందేళ్ళల్లో ఇప్పుడున్నంత భారత దేశమైనా ఉంటుందన్న గ్యారంటీ ఉందా? అంటూ మంద కృష్ణమాదిగ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం చేతకాక, విలేకర్ల సమావేశంలో కల్లుతాగిన కోతుల్లా బ్రాహ్మణ సంఘాల నేతలు ప్రవర్తించారని చెప్పారు. బ్రాహ్మణ నేతలు కుల దురహంకారంతో శ్రీకృష్ణుడు బ్రాహ్మణుల కాళ్ళు కడిగి ఆ నీళ్లు తలపై చల్లుకున్నాడని చెప్పి, శ్రీకృష్ణుడిపైనే అనుచిత వ్యాఖ్యలు చేసి, కోట్లాది మంది భక్తుల మనోభావాలు గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాముణ్ణి యుద్ధంలో గెలిపించిన వానరలు ఆదివాసీలని, యుద్ధాన్ని నడిపించిన జాంభవంతుడు దళితుడని, రామాయణాన్ని రాసిన వాల్మీకి బోయవాడని, చాకలి మాట వల్లే రాముడు సీతను అడవులకు పంపాడని, శంభూకుడు సూద్రుడు కాబట్టే తపస్సు చేయడం నేరంగా భావించి శిరచ్ఛేదనం చేశారని స్పష్టంగా ఉన్నా, రామాయణ కాలంలో కులాలు ఎక్కడున్నాయంటూ బ్రాహ్మణ నేతలు బుకాయించారని దుయ్యాబట్టారు. రిజర్వేషన్లను – ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టాన్ని రద్దు చేయాలని చెబుతూనే, బ్రాహ్మణులకు రిజర్వేషన్లు – రక్షణ చట్టం కావాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అర్చకత్వం బ్రాహ్మణులకు పేటెంట్ గా చేయాలని, గ్రామదేవతల ఆలయాల్లో అర్చకులుగా ఉన్న బ్రహ్మణేతరులను తొలగించాలని డిమాండ్ చేయడంతో బ్రహ్మణేతరులపై వారి అక్కసు పరాకాష్టకు చేరిందన్నారు. హిందూ మతంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్న బాధితులు దళితులని, వారిపై జరిగే అమానుషాలను, అకృత్యాలను ఏనాడూ ఖండించని, కనికరం చూపని ఆధిపత్య కులాల దాష్టికం వల్లే దళితులు క్రైస్తవంలోకి మారుతున్నారని, క్రైస్తవంలోకి వెళ్లినా, వాళ్లపై వివక్ష, వేధింపులు తొలగిపోలేదని, క్రైస్తవంలో కుల వివక్ష ఉన్నంతకాలం వారిని ఎస్సీ హోదాలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. 1956లో దళిత సిక్కులు, 1990లో దళిత బౌద్ధులు ఎస్సీ హోదా సాధించుకున్నట్లుగా, దళిత క్రైస్తవులు కూడా ఎస్సీ హోదా సాధించుకోడానికి దేశవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బాస్ నాయకులు నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, గంపల రమణ, దేగాని రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, వై. గంగాధర్, బి. నరసింహులు, వై. చిన్నా, మనోహర్ రెడ్డి, డి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ పై చంద్రబాబుకు ఎందుకంత కక్ష?

- పుట్టి, పెరిగి, గెలిపించిన సీమకే ద్రోహం చేస్తున్నారు - తెలంగాణ కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు
- రాయలసీమ లిఫ్ట్ కోసం పాదయాత్రకు మేం సిద్ధం - :చిత్తూరు జిల్లా వైఎస్సార్సీపీ నాయకుల స్పష్టీకరణ
- తిరుపతిలో నిర్వహించిన 'రాయలసీమ ఎత్తిపోతల పథకం--చంద్రబాబు మోసం' సమావేశంలో మాట్లాడిన వైఎస్సార్సీపీ చిత్తూరు జిల్లా నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:

సమావేశంలో వైయస్సార్ సీపీ నాయకులు ఎవరెవరు ఏం మాట్లాడారంటే..:

రాయలసీమకు చంద్రబాబు అడుగడుగునా ద్రోహం. :భూమన కరుణాకర్ రెడ్డి. వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి. మాజీ ఎమ్మెల్యే -- మహానుభావుడు రాజశేఖర్రెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్ధ్యం 44 వేల క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయం తీసుకుని అమలు చేశాక, అది కూడా సరిపోదని, 85 వేల క్యూసెక్కులకు పెంచాలన్న చారిత్రక నిర్ణయం జగన్గారు తీసుకున్నారు. ఈ హెడ్ రెగ్యులేటర్కు నీటి సరఫరా కోసం రూ.4 వేల కోట్లతో రాయలసీమ లిఫ్ట్కు శ్రీకారం చుట్టారు. దీని కోసం దాదాపు రూ.800 కోట్లు ఖర్చు కూడా చేశారు. వైయస్సార్ తెచ్చిన జలయజ్ఞాన్ని ఆ తర్వాత సీఎం అయిన చంద్రబాబు సమూలంగా నాశనం చేశాడు. వ్యవసాయం దండుగ అన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు. రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలని నిర్ణయిస్తే, ఆ కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు. ఇప్పుడు రాష్ట్రంలో నదుల సంధానం తన జీవితాశయం అంటున్నాడు. చంద్రబాబుకు ఇలాంటి జీవితాశయాలు రెండు కోట్లు ఉంటాయి. కనబడిన ప్రతీదీ జీవితాశయం అని చెప్పుకుంటూ ఏదీ నెరవేర్చకపోవడమే ఆయన నైజం.తెలంగాణ ముఖ్యమంత్రితో చెప్పి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపిన వ్యక్తి కూడా చంద్రబాబే. చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులో 300పైగా చెరువుల పూడికలు తీయడం లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే గాలేరు--నగరి కింద 1.07 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి. చంద్రబాబు సొంత జిల్లాలో సాగునీటి పథకాలు కూడా పట్టించుకోకపోవడం వల్లే వైఎస్సార్సీపీ పోరాటాలు చేస్తోంది. చిత్తూరు జిల్లాలో 8 వేల చెరువులు నీళ్లు లేక అల్లాడుతున్నాయంటే వ్యవసాయం మీద పరిజ్ఞానం లేని చంద్రబాబే కారణం.రాయలసీమ లిఫ్ట్ కోసం ఈ ప్రభుత్వం మీద జగనన్న సైనికులుగా పోరాడేందుకు అందరూ సిద్దంగా ఉండాలి. ఇందుకు త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తాం.

రాయలసీమ లిఫ్ట్ పూర్తి కాకపోతే సీమ ఎడారే :సాకే శైలజానాథ్. మాజీ మంత్రి.

-- రాబోయే రోజుల్లో రాయలసీమ ప్రాంతానికి పెద్ద కష్టం రాబోతోంది. రాయలసీమతో పాటు ఆంధ్రప్రదేశ్ మొత్తానికి నీటి కష్టాలు రాబోతున్నాయి. కృష్ణానది నీళ్లు రాకపోతే రాయలసీమ జిల్లాలకు తాగునీరు కూడా దొరకని పరిస్థితి. కృష్ణా నది మీద ఆధారపడిన ప్రాజెక్టులన్నీ ఎండిపోయే కాలం దగ్గర్లోనే ఉంది. దీనికి కారణం చంద్రబాబు పాలన. ఆయనతో పాటు కర్నాటక నీటి యాజమాన్యం కూడా రాయలసీమకు కష్టాలు తెచ్చిపెట్టబోతోంది. చంద్రబాబు ఎప్పుడూ వ్యవసాయం మీద ప్రేమగా లేదు. పంటలు రోడ్ల మీద పారేసిన రైతుల మీద కూడా చంద్రబాబుకు ఏమాత్రం జాలి లేదు. రాయలసీమ ప్రజల ప్రాణాలు కాపాడే ఓ ఇన్సూరెన్స్ పథకంలా జగన్ గారు రాయలసీమ లిఫ్ట్ కు శ్రీకారం చుట్టారు. ఈ మహా కార్యాన్ని చంద్రబాబు ఆపేశారు.

చంద్రబాబుకు నీళ్లన్నా, రైతన్నా, పంట అన్నా ఇష్టం ఉండదు కాబట్టి ఆపేసినట్లుంది. తాను రహస్యంగా కలిసి మాట్లాడితే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఆపేశాడని రేవంత్ రెడ్డి అసెంబ్లీలోనే ప్రకటించారు. గతంలో 10 వేల క్యూసెక్యులతో ఉన్న పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ సామర్ధ్యన్ని 40 వేల క్యూసెక్కులకు పెంచారు. కానీ ఇప్పుడు ఆ 40 వేల క్యూసెక్కులు కూడా రాని పరిస్థితి నెలకొంది. 840 టీఎంసీల కంటే తక్కువ నీరు శ్రీశైలం ప్రాజెక్టులో ఉంటే పోతిరెడ్డి పాడు నుంచి చుక్క నీరు కూడా కిందకు రాదు. అదే జరిగితే పోతిరెడ్డిపాడు, తెలుగుగంగ, సోమశిల వంటి ప్రాజెక్టులు నీళ్ల లేక అలమటిస్తాయి. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పాడని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ లిఫ్ట్ ఆపేయడం దారుణం. గతంలో బాబు హయాంలో రిజర్వాయర్ గా ఉన్న ఆల్మట్టి డ్యామ్ గా మారిపోయింది. దాన్ని ఇంకా పెంచేందుకు కర్నాటక ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రానికి చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం.

రాయలసీమ లిఫ్ట్ కోసం పాదయాత్రకు సిద్ధం. :ఆర్కే రోజా. మాజీ మంత్రి.

-- 800 అడుగుల వద్ద నీటిని వాడుకునే ఓ గొప్ప సాగునీటి పథకాన్ని జగనన్న తీసుకొస్తే దాన్ని ఆపేసిన కూటమి ప్రభుత్వాన్ని అదే 800 అడుగుల లోతున పాతిపెట్టేందుకు రాయలసీమ వాసులు సిద్దంగా ఉన్నారు. రాయలసీమకు ద్రోహం చేస్తే, ఇక్కడి ప్రజలు తిరగబడితే ఎలా ఉంటుందో చూపించేందుకే మేం ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్రంలో రైతుల కోసం, రాయలసీమ పొలాల్లో కృష్ణా జలాలు పరవళ్లు తొక్కేలా చేశారు. తండ్రీ ఒక అడుగు వేస్తే, ఆయన కుమారుడు జగనన్న రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును ప్రారంభించి దాదాపు 70 --80 శాతం పనులు పూర్తి చేశారు. ఇదే రాయలసీమలో పుట్టి, ఇక్కడి గాలి పీల్చి, తిండి తిని, ఇక్కడి ఓట్లతో గెలిచి నాలుగుసార్లు సీఎం అయి ఈ ప్రాజెక్టుకు ద్రోహం చేస్తున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సీమ బిడ్డలు సిద్ధంగా ఉన్నారు. రాయలసీమ వాసులంతా చంద్రబాబు ద్రోహాన్ని గుర్తు పెట్టుకుని బుద్ధి చెప్పాలని కోరుతున్నాం. పిల్లనిచ్చిన మామకైనా, జన్మనిచ్చిన రాయలసీమకైనా వెన్నుపోటు పొడుస్తాడు చంద్రబాబు.

ఇది ప్రారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా ముందుకెళ్తుంది. ఇది అంతిమ దశకు వచ్చేలోపు రాయలసీమ లిఫ్ట్ కట్టేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు రాకపోతే, వాళ్లను కూకటి వేళ్లతో పెకిలించేందుకు రాయలసీమ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. విజన్ ఉందీ విస్తరాకుల కట్ట ఉందని చెప్పుకునే చంద్రబాబు.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నిస్తున్నాం. రాయలసీమ లిఫ్ట్కు రూ.2 వేల కోట్లు ఇస్తే పూర్తవుతుంది. కానీ అది ఇవ్వకుండా రూ.2 లక్షల కోట్లు పెట్టి అమరావతి కడతానని సిగ్గులేకుండా చెప్పుకుంటున్నారు.

రాయలసీమ లిఫ్ట్ తోనే రత్నాల సీమ సాధ్యం. :నారాయణస్వామి, మాజీ మంత్రి

-- రాజశేఖర్ రెడ్డి రాక ముందు చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత కరెంటు ఇస్తామంటే, తీగలమీద బట్టలు ఆరేసుకోవాలని చెప్పేవాడు. కానీ రాజశేఖర్ రెడ్డి ప్రాజెక్టుల్ని దేవాలయాలుగా భావించాడు. అందుకే రైతుగా పుట్టిన రాజశేఖర్ రెడ్డి ఏడు గంటల నుంచి 9 గంటలకు పెంచి ఉచిత విద్యుత్ ఇచ్చాడు. రైతుల అప్పులు తీర్చి చరిత్ర సృష్టించిన రాజశేఖర్ రెడ్డిని దేశమంతా గుర్తించింది. అందుకే ప్రతీ ఒక్కరి గుండెల్లో రాజశేఖర్ రెడ్డి శాశ్వతంగా నిలిచిపోయాడు. ఆ తర్వాత జగనన్న రైతుల గురించి ఎంతో ఆరాటంగా పనిచేశారు. రైతులు అంటేనే గిట్టని చంద్రబాబు ప్రాజెక్టులు కట్టకుండా నదుల్ని ఎడారులుగా మార్చాడు. జలయజ్ఞం తెచ్చిన వైఎస్సార్ కడుపున పుట్టిన జగన్మోహన్ రెడ్డి తన తండ్రి బాటలోనే ప్రాజెక్టుల్ని కట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి చంద్రబాబు ఎలా నాశనం చేశాడో అందరూ చూశారు. కాబట్టి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిందే. రాయలసీమను తిరిగి రత్నాలసీమగా మార్చాలంటే జగనన్న పిలుపు ప్రకారం రాయలసీమ లిఫ్ట్ కోసం పోరాటాలు చేద్దాం.

రాయలసీమ లిఫ్ట్ కోసం త్వరలో కార్యాచరణ :బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

-- రాయలసీమ లిఫ్ట్ ను తిరిగి ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పాదయాత్ర చేపట్టాలని వైఎస్సార్సీపీ నేతలు కోరుకుంటున్నారు. ఇందుకోసం ఓ కమిటీగా ఏర్పడి కార్యాచరణ తీసుకుందాం. రోజా గారు చెప్పినట్లు రాయలసీమ లిఫ్ట్ కోసం పాదయాత్ర చేపడితే బాగుంటుందని కోరుకుంటున్నాను. పోతిరెడ్డిపాడు నుంచి తిరుపతి లేదా తిరుపతి నుంచి పోతిరెడ్డిపాడుకు పాదయాత్ర చేపట్టాలా అన్నది జగన్ వారి వద్ద కూర్చుని మాట్లాడుకుని ఖరారు చేస్తాం. రాయలసీమను కాదని గతంలో తెలుగు గంగకు నీళ్లు ఇచ్చాం. దీనిపై వేం అధికారంలో ఉండగా నేను పాదయాత్ర కూడా చేశాను. ఎన్టీఆర్ సినిమా వాళ్ల కోసం తెలుగు గంగ పేరుతో నీళ్లు త్యాగం చేశారు. ఇప్పుడు చంద్రబాబు రాయలసీమకు గుక్కెడు నీళ్లు ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నాడు. రాయలసీమ లిఫ్ట్ కు మొన్న పార్లమెంట్లో మాట్లాడిన రేణుకా చౌదరి పేరు పెట్టయినా చంద్రబాబు పూర్తి చేయాలి. జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు వందేళు ముందుంటాయి. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా జగనన్న చేపట్టిన రాయలసీమ లిఫ్ట్ను పూర్తి చేయాల"నివైసీపీ నాయకులు అంటున్నారు

# లక్కిరెడ్డిపల్లి సిహెచ్ సి సూపరిండెంట్ పదోన్నతి పైబదిలీ

**అనతి కాలంలో ప్రజల అభిమానాలు చూడగొన్న డాక్టర్ విష్ణు శివప్రసాద్**
**డాక్టర్ విష్ణు శివప్రసాద్ సారథ్యంలో సిహెచ్ కేంద్రంలో ఎక్కువ ప్రసవాలు**

ప్రజాభూమి అన్నమయ్య బ్యూరో

లక్కిరెడ్డిపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ విష్ణు శివ ప్రసాద్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ నుండి సివిల్ సర్జన్ గా పదోన్నతి బదిలీపై పుంగనూరు 100 పడకల ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు డాక్టర్ విష్ణు శివప్రసాద్ తక్కువ కాలంలోనే లక్కిరెడ్డిపల్లి మండల ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషి చేశారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపికతో వింటూ వైద్యం చేసేవాడని ప్రజలు మెచ్చుకునే వారు ఆయన లక్కిరెడ్డిపల్లి ఆరోగ్య కేంద్రానికి వచ్చిన తర్వాత ఓపి దాదాపు 350 మంది పైగా రోగులు ప్రతిరోజు వచ్చేవారు ఆరోగ్య కేంద్రంలోని ప్రసవలు ఆపరేషన్లు జరిగాయి అని ప్రజలు మెచ్చుకునేవారు నైట్ డ్యూటీలు డాక్టర్లు చేత తప్పకుండా చేయించేవాడని ఏ టైం లో హాస్పిటల్ కి వెళ్ళిన డాక్టర్లు వైద్యం చేసే వారిన రోగులు అంటారు . ఇక్కడ పనిచేసిన మరొక డాక్టర్ భరత్ రిమ్స్ మెడికల్ కాలేజీకి బదిలీపై వెళ్లారు డాక్టర్ భరత్ లక్కిరెడ్డిపల్లి నివాసి కావడం రాత్రి వేళలో రోగులకు తన డ్యూటీ కాకపోయినా రోగులకు వైద్యం చేసేవాడు రోగుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో డా కీర్తి రెడ్డి, డా సులోచ, డా యన్, డా, శివ ప్రసాద్, డా సింధుజా తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు క్యూబా కు అండగా రేణిగుంట సిపిఎం విరాళాలు సేకరణ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

క్యూబా కు అండగా రేణిగుంట పట్టణంలో సిపిఎం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ మంగళ వారం చేపట్టారు. సోషలిస్టు దేశమైన క్యూబాకు సంఘీభావ నిధి పంపించి అండగా నిలబడదాం అని క్యూబా కు అండగా రేణిగుంట వినాయక నగర్ పరిధిలో ఇంటింటికి తిరిగి కరపత్రం ఇచ్చి విరాళాలు సేకరించారు,సిపిఎం పార్టీ రేణిగుంట కార్యదర్శి కె. ఈశ్వరమ్మ నాయకత్వంలో హరినాథ్, మునిస్వామి కలసిహుండీ పట్టుకొని ఒక గంట సేపు తిరిగితే 1,607రూ. ప్రజల నుండి విరాళాలు వచ్చిందని పత్రికా ప్రకటన ద్వారా పార్టీ కార్యదర్శి కె. ఈశ్వరమ్మ తెలిపారు. రేపు కూడా విరాళాలు సేకరణ చేసి క్యూబా సంఘీభావం నిధి రేణిగుంట సిపిఎం పార్టీ ద్వారా పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ అమెరికా నుంచి తీవ్రమైన ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కొంటున్న క్యూబాకు విరాళాలిచ్చి, సంఘీభావం ప్రకటించి, అండగా నిలబడాలని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ ప్రజలకు పిలుపునిచ్చిందనీ తెలిపారు. కేవలం కోటి జనాభా కలిగిన చిన్న దేశం క్యూబా తనకు లొంగడం లేదని కక్షగట్టి ఆరు దశాబ్దాలుగా కత్తులు దూస్తోంది అమెరికా, ఇరాన్ తర్వాత క్యూబాపైనే దాడి అని బెదిరిస్తోంది. అమెరికా ప్రభుత్వం క్యూబా విప్లవయోధుడు ఫైడల్ కాస్ట్రోను చంపడానికి 638 సార్లు కుట్ర చేసి విఫలమైంది. బొలీవియాలో చేగువేరా,చిలీలో అలెండీ, ఇరాక్లో సద్దాం హుస్సేన్, లిబియాలో గడాఫీలను చంపింది. ఒక దేశం కష్టాల్లో ఉంటే ఆదుకోవడం మన బాధ్యత అన్నారు.అమెరికా వల్ల కష్టాల్లో ఉన్న క్యూబా కోసం మనం నిలబడితే మానవత్వం నిలబడుతుంది.



# జలాధార - జలహారతి కార్యక్రమం విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



ప్రజాభూమి :-

జలధార–జలహారతి కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు పటిష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్ ఎం హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టుహాలులో జిల్లా కలెక్టర్ డ్వామా, ఇరిగేషన్, డ్రైన్స్, ఫారెస్ట్, గ్రౌండ్ వాటర్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జలధార–జలహారతి కార్యక్రమ ప్రణాళిక పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జిల్లాలో భూగర్భ, ఉపరితల జలవనరులను పెంపొందించి, గరిష్ఠ స్థాయిలో సద్వినియోగం చేసుకునేందు అవసరమైన పనులను గుర్తించి వంద రోజుల కార్యాచరణలో పొందుపరచాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మెట్ట ప్రాంత మండలాల్లో జల సంరక్షణ పనులకు, డెల్టా మండలాల్లో వీడ్ క్లియరెన్స్, డిసిల్టింగ్, ముంపు నివారణ తదితర పనులకు ప్రణాళికలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జిల్లాలో పనిచేయని బోర్ వెల్స్ అన్నిటి పునరుద్ధరణ చేపట్టాలని, మైనర్ ఇరిగేషన్ చెరువుల స్టోరేజి సామర్థ్యాన్ని పెంచే పనులు ప్రతిపాదించాలని ఆదేశించారు. జలధార–జలహారతి కార్యక్రమం క్రింద పంచాయితీ, మండల స్థాయిల్లో సూక్ష్మ ప్రణాళికలు రూపొందించి వాటన్నిటిని జిల్లా ప్రణాళికలో సమన్వయం చేయాలని సూచించారు. కార్యక్రమం అమలులో ఎంపిడిఓలు, డ్వామా ఏపిఓలు, మండల ఇజనీరులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు క్రియాశీలంగా పనిచేసేలా అవగాహన, శిక్షణ కల్పించాలని, ఇందుకు బుధవారం వారందరికి కార్యక్రమ అంశాలపై వర్క్ షాప్ నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డ్వామా పిడి ఎస్. మధుసూధన్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, జడ్ పి సి ఈ ఓ వివివి ఎస్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో శక్తి ఆరాధన

## బుధవారం నుండి కనకదుర్గమ్మ జాతర వైభవం



ప్రజాభూమి,అన్నవరం:

కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి క్షేత్రంలో శ్రీ సత్యదేవుని ఉపాలయమైన, కొండ దిగువన వెలసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం (08-04-2026) నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 8వ తేదీ నుండి 17వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జాతర ప్రారంభ రోజైన రేపు (ఏప్రిల్ 8) ఉదయం 8-00 గంటలకు రత్నగిరిపై ఉన్న ప్రధాన ఆలయం నుండి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి "సారె" తీసుకువెళ్లే కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. మంగళవాయిద్యాల నడుమ చీర, పసుపు, కుంకుమ, పూలు మరియు ఇతర మంగళ ద్రవ్యాలను అధికారులు, అర్చకులు ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పిస్తారు. ఈ జాతర మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని దేవస్థానం వర్గాలు కోరుతున్నాయి.

# పగిడేలా యమున కు డాక్టరేట్ ప్రధానం




ప్రజాభూమి,పులివెందుల

జె ఎన్ టీ యూ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సహాయ అధ్యాపకురాలు పగిడేల యమున జె ఎన్ టి యూ అనంతపురం విశ్వావిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి. విష్ణు వర్ధన్ తెలిపారు. పగిడేల యమున జెఎన్ టీ యూ అనంతపురం విశ్వ విద్యాలయంలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం లో డాక్టర్ ఎన్. విశాలి మార్గదర్శకం లో పెర్ఫార్మన్స్ ఎంహాన్స్మెంట్ ఇన్ హైబ్రిడ్ ఏసీ /డీసీ మైక్రోగ్రిడ్ విత్ ఈ ఎస్ ఎస్ యూసింగ్ ఏఎన్ ఎన్ కంట్రోలర్ అనే అంశం పై పరిశోధన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు అభినందనలు తెలిపారు.

# స్వచ్ఛరథంతో శుభ్రతకు ప్రాధాన్యం



ప్రజాభూమి,
హిందూపురం టౌన్

స్వచ్ఛరథం పర్యటనతో గ్రామాల్లో శుభ్రతకు ప్రాధాన్యం లభిస్తుందని డిప్యూటి ఎంపిడిఓ శివ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం రూరల్ మండలం మణేసముద్రంలో ప్రత్యేక అధికారి, ఎంఈఓ గంగప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని మార్కెట్ యార్డు చైర్మన్ అశ్వర్ధరెడ్డితో కలిసి డిప్యూటి ఎంపిడిఓ శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథం గామంలో పర్యటిస్తూ ప్రజల నుంచి వ్యర్ధ వస్తువులను సేకరించి, వాటికి బదులుగా వారికి పనికి వచ్చే వస్తువులను అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పనికి రాని వస్తువు ఏదీ ఉండదన్నారు. ఆలోచనతో ఉపయోగిస్తే ప్రతి వస్తువును సద్వినియోగం చేసుకోచ్చన్నారు. అందుకోసమే స్వచ్ఛరథం ఏర్పాటు చేసి ప్రజల నుంచి వారికి పనికి రాని వస్తువులను సేకరించి, వాటికి బదులుగా ఉపయోగపడే వస్తువులను అందిచే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దీనిని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పద్మ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

బుధవారం, ఏప్రిల్ 08, 2026



# గుర్రపు డెక్క ఉత్పత్తులకు భలే గిరాకీ

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**
**రూ. 20 లక్షల ఆర్డర్లు సిద్ధం..**
**మహిళలు అందిపుచ్చుకోవాలి**
**జిల్లావ్యాప్తంగా 1000 మందికి శిక్షణే లక్ష్యం**
**పెడన, బంటుమిల్లి మండలాల్లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన**



మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి) గుర్రపు డెక్కతో తయారు చేసే హస్తకళాకృతులకు మార్కెట్‌లో అద్భుతమైన డిమాండ్ ఉందని, మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపు ని చ్చారు. మంగళవారం సాయంత్రం ఆయన పెడన మండలంలోని చేవేంద్ర, బంటుమిల్లి మండలంలోని లేల్లగూడెం గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా సెర్ఫ్, డి.ఆర్.డి.ఏ, వెలుగు ఆధ్వర్యంలో మహిళలకు ఇస్తున్న శిక్షణా కేంద్రాలను ఆయన పరిశీలించారు.

మార్కెటింగ్ భయం పోయింది:
గతంలో శిక్షణ ఇప్పించడం సులభమే కానీ, మార్కెటింగ్ కష్టమని భావించానని.. అయితే ఇప్పుడు పరిస్థితి తలకిందులైందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం కొనేవారు చాలామంది ఉన్నారని, కానీ సరఫరా చేసేందుకు తగినంత మంది మహిళలు లేకపోవడమే ప్రధాన సమస్యగా మారిందన్నారు. ప్రస్తుతం చేతిలో రూ. 20 లక్షల విలువైన ఆర్డర్లు ఉన్నాయని, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోని పెద్ద కంపెనీలు తమ ఉద్యోగులకు బహుమతులు ఇచ్చేందుకు ఈ ఉత్పత్తుల కోసం ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.

1000 మందికి శిక్షణ:
కేవలం చిన్నాపురం మహిళలకే పరిమితం కాకుండా, జిల్లావ్యాప్తంగా 1000 మంది మహిళలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. కేవలం 20 రోజుల్లోనే బుట్టలు, చాపల అల్లికలు నేర్చుకోవడంపై ఆయన మహిళలను అభినందించారు. అనంతరం లేల్లగూడెంలో విద్యార్థులు, వాలంటీర్లతో మాట్లాడి విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. ఈ పర్యటనలో డి.ఆర్.డి.ఏ. పి.డి. హరినాథ్, తహసీల్దార్ అనిల్ కుమార్ మరియు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేత

**రీ సర్వే పూర్తి అయిన అనంతరం అధికారులు, కూటమి నేతలతో కలిసి పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**





ప్రజాభూమి నందిగామ : నందిగామ మండలం చందాపురం గ్రామంలో మంగళవారం రీ సర్వే ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నేతలతో కలిసి రైతులకు పాస్‌పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రీ సర్వేలో వచ్చిన తప్పులను సరిదిద్ది, రాజముద్రతో కూడిన నాణ్యమైన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. భూ రికార్డుల్లో తప్పులు సరిచేసి, రైతుల భూమి హక్కులను రక్షించడం ద్వారా వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని ఆమె అన్నారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూమి వివరాలు, సర్వే నంబర్లు, సరిహద్దులు, ఆధార్ వంటి అన్ని వివరాలు సరిగ్గా ఉన్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పాస్‌పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ ఉండటం వల్ల భూమి సంబంధిత వివరాలు, మ్యాపులు సులభంగా తనిఖీ చేసుకోవచ్చని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, రెవెన్యూ అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. రైతులు తమ భూమి సమస్యలు తీరినందుకు ఎమ్మెల్యే సౌమ్య గారికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం రీ సర్వే 2.0ను పారదర్శకంగా అమలు చేస్తూ, రైతుల సమస్యలను సత్వరం పరిష్కరించడం ద్వారా వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోస్తోందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## పేర్ని నాని కుటుంబంపై విమర్శలు చేస్తే సహించేది లేదు:మేకల సుబ్బన్న



**కొరియర్ శ్రీను వ్యాఖ్యలపై మండిపడ్డ వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు**
**పేర్ని నాని ఇంటి ముందు జెండా కడతారా.. దమ్ముంటే రండి అని సవాల్**
**బందరులో మద్యం ఏరులై పారుతోంది.. మంచినీళ్లు దొరకడం లేదు: సుబ్బన్న ధ్వజం**

మచిలీపట్నం (ప్రజాభూమి కృష్ణా జిల్లా బ్యూరో): మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం వారి వ్యక్తిత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం పట్టణ అధ్యక్షుడు మేకల సుబ్బన్న హెచ్చరించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. నిన్న కొరియర్ శ్రీను చేసిన వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు.

నైతిక అర్హత లేదు:పేర్ని నాని గారు తన తండ్రి గురించి, తన కుటుంబ విలువలను గురించి నిజాయితీగా మాట్లాడారని, ఆ మాటలను వక్రీకరిస్తూ మాట్లాడటం కొరియర్ శ్రీనుకు పద్ధతి కాదని సుబ్బన్న హితవు పలికారు. పేర్ని నాని కుటుంబం గురించి మాట్లాడే నైతిక అర్హత విమర్శకులకు లేదని ఆయన స్పష్టం చేశారు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే కాలమే మీకు సరైన సమాధానం చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దమ్ముంటే రండి.. చూసుకుందాం:జనసేన మరియు తెలుగుదేశం నాయకులకు సవాల్ విసురుతూ.. "మల్తాడు కట్టిన మగాడు ఎవడైనా ఉంటే రండి.. పేర్ని నాని ఇంటి ముందు జెండా కడతారా? వస్తే మేమేంటో చూపిస్తాం" అని సవాల్ విసిరారు. నాయకులను వ్యక్తిగతంగా దూషించడం మానుకోవాలని హెచ్చరించారు.మద్యం మాఫియాపై విమర్శలు:బందరులో ప్రస్తుత పాలన తీరుపై మేకల సుబ్బన్న తీవ్ర విమర్శలు చేశారు. పట్టణంలో మంచినీళ్లు దొరకడం గగనమైపోతోందని, కానీ మద్యం మాత్రం ఎక్కడ పడితే అక్కడ ఏరులై పారుతోందని మండిపడ్డారు. సామాన్యులకు అవసరమైన మౌలిక వసతులను వదిలేసి, మద్యం బెల్టు షాపులను ప్రోత్సహించడం దారుణమన్నారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి కేవలం రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.పాఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు లంకా సూరిబాబు, శీలం బాబ్జి, అంబేద్కర్, చీలి చక్రపాణి, గాజుల భగవాన్, చిటికెన నాగేశ్వరావు, జోగి చిరంజీవి, మట్టా నాంచారయ్య, గణేశన రమేష్, బురగ రామారావు, వన్నెంరెడ్డి రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతిపై వైసీపీ దాడి యత్నం అప్రజాస్వామికం



అవనిగడ్డ / అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నం అప్రజాస్వామికం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగేలా ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి ఛానల్ కార్యాలయంపైకి వెళ్లి వైసీపీ నాయకులు దౌర్జన్యం చేయటం, గేట్లు తీసి లోపలికి వెళ్లే ప్రయత్నం చేయటం, నియంత్రించే ప్రయత్నం చేసిన పోలీ స్ విధులకు ఆటంకం కలిగించటం సరైన పద్ధతి కాద న్నారు. వైసీపీ నాయకులు ఇప్పటికైనా దాడుల సంస్కృతి విడనాడాలని బుద్ధప్రసాద్ సూచించారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం చిలకలపూడి సి. డబ్ల్యూ. సి గూడౌన్స్ దగ్గర వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు మొదటి మంగళ వారం సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు, పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ భక్తబృందం చే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిపించారు. మధ్యాహ్నం 12 గంటలకు వెంట్రప్రగడ షణ్ముఖ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## ప్రభుత్వ వైద్యుల సంఘం (జి.డి.ఏ.ఏ.పి.) అధ్యక్షురాలిగా డాక్టర్ రత్న మంజుల ఏకగ్రీవ ఎన్నిక

**మచిలీపట్నం మెడికల్ కాలేజీ విభాగం నూతన కార్యవర్గం ఖరారు**
**వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన సభ్యుల ప్రతిజ్ఞ**
**అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలా ప్రసాద్**



మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి) మచిలీపట్నంలోని శ్రీ పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాల వేదికగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం (జి.డి.ఏ.ఏ.పి. - రిజి.నం. 20/2017) మచిలీపట్నం విభాగం ఎన్నికలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ప్రభుత్వ వైద్యశాల మీటింగ్ హాల్‌లో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ముఖ్య కార్యవర్గ సభ్యులు:అధ్యక్షురాలు: ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రత్న మంజుల (ఫిజియాలజీ విభాగాధిపతి)ఉపాధ్యక్షులు: ప్రొఫెసర్ జి. రామకృష్ణ (న్యూరోస ర్జరీ విభాగాధిపతి), డాక్టర్ పాలపర్తి లలిత (మెడిసిన్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్)జనరల్ సెక్రటరీ: డాక్టర్ పులుగు కిరణ్ కుమార్ (ఆర్థోపెడిక్ ప్రొఫెసర్)కోశాధికారి: డాక్టర్ గోరంట్ల నవీన్ చౌదరి (ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్)సహ కార్యదర్శులు & సభ్యులు:సహ కార్యదర్శులుగా డాక్టర్ కోలకొండ మాధవి (పాథాలజీ), డాక్టర్ షేక్ ఆజాద్ (ఈ.ఎన్.టి.), డాక్టర్ టి. గోకుల్ సతీష్ (అనస్థీషియా) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ దండమూడి రాజశేఖర్, డాక్టర్ ఎస్. అమృత, డాక్టర్ కల్యాణ్ రెడ్డి, డాక్టర్ బద్దిపూటి శ్రీవాణి, డాక్టర్ ఎం.హెచ్.వి. సింధూర, డాక్టర్ చనమల నిరంజన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.జనరల్ కౌన్సిల్ సభ్యులు:జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ బి. మంజుల (మైక్రోబయాలజీ), డాక్టర్ స్వర్ణలత (బయో కెమిస్ట్రీ), డాక్టర్ కె. ఇందు శేఖర్ (న్యూరో సర్జరీ) ఎన్నికయ్యారు.

ఎన్నికల నిర్వహణ:ఎన్నికల అధికారిగా గుంటూరు మెడికల్ కాలేజ్ ఈ.ఎన్.టి. సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ టి. స్వరూప్ కాంత్, కేంద్ర ఎన్నికల పరిశీలకులుగా డాక్టర్ ఐ. బాబ్జీ శ్యామ్ కుమార్ వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సంఘ నియమాలను పాటిస్తూ, ప్రభుత్వ వైద్యుల సంక్షేమానికి, హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. నూతన కార్యవర్గాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలా ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్ కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా క్షేత్రంలోనే ప్రగతి బాట ఉపాధి హామీ పనుల్లో స్వయంగా పాల్గొన్న గోపు సత్యనారాయణ

**-కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ వికాసం**
**-జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**
**కానూరు పంచాయతీ సారంగిపాలెంలో 'నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ప్రారంభం**
**కూలీలతో కలిసి పని చేసి, సమస్యలు అడిగి తెలుసుకున్న నేత**





మచిలీపట్నం ( ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల జీవనోపాధికి కూటమి ప్రభుత్వమే శ్రీరామరక్ష అని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్నం నార్త్ మండలం, కానూరు పంచాయతీ పరిధిలోని సారంగిపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన 'నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామాల్లోని చెరువులు, కరకట్టలు మరియు మురుగునీటి కాలువల ఉపాధి హామీ పనులకు కొబ్బరికాయ కొట్టి ఆయన ఘనంగా ప్రారంభించారు.కూలీలతో కలిసి శ్రమించిన నేత కేవలం పనులను ప్రారంభించడమే కాకుండా, గోపు సత్యనారాయణ స్వయంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొని శ్రమదానం చేయడం అక్కడ ఉన్న వారిని విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అక్కడ పనిచేస్తున్న సుమారు 270 మంది కూలీలతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. వారికి అందుతున్న సదుపాయాలు, పని దినాల వివరాలను ఆరా తీశారు. కూలీల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, క్షేత్రస్థాయిలో వారి సమస్యలను పరిశీలించారు.ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులుఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. "మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచింది. నైపుణ్యం లేని పేద వర్గాలకు చేతినిండా పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. పని దినాల పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, విఆర్వో సుబ్బయ్య దాస్, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, పీత రాము, గణపబత్తుల ఎలిసారావు, గోపు వెంకటరమణ, బొలిశెట్టి నాని, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, మోపిదేవి కృష్ణమూర్తి, మోకా నాగరాజు, ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు, బొమ్మిడి చిన్న ఏడుకొండలు, విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, ఈవన సత్యనారాయణ, గమ్మిడి ఇమ్మనియేలు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మూల్యాంకనం కేంద్రాన్ని సందర్శించిన ఆర్జెడి నాగమణి



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం లేడీ యాంప్తిల్ పాఠశాలలో ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతోంది. రెండవ రోజు జరుగుతున్న పదవ తరగతి పరీక్షా మూల్యాంకన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు స్పాట్ కేంద్రాన్ని ఆర్జేడీ నాగమణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మూల్యాంకన ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.మూల్యాంకనం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఉపాధ్యాయులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. కేంద్రంలో ఉన్న సదుపాయాలను పరిశీలించి అవసరమైన సూచనలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యువి సుబ్బారావు , ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాభూమి సేవలు అభినందనీయం

**ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు**
**పత్రికా రంగానికి ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర**
**కృష్ణాజిల్లా బ్యూరో అనంత సురేష్‌ను ప్రశంసించిన ఎమ్మెల్యే**



మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా) ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా సమాజ హితం కోసం నిరంతరం కృషి చేయాలని గన్నవరం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నం జిల్లా కోర్టు ఆవరణలో 'ప్రజా భూమి' కృష్ణా జిల్లా బ్యూరో అనంత సురేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పత్రిక నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై అందిస్తున్న వార్తా కథనాలను అనంత సురేష్ ఎమ్మెల్యేకు వివరించారు. పత్రికా ప్రచురణ తీరును, వార్తల నాణ్యతను పరిశీలించిన యార్లగడ్డ వెంకట్రావు, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా నిలుస్తున్న 'ప్రజా భూమి' బృందాన్ని మరియు జిల్లా బ్యూరో అనంత సురేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.మీడియా బాధ్యతాయుతంగా ఉండాలిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజంతో 'ప్రజా భూమి' పత్రిక మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్ పలువురు నాయకులు, విలేకరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ తీరుతెన్నుల అధ్యయనం.. కృష్ణ జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి




నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో కేంద్ర బృందం సభ్యులు వికాస్ కిచి( విద్యుత్), సంతోష ప్రసాద్ (పరిశ్రమలు అంతర్గత వ్యాపార ప్రోత్సాహం) జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో కీలక పనితీరు సూచికలు (కే పి ఐ) మానిటరింగ్, స్వర్ణాంధ్రవిజన్ 2047 అమలు చేయుచున్న విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. వారు స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా జిల్లా విజన్ కార్యాచరణ ప్రణాళిక( డి వి ఏ పి), నియోజకవర్గాల కార్యాచరణ ప్రణాళిక (సి వి ఏ పి) బృందాలను కే పి ఐల నెలవారి నమోదు విధానాలను అడిగి తెలుసుకున్నారు. విజన్ మానిటరింగ్ పోర్టల్ వినియోగము, పురోగతి తదితర అంశాలపై వారు సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కెపిఐల అమలు విధానము, స్వర్ణాంధ్ర విజన్ 2047 మండల స్థాయి నుండి అమలు చేయుచున్న విధానాన్ని వారికి వివరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ బృందం పోర్టును సందర్శించి అక్కడి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావే శంలో జిల్లా అర్థ గణాంక అధికారి ఉమాదేవి, జిల్లాలోని 7 నియోజకవర్గాలకు సంబంధించిన విజన్ కార్యాచరణ ప్రణాళిక బృందాల సభ్యులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి, కృష్ణా జిల్లా మచిలీపట్నం వారిచే జారీ చేయబడినది.

## ల్యాబ్ టెక్నిషియన్ లకు సన్మాన కార్యక్రమం

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:




ల్యాబ్ టెక్నిషియన్ డే సందర్భంగా విజయవాడ మెడికల్ లేబరేటరీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చిలీట్నం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నంకు చెందిన దివ్య డయాగ్నటిక్ సెంటర్ అధినేత పసుమర్తి రాంబాబుకు, శిల్ప డయాగ్నటిక్ సెంటర్ అధినేత కలపాల కృప ఫ్రెడ్ పాల్ లకు దుశ్యాలువా తలపాగా పూలదండ సన్మాన పత్రంతో సత్కరించారు. సుమా డయాగ్నెట్ సెంటర్ అధినేత్రి గ్లోరీ కుట్టి విజయవాడ దివ్య డైరెక్టర్ సెంటర్ అధినేత మీసాల నారాయణ ఇతర డయాగ్నటిక్ సెంటర్ వారు వీరికి అభినందనలు తెలిపారు.

## డిగ్రీ పరీక్షా కేంద్రాల్లో వీసీ తనిఖీ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి: డిగ్రీ నాల్గవ సెమిస్టర్ పరీక్షా కేంద్రాల ను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ తనిఖీ చేశారు. మంగళవారం స్థానిక పద్మావతి మహిళా కళాశాల, ఆదిత్య డిగ్రీ కాలేజీ, వెంకటేశ్వరా డిగ్రీ కళాశాలలో పరీక్షల నిర్వహణా తీరును, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాంజీ కొన్ని సూచనలు చేశారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677

# జిల్లాలో ఇప్పటివరకు4108 పాస్ పుస్తకాలు పంపిణీ

## జిల్లా కలెక్టర్ కె.వెట్రీ ఎల్వి.



**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

ఏలూరు జిలాల్లో ఏప్రిల్ నెలలో ఇంతవరకు 4108 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మికి చెప్పారు. రాష్ట్రంలో రెవిన్యూ క్లినిక్ లు నిర్వహణ, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, మ్యుటేషన్స్, రీ సర్వే , 22ఏ భూ సమస్యల పరిష్కారం, పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, డిఆర్ఓ లు, ఆర్డీఓ లతో రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కమిషనర్ జి. జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కి ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రామాలను ఎంపిక చేసుకుని భూమి వివరాలు సవరణ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రీ సర్వే అనంతరం సవరించిన భూమీ వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి ఎటువంటి తప్పులు లేకుండా క్యూ ఆర్ కోడ్, రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ముద్రించి రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఏప్రిల్ నెలలో 4343 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీకి గాను, 4108 పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని, మిగిలినవి నిర్దేశించిన సమయంలో పంపిణీ చేస్తామన్నారు. రెవిన్యూ సమస్యలపై ప్రతీ సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంతో పాటు రెవిన్యూ క్లినిక్ లు నిర్వహిస్తున్నామన్నారు. ఏలూరు జిల్లాలో పిజిఆర్ ఎస్ ద్వారా అందిన అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ భాస్కర్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు ఐ. కిషోర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులు అప్రజాస్వామికం : మంత్రి కందుల దుర్గేష్

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణుల దాడిని ఖండించిన మంత్రి దుర్గేష్



**ప్రజా భూమి ప్రతినిధి–అమరావతి**

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ శ్రేణుల దాడిని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేత వైఖరిని ప్రశ్నించినా, వారి విధానాలను విశ్లేషించినా భౌతిక దాడులకు దిగడం దుర్మార్గమని మంత్రి దుర్గేష్ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు తావులేదని స్పష్టం చేశారు. వైసీపీకి తెలిసింది కేవలం విధ్వంసం, బూతులు మాత్రమేనని.. ప్రజాస్వామ్యబద్ధంగా విమర్శలను ఎదుర్కోవడం ఆ పార్టీకి చేతకాదని విమర్శించారు. మీడియా గొంతు నొక్కడం అంటే ప్రజాస్వామ్య విలువలకే గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వార్తలపై అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా పోరాడాలి తప్ప, గూండాయిజం చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. స్వయంగా ఒక మీడియా సంస్థకు అధినేతగా ఉండి, మరో మీడియా సంస్థపై దాడులను ప్రేరేపించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. "నాలుగో స్తంభమైన మీడియాపై దాడి చేయడం అంటే ప్రజల హక్కులను కాలరాయడమే. వైసీపీ ఇప్పటికైనా తన పంథాను మార్చుకోకపోతే భవిష్యత్తులో ప్రజల చేతిలో మరింత అభాసుపాలు కాక తప్పదు." అని మంత్రి దుర్గేష్ హెచ్చరించారు.

# అక్షరాంధ్ర- ఉల్లాస్ లో 3వేల మందికి వయోజన విద్య

- **వయోజన విద్య టార్గెట్‌ను అధిగమించాలి.**
- **కాజులూరు ఎంపీడీవో రాంబాబు.**



**ప్రజాభూమి ప్రతినిధికాజులూరు**

అక్షరాంధ్ర- ఉల్లాస కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలంలో మూడువేల మందికి వయోజన విద్య అందించే దిశగా కార్యక్రమం చేపట్టను న్నామని కాజులూరు మండలం ఎంపీడీవో జె. రాంబాబు పేర్కొన్నారు. వయోజన విద్య విషయంలో మండలానికి ఇచ్చిన టార్గెట్‌ను అధికమించాలని రాంబాబు సూచించారు. ఈ మేరకు మంగళవారం కాజులూరు మండల కార్యాలయం నందు ఎంపీడీవో రాంబాబు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోజన విద్యను ప్రోత్సహించేశీదుకు ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర - ఉల్లాస్ 2026-27 ఆర్థిక సంవత్సరంలో 3వేల మందికి వయోజనులకు విద్య అందజేయాలని ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ కి సంబంధించి 3 వందల మంది వాలంటీర్ టీచర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు, వారి ద్వారా ఒక్కొక్కరు 10 మంది అభ్యాసకులకు విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. 2025-26 సంవత్సరం నందు అక్షరాంధ్ర - ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా 170 వాలంటీర్ టీచర్ల ద్వారా 1700 వయోజనులకు విద్య అందించడం జరిగిందని ఈసంధర్భంగా ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశానికి గణాంక సహాయకులు పోలిశెట్టి రాజేష్, మండల విద్యాశాఖాధికారి డేవిడ్ , ఎ.పి.ఒ బి. వెంకటలక్ష్మి , ఎ.పి.యం, టి. రాము తదితరులు హాజరయ్యారు.

# ఆత్రేయపురం మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలపై ముందస్తు భద్రతా చర్యలు



**ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శాంతి భద్రతలను కాపాడేందుకు ఆత్రేయపురం మండలంలో పోలీస్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టాయి. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళి మోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్. విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము, ఆత్రేయపురం ఎంఆర్వో ఆర్.డి. రామచంద్ర మూర్తి, ఎంపీడీవో వికాస్ రామన్ తదితరులు పాల్గొన్నారు. బొబ్బర్లంక, పేరవరం గ్రామాలకు చెందిన ఎస్సీ నాయకులు, పెద్దలు గ్రామస్థులతో సమావేశం నిర్వహించి, జయంతి వేడుకలు ప్రశాంతంగా జరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు కీలక సూచనలు జారీ చేశారు. అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదు, డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతులు లేవు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.అలాగే పేరవరం గ్రామంలో "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామస్థులతో నేరుగా మమేకమై భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మండల వైసిపి అధ్యక్షులు కృష్ణమూర్తి.



**ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు**

రామచంద్రపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కాజులూరు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, కుయ్యేరు గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గానికి సంబంధించిన ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కొంతసేపు చర్చించుకొని, పార్టీ బలోపేతం , నియోజకవర్గ స్థితిగతులపై తీసుకోవాల్సిన పలు అంశాలపై ముచ్చటించుకున్నారు.

## గౌరీదేవిపేట పి.హెచ్.సి లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ




**ప్రజాభూమి ప్రతినిధి–ఎటపాక**

మండల పరిధిలో గౌరీదేవిపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధాన కేంద్రాల్లో, జాతీయ, అంతర్గత రహదారుల్లో ప్రత్యేక ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవి నాగ్, డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్య గా వుండాలి తల్లి బిడ్డలు క్షేమముగా జన్మించాలి మాతృ మరణాలు శిశు మరణాలు అరికట్టాలి బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించాలి కుటుంబ నియంత్రణ పాటించాలి ఆరోగ్యమే మహాభాగ్యం ధనం కన్నా ఆరోగ్యం ముఖ్యం అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## 23 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన విధులకు గైర్హాజరైన 23 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 6వ తేది సోమవారం నుంచి పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించగా, విధులకు హాజరు కావాల్సిన 23 మంది చీఫ్ ఎగ్జామినర్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, స్పెషల్ అసిస్టెంట్స్ విధులకు గైర్హాజరయ్యారన్నారు. ముందస్తు అనుమతి లేకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు కావడం క్రమశిక్షణా చర్యల కిందకు వస్తుందన్నారు. గైర్హాజరైన ఉపాధ్యాయుల నుంచి సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన నాగు



**ప్రజాభూమి ప్రతినిధి–కుక్కునూరు**

కుక్కునూరు మండలంలోని సీతారామ నగరం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేస్తానని ఆ గ్రామ ఆలయ కమిటీకి ఇచ్చిన మాట ప్రకారం గత సంవత్సరం 50,000 మరియు ఈ సంవత్సరం 50,000 మంగళవారం నాడు నగదును సీతారామ నగరం ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీకి అందజేసి తానిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంతో ఆ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పిచ్చుక రాజు, ములిశెట్టి నరేష్ ,గుర్రం ఉదయ్, వంశీ ,రాము ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి–వేంపల్లె**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ శాంతి సుషేన్, డాక్టర్ పృథ్వీ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శరీరం ఒక దేవాలయం వంటిది. దానిని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మంచి ఆరోగ్యానికి యోగా, ప్రాణాయామం, నిత్య నడక వంటి వ్యాయామాలు అవసరమని వివరించారు. అలాగే సరైన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా అనేక రోగాలను నివారించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, జి. వెంకటరత్నం, హెచ్ఈ రెడ్డి కుమారి, ఎంపీహెచ్ఎస్విఎఫ్ అరుణా దేవి, ఎంపీహెచ్ఎస్విఎమ్ అంకయ్య, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




# బాధ్యుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి

## విచారణ చేపట్టిన రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డా.నాగ మానస



**ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందపరిరక్షణవిచారణ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డా. నాగ మానస , పాఠశాలలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటనపై సంబంధిత అధికారులు, సిబ్బంది నుండి సమగ్ర వివరాలు సేకరించారు.విద్యార్థుల భద్రత, పాఠశాల మౌలిక వసతులు, పర్యవేక్షణ వ్యవస్థలో ఉన్న లోపాలను క్షుణ్ణంగా పరిశీలించిన డా. నాగ మానస. బాధ్యుల నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృ ప్తిని వ్యక్తం చేశారు. బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అంశాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టంగా హెచ్చరిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే సరిదిద్దు చర్యలు చేపట్టా లని అధికారులను ఆదేశించారు.

## కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్ట్ ఉపాధ్యాయ పోస్టులకు ఇంటర్వ్యూలు

**ప్రజా భూమి ప్రతినిధి–నూజివీడు**

నూజివీడులో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పలు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఈ నెల 9 న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైమరీ టీచర్ (పిఆర్‌టి), మ్యూజిక్ టీచర్, స్పెషల్ ఎడ్యుకేటర్, కోచ్ తదితర పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ వరకు అధికారిక ఆన్లైన్ పోర్టల్ https://samvida-sathi.kvs.gov.in/register లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నూజివీడు కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి

– బంగారు పతకంతో ఘన విజయం



**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**

ఇటీవల నోయిడాలో నిర్వహించిన ఇండియా నైపుణ్యాల జాతీయ స్థాయి పోటీలలో డాక్టర్ ఆర్‌వీఆర్ ఎన్ఆర్ఐ డీమ్డ్ విశ్వవిద్యాలయం డేటా సైన్స్ విభాగంలో నాలుగో సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థి జీ. శ్రీనివాస్ సాఫ్ట్‌వేర్ పరీక్ష నైపుణ్యాలలో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన శ్రీనివాస్‌ను ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ నిర్వాహక సంచాలకులు మరియు ప్రధాన కార్యనిర్వాహణాధికారి శ్రీ జి. గణేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యలోనే కాకుండా నైపుణ్య పోటీలలోనూ మెరుగైన ప్రతిభ చూపుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో వరుస విజయాలు సాధిస్తున్న జీ. శ్రీనివాస్‌ను విశ్వవిద్యాలయ చాన్సలర్ డాక్టర్ రావి వెంకటరావు, ఉపకులపతి డాక్టర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు, ప్రో ఉపకులపతులు డాక్టర్ జి. సాంబశివరావు, డాక్టర్ శ్రీ నాగ భాస్కర్, నమోదు అధికారి బి. రాఘవరావు, ప్రధాన కార్యనిర్వాహణాధికారి తేజ సాయి, నైపుణ్యాభివృద్ధి విభాగ సమన్వయకర్త డాక్టర్ గోరంట్ల ఆదిలక్ష్మి, సి ఎస్ డి విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్. వెంకట మురళీకృష్ణ తదితరులు అభినందించారు.

## ఏరియా ఆసుపత్రిలో న్యాయ అవగాహన సదస్సు



**ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నందు మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ కే. వెంకటేశ్వర్ రావు ఆదేశాల మేరకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం అని మంచి ఆరోగ్యం ఉన్నట్లయితే అదే మానవుడికి సంపదని తెలియజేశారు. ప్రస్తుతం వేసవి కాలంలో ప్రజలు ప్రభుత్వాలు ఉచితంగా ఏర్పాటు చేస్తున్న ఓఆర్ఎస్ ప్యాకెట్లను తమతమ ఇంటి వద్ద ఉంచుకోవాలని ఈ వేసవి తట్టుకోనేందుకు ఇవి ఉపయోగపడతాయని అలాగే బార్లీ, కొబ్బరి బొండాలు తీసుకోవాలని, మంచినీళ్లు ఎక్కువ తాగాలని వడగాలిపులు నుంచి తమకు తామే రక్షించుకోవాలని అన్నారు . కూలి పనికి వెళ్లే రైతులు ,వ్యవసాయ కూలీలు చెట్లు వద్ద నీడ ప్రదేశాల్లో సేదతీరుతూ ఉండాలని, సమయానికి భోజనం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పేనల్ అడ్వకేట్ .బండి శ్రీనివాస్ . దోమలపాటి సత్యనారాయణ . ఏరియా హాస్పిటల్ ఆర్ ఎం ఓ. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గొల్లపల్లి కృష్ణ ,నర్సింగ్ సూపర్డెంట్, ఏరియా హాస్పిటల్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి–కుక్కునూరు**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరు తూ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కే రామకృష్ణ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు కూరాకుల బాబురావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన అనంతపురం నుంచి ప్రారంభమై 12వ తేదీ బండ్లపల్లి వరకు పాదయాత్రకు కార్మిక సంఘాలు అధిక సంఖ్య లో తరలి వచ్చి కదం తొక్కాలని ఆయన కోరారు. కొత్తగా ప్రవేశపెట్టిన జి రామ్ జి పేరును తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క కుటుంబానికి ఖచ్చితంగా 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని కోరారు .కాగా పెండింగ్లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, సారంగి రాజేష్ ,వెంకట్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మండల వైసిపి అధ్యక్షులు కృష్ణమూర్తి, వరప్రసాద్.

**ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.**



రామచంద్రపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసా రు. ఈ సందర్భంగా కాజులూరు మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు, కుయ్యేరు గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి కృష్ణమూర్తి , రామచంద్రపురం మండల వైసీపీ అధ్యక్షులు పోల్నాటి వర ప్రసాద్‌లు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజకవర్గానికి సంబంధించిన ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కొంతసేపు చర్చించుకొని, పార్టీ బలోపేతం, నియోజకవర్గ స్థితిగతులపై తీసుకోవాల్సిన పలు అంశాలపై ముచ్చటించుకున్నారు.

# సమస్యలు ఉత్పన్నం కాకుండా.. విజయవంతంగా చందనోత్సవం

- కీలక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సమీక్ష
- ఎస్.వో.పి. నిబంధనలకు లోబడి ఏర్పాట్లు చేయాలి, నిర్ణయాలు తీసుకోవాలని సూచన

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్టణం

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి చందనోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో కీలక శాఖల అధికారులతో సమావేశమైన ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. చందనోత్సవ క్రతువును శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. గతంలో జరిగిన పొరపాట్లు మరలా జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందజేసిన ఎస్.వో.పి. (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)కు లోబడి అధికారులంతా ఏర్పాట్లు చేయాలని, నిర్ణయాలు తీసుకోవాలని, అంకితభావంతో పని చేయాలని పేర్కొన్నారు. సమీక్షలో భాగంగా ముందుగా గత సమావేశాల్లో చర్చించిన అంశాలు, చందనోత్సవ వేడుకలో నిర్వహించే సంప్రదాయ ఘట్టాలపై దేవస్థానం ఈవో జె. వెంకటరావు, ఆలయ పండితులు కలెక్టర్ కు వివరించారు.

అన్ని అంశాలను కూలంకషంగా విన్న కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవ నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను అత్యంత బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లను పోలీస్ శాఖ పర్యవేక్షించాలని, బస్సు సర్వీసుల విషయంలో ఏపీఎస్ ఆర్టీసీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్.వో.పి. మేరకు టిక్కెట్లను ముద్రించాలని, రూ.1500, 1000 టిక్కెట్లపై పికప్, డ్రాపింగ్ పాయింట్ వివరాలను తెలిపాలని సూచించారు. పరిమిత సంఖ్యలో వెహికల్ పాసులు జారీ చేయాలన్నారు. తాగు నీటి సదుపాయం, పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల ఏర్పాటు, మెడికల్ క్యాంపుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్స్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అగ్నిమాపక శకటాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం దుకాణాలను తాత్కాలింగా మూసివేసే విషయంలో గత నియమాలను పాటించాలని చెప్పారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, ఇతర మౌలిక వసతుల కల్పనలో ఆయా శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రక్రియలను ఏప్రిల్ 17 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. దాతలు పెట్టే ఫుడ్ కౌంటర్లను ఫుడ్ సేఫ్టీ అధికారుల సాయంతో తనిఖీ చేయాలని, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని సూచించారు.సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, జీవీఎంసీ సీఎం నరేశ్, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, డీఎంహెచ్వో పి. జగదీశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు..



# జలధార విజయానికి అన్నమయ్య జిల్లా ఆదర్శం

- జలధారతో కరువు జిల్లాకు నీటి భద్రత - రాష్ట్రానికి మార్గదర్శకంగా అన్నమయ్య
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కృషికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రశంసలు

ప్రజా భూమి బ్యూరో-మదనపల్లి

జిల్లాలో నీటి భద్రత సాధనలో "జలధార" కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా అమలు చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కృషిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. మంగళవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో గ్రామీణ తాగు నీటి సరఫరా వ్యవస్థల్లో ఉపరితల మరియు భూగర్భ జల వనరుల స్థిరత్వం (సోర్స్ సస్టైనబిలిటీ) అంశంపై నిర్వహించిన ఒక రోజు వర్క్షాప్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. జిల్లాలో అమలు చేసిన జలధార ప్రాజెక్టుపై సదస్సులో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి అందరికీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో అమలు చేసిన జలధార ప్రాజెక్టు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. జలధార ద్వారా కరువు ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో నీటి వనరుల అభివృద్ధి సాధ్యమైందని, నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పు వచ్చిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానంగా కేవలం 5 నెలల్లోనే భూగర్భ జలాలు 8.59 మీటర్లు పెరగడం, 962 మైనర్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణ, సుమారు 20,000 ఎకరాల భూభాగానికి నీటి రీచార్జ్, గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం... ఇవి జలధార విజయానికి నిదర్శనాలని పేర్కొన్నారు.

**కలెక్టర్కు ప్రత్యేక అభినందనలు**

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జలధార ప్రాజెక్టును అంకితభావంతో అమలు చేసి, కరువు జిల్లాను నీటి భద్రత దిశగా తీసుకెళ్లిన కలెక్టర్ నిశాంత్ కుమార్కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ విజయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు.అలాగే కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు జలధార ప్రాజెక్టును బాగా స్టడీ చేసి రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు ప్రభావవంతంగా అమలయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.

**జలధార అమలు - సమగ్ర ప్రణాళిక**

సదస్సులో కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో బేసిన్ ఆధారిత నీటి సంరక్షణ విధానాన్ని అనుసరించి, నదీ పరివాహక ప్రాంతాలను గుర్తించి, మిగులు నీటిని లోటు ప్రాంతాలకు మళ్లించే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రధానంగా పెన్నా నది పరివాహక ప్రాంతం, చెయ్యేరు, పాపాఘ్ని ఉపనదుల వినియోగం, 49 ఉప పరివాహక ప్రాంతాల గుర్తింపు 532 కాస్కేడ్స్ ద్వారా 382 చెరువుల అనుసంధానం, 962 ఎండిపోయిన చెరువుల పునరుద్ధరణ, ఉపాధి హామీ పథకం ద్వారా విస్తృత పనులు తదితర చర్యల వల్ల వృథాగా పోయే నీటిని సమర్థంగా వినియోగించగలిగామని వివరించారు. వేల కోట్ల వ్యయం అవసరమయ్యే భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు బదులుగా, అందుబాటులో ఉన్న వనరులతోనే 3-4 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకురాగలిగామని కలెక్టర్ తెలిపారు.ఈ అవగాహన సదస్సులో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.






# ప్రగతికి నిలయం ప్రభుత్వ బడి

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి
- యుటియఫ్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి-పులివెందుల

విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు ఆలంబనగా నిలుస్తున్నాయని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.మంగళ వారం సాయంత్రం యుటియఫ్ ప్రాంతీయ కన్వీనర్ కాయపాటి రామాంజనేయులు అధ్యక్షతన రమణప్ప సత్రం ప్రాథమిక పాఠశాల నందు 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం' ఊరి బడిని కాపాడుకుందాం' పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ అనంతరం విద్యా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు సమృద్ధిగా ఉన్నాయని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణతో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు పోటీపడుతూ విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి,రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఆధునిక పరిజ్ఞానం కలిగిన ఐఎఫ్ బి ప్యానెల్ బోర్డులు,ఎల్ఈడి టీవీల సహాయంతో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.మన ఊరి బడిలో మన పిల్లలను చేర్పించకపోతే భవిష్యత్తులో ఊరి బడి కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వబడిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందని తెలిపారు. కార్పొరేట్ మోజులో పడి ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పేద బడుగు,బలహీన వర్గాలకు విద్య దూరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రామకృష్ణ,శారద ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి బాబురెడ్డి,సిఐటియు గఫూర్,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, యు టి యు ఎఫ్ జిల్లా ట్రెజరర్ నరసింహారావు,జిల్లా కార్యదర్శి సివి రమణ, కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి,నాయకులు రమేష్ బాబు, వెంకటకృష్ణ,శ్రీనివాస్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, ఆంజనేయులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు




# కేవీబీ పురం మండల అధ్యక్షులు మునస్వామి యాదవ్చే జలధార-నీటి సంరక్షణ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి-కేవీబీపురం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకంగా చేపట్టిన జలధార కార్యక్రమంలో భాగంగా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు కెవిబి పురం మండలంలోని తిమ్మసముద్రం గ్రామ పంచాయతీ నందు మండల పార్టీ నూతన అధ్యక్షులు మునస్వామి యాదవ్ టీడీపీ సీనియర్ నేత స్థానిక సర్పంచ్ దొరబాబు నాయుడు అధ్యక్షతన నీటి సంరక్షణ భూగర్భజలాల పునరుద్దికరణ కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం పూజ చేసి పనిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు టీడీపీ సీనియర్ నాయకులు పార్లమెంట్ అధికార ప్రతినిధి లోకేష్ చౌదరి, పాలేకర్ సంఘ కన్వీనర్ వెంకటకృష్ణయ్య, సర్పంచ్ సురేష్ చౌదరి, యువత అధ్యక్షులు వాసు నాయుడు, సాయికృష్ణ చౌదరి, తిమ్మసముద్రం ఆయకట్టు చైర్మన్ శివయ్య నాయుడు, వైస్ చైర్మన్ శివా రెడ్డి, డైరెక్టర్ వెంకటేష్ నాయుడు, బాబు నాయుడు, బొర్రా శేఖర్ రెడ్డి, సుధాకర్ నాయుడు,శ్రీనివాసులు నాయుడు, వార్డు మెంబెర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు

# ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నూతన కమిటీకి సన్మానం

## సభ్యులందరూ హాజరుకావాలని పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి-బుచ్చినాయుడు

తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నూతన జిల్లా కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షుడు బొర్రా వేణు తెలిపారు.గత మాసం 22వ తేదీన తిరుపతిలోని రాస్ ఆడిటోరియంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా కమిటీ సభ్యులు ఎన్నికైన నేపథ్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 8వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు తిరుపతిలో అన్నమయ్య సర్కిల్ సమీపంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో కార్యక్రమం జరగనుంది.ఈ కార్యక్రమానికి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులకు డిక్లరేషన్ అందజేయడం కూడా జరుగుతుంది.కావున జిల్లా కమిటీ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బొర్రా వేణు కోరారు.



# మహిళలను కించపరచడం తగదు: పత్రికా ప్రతుల దగ్ధం

ప్రజా భూమి ప్రతినిధి-హిందూపురం టౌన్

నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన జర్నలిజం ఒక వర్గానికే వత్తాసు పలుకుతోందని శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ మండిపడ్డారు. తన పత్రికలో మహిళలను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ మంగళవారం పట్టణంలో మహిళలు ర్యాలీగా పట్టణ వీధుల్లో ప్రదర్శన నిర్వహిస్తూ ఆ పత్రికకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దగ్ధం చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న ఉషశ్రీ, నియోజక వర్గ సమన్వయ కర్త దీపిక వేణురెడ్డి మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యల చేయడం తగదన్నారు. వెంటనే సంబంధిత యాజమాన్యం మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది జర్నలిజం కాదని, ముమ్మాటికీ బ్రోకరిజమేనని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇటువంటి వ్యవహారాలు ఇక సహించబోమని హెచ్చరించారు. మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతిరెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, వివిధ నియోజకవర్గాల మహిళా నాయకులు, మండల మహిళా అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్టార్టర్లు, కేబుల్ వైర్ల చోరీ నేను

## నీటి సమస్యతో ప్రజల బేజారు

## పోలీసులకు ఫిర్యాదు

ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్



స్టార్టర్లు, మోటార్లు, కేబుల్ వైర్లు తరచూ చోరియకు గురవుతుండడంతో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందరి హిందూపురం రూరల్ మండల పరిధిలోని కారూడి పల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన తాగునీటి పథకం బోర్లకు ఉన్న మోటార్లను, కేబుల్ వైర్లను, స్టార్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు తరచూ చోరీ చేసుకుంటున్నట్లు వాపోయారు. దీని కార ణంగా గ్రామంలో ఉన్న రెండు బోర్లు పనిచేయకపోవడంతో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని పేర్కొ న్నారు. ఇదే విషయమై మంగళవారం చౌళూరు కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా గ్రామంలో ఉన్న తాగునీటి పథకాలకు సంబంధించిన మోటార్లను, స్టార్టర్లు, కేబుల్ వైర్లను దొంగలించుకెళుతుండడంతో ప్రతిసారి రూ.20వేల నుండి రూ. 30 వేల వరకు ఖర్చు అవుతుందని, దీనివల్ల పంచాయితీకి తీవ్ర ఆర్థిక భారం పడుతున్న ట్లు కార్యదర్శి పేర్కొన్నారు. ఈ విషయంలో పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకొని తాగునీటి పథకాలకు అంతరాయం కలిగిస్తున్న గుర్తుతెలియని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్ను వెంటనే ప్రారంభించాలి

## -సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు




ప్రజా భూమి బ్యూరో-అన్నమయ్య

ప్రజల సొమ్ముతో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ను సంవత్సరాలుగా నిరుపయోగంగా వదిలేయడం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను కోరారు.ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన బస్టాండ్ను ఉద్దేశపూర్వకంగా వాడుకలోకి తీసుకురాకపోవడం అనేది పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అధికారులు కేవలం పేపర్లపై పనులు పూర్తయ్యాయని చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రస్తుతం ప్రయాణికులు రోడ్ల పక్కనే ఎండలో, వర్షంలో నిలబడి బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొనడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన అన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం కొనసాగిస్తే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.అదేవిధంగా, బస్టాండ్లో ప్రజలకు అత్యవసరమైన మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడం తీవ్రమైన లోపమని పేర్కొన్నారు.వెంటనే శుభ్రంగా, ఉపయోగించగలిగే విధంగా ప్రజలకు అనుకూలంగా మరుగుదొడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బస్టాండ్ను తక్షణమే ప్రారంభించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తామని, అవసరమైతే రోడ్డు రోకోలు, ధర్నాలు చేపట్టి ప్రభుత్వాన్ని కుదిపేస్తామని స్పష్టం చేశారు.ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు, ఆంజనేయులు, జగన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని కాలుజారి గుంతలో పడి మృతి



ప్రజా భూమి ప్రతినిధి-ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీ సమీపంలోనున్న చెరువులోని తోటి స్నేహితులతో ఆడుకుంటూ కాలుజారి జెసిబి గుంతలో పడి ఎండ్ల సుస్మిత (6సం.) మృతి చెందడం జరిగింది. నెల్లూరు జిల్లాలోని సౌత్ అమలూరు, ఏకే నగర్కి చెందిన శంకరయ్య, విజయ దంపతులు జీవనోపాధి నిమిత్తం చిందేపల్లికి రావడం జరిగింది. శంకరయ్య చిందేపల్లిలోని ఓ వెంచర్లో వాచ్మెన్ గా పనిచేసస్తూ చిందేపల్లి ఎస్టీ కాలనీలోనే రెండేళ్ల క్రితమే స్థిరపడ్డాడు.అతనికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.వీరిద్దరూ చిందేపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారు. మంగళవారం ఉదయం శంకరయ్య విజయ దంపతులు చావు నిమిత్తం వేరొక ఊరికి వెళ్లడం జరిగింది.మంగళవారం ఉదయం సుస్మిత స్కూలుకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి తిరిగివచ్చి తోటి స్నేహితులతో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆడుతూ ఎస్టీ కాలనీకి ఆనుకుని ఉన్న చెరువులోకి వెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో సుస్మిత కాలుజారి లోతుగా ఉన్న జెసిబి గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.అక్కడే సమీపంలోనున్న కొందరు ఎస్టీ కాలనీ వాసులకి సమాచారం అందడంతో మృతదేహాన్ని వెలికి తీయడం జరిగింది.

# హిట్ వేవ్ నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## -సబ్ కలెక్టర్ ఆదేశం

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

ఏలూరు జిల్లా నూజివీడు డివిజన్లో రాబోయే వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు (హీట్వేవ్) ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ వినూత్న అధికారులను ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన డివిజనల్ స్థాయి మానిటరింగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాగునీటి కొరత లేకుండా గ్రామీణ జల సరఫరా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ హీట్వేవ్ ప్రభావితులకు తక్షణ చికిత్స అందించేలా ఆసుపత్రుల్లో అవసరమైన సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, చిన్నారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక శాఖలు రైతులు, పశువుల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులు గ్రామాలు, పట్టణాల్లో నీడ, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజలకు జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.